ఆంధ్రసచిత్రవారపత్రిక

సంపుటం 83 విజయవాడ వెల రు. 4/-

శక. సం. 1912 ఆశ్వయుజ మాసం 20వ తేదీ

సంచిక 8 12-10-1990 పేజీలు: 76

విషయానుక్రమణిక

ముఖచిత్రం : శ్రీదేవి



Editorial Adviser S RADHAKRISHNA, Editor VEERAJI,
Printed and Published by S NAGESWARARAO for NageswaraRao Estates Ltd,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520 003
Phones Editorial 75667, Business 61247, 61248

సంపాదకీయం

సుప్రీంకోర్టు 'స్టే'

పోయిన సారి సంచిక ముద్రణ పూర్తి అవుతూ వుండగా అక్టోబర్ ఒకటో తేదీ సాయంకాలం మండల్ కమిషన్ నివేదిక అమలుపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం "స్టే" ఉత్తర్వును జారీ చేసిందన్న వార్త వెలువడ్డది. "అమ్మయ్య" మర్నాడు శాంతి ప్రవక్త మహాత్మాగాంధీ జయంతినాడు ఢిల్లీ ప్రదర్శనలు - హింసా దౌర్జన్యాలకు దూరంగా, శాంతియుతంగా బాపూజీకి నివాళులుగా కొనసాగిపోతాయని దేశంలో ఆశించిన అధిక సంఖ్యాకులలో మేము కూడా వున్నాము - కాని మర్నాటి వూరేగింపులు, ప్రదర్శనలు, సభలు, అన్నీ కూడా భారత రాజధానిలో రక్తాన్ని చిందించాయి. ధ్వంసకాండను దహనకాండను కొనసాగించాయి. పోలీసులకు సంఘ వ్యతిరేక శక్తులకు మధ్య ఘర్షణలు చెలరేగి కాల్పులకు, దుర్మరణాలకు దారితీసిన ఆ వూరేగింపు చూడగా విద్యార్థులు ప్రారంభించిన ఆందోళన యిప్పుడు వారి చేయిదాటి పోయి సంఘవ్యతిరేక, రాజకీయ శక్తుల చేతుల్లోకి పోయిందా? అన్న అనుమానాలు సర్వే సర్వత్రా ప్రతిధ్వనించాయి! - ఇట్టి దుస్సంఘటనలు - ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుగొమ్మయి, ప్రపంచంలోనే యీ మాదిరి ప్రజాపాలనకు ఆదర్శప్రాయమై కీర్తి ప్రఖ్యాతులనందుతున్న మన దేశానికి కళంకం తెచ్చి పెడతాయి. తెచ్చి పెట్టాయి కూడా,

సుప్రీంకోర్టులో; దేశంలో ప్రభుత్వం ఉపేక్షిస్తున్న ఉద్యమం ఆందోళన, ఆత్మాహుతుల పట్ల వ్యక్తమైన ఆవేదన, సానుభూతి అవసరమైన శ్రద్ధా కూడా మర్నాటి యీ సంఘటన వల్ల కించపడ్డాయి. అత్యుత్తమ న్యాయస్థానం యెదుట వున్న యీ వ్యవహారం మీద దేశ ప్రధాన మంత్రి శ్రీ వి.పి.సింగ్‌గారు మర్నాడు యు.ఎన్.ఐ. సంస్థకి యింటర్వ్యూ యిస్తూ చేసిన మొండి వ్యాఖ్యల వల్ల కూడా దేశంలోని మేధావి వర్గాలు కించపడ్డాయి. గత సంపాదకీయంలోనే మేము - యీ విషయం రాజ్యాంగ ధర్మాసనం ముందు విచారణలో వున్నందు వల్ల - తీర్పు వెలువడేటంత వరకు యీ మీమాంస మీద తత్ సంబంధితులంతా వోరిమి వహిస్తారని విజ్ఞప్తి చేశాము. దరిమిలా "స్టే" కూడా వచ్చింది. కాని దేశంలో రాజకీయ వాదుల హృదయాలలో మధ్యంతర ఎన్నికల "రథ చక్రాల చప్పుళ్లు" ఎక్కువైనట్లుగా వున్నది - ఎవరికి తోచిన వ్యాఖ్య వారు చేస్తున్నారు. మద్రాసు ముఖ్యమంత్రి కరుణానిధిగారు తొమ్మిదవ షెడ్యూలు సవరణ దాకా కూడా అప్పుడే వెళ్లి పోయారు. పార్లమెంటుకు చట్టం చేసే అధికారం వున్నట్లే - సుప్రీంకోర్టుకు చేసిన చట్టం రాజ్యాంగవిహితమా కాదా? అన్నది నిర్ణయించే అధికారాన్ని కూడా రాజ్యాంగ కర్తలు యిచ్చి వున్నారు - కొరివితో తలగోక్కున్నట్లు మండల్ కమిషన్ నివేదిక అమలు ఉత్తర్వులను కేంద్ర

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు సంపాదకులు: శివలెంక శంభుప్రసాద్ (1938-1972)


ఎడిటోరియల్ ఎడ్వయిజర్ శివలెంక.రాధాకృష్ణ ఎడిటర్: వీరాజీ ముద్రాపకుడు ప్రచురణకర్త శివలెంక నాగేశ్వరరావు

ప్రభుత్వం ముఖ్యంగా ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ జారీ చేసిన దరిమిలా జరిగిన చరిత్ర అంతా, అందరికీ ఒక గుణపాఠం అవుతుందనీ -పొరపాట్లు - గ్రహపాట్లు సరిదిద్దుకుంటారని ఆశించిన సరళ హృదయులకు నిరాశే మిగులుతున్నది.

దేశంలో నెలకొన్న అత్యవసర అతి విషమ పరిస్థితుల దృష్ట్యా కోట్ల కొలది ఆస్తి నష్టంతో పాటు - అమూల్యమైన ప్రాణాలు అరవందకుపైగా 'బలి' అయిపోయిన దృష్ట్యా - సుప్రీంకోర్టు యీ కేసుపై "స్టే" యివ్వటమేగాక - విచారణను వాదోపవాదాలు ఆలకించడాన్ని కూడా నవంబర్ 6 నుంచి గాక అక్టోబర్ 25 నుంచే ఎత్తుకుంటామని ప్రకటించింది. ఈ ఆందోళన మీద - మండల్ కమిషన్ నివేదికలో ఉన్నట్లు న్యాయవేత్తలు, మేధావులు భావిస్తున్న రాజ్యాంగ లొసుగుల మీదా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వారు సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి అమలు నిలుపుదల ఉత్తర్వును సాధించారు. వారే తమ పిటిషన్‌లో "మండల్ కమిషన్ తన సిఫార్సులకు 1931 నాటి జనాభా లెఖ్ఖలను అందునా బర్మా, పాకిస్తాన్ (బంగ్లాదేశ్)లు కలసి వున్న భారతదేశ జనాభాలను పరిగణనలోకి తీసుకున్నదని కూడా వివరించారు. అవకతవకలు, లోపాలు సవరించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఫ్రంట్ గవర్నమెంట్ - ప్రధాన మంత్రీ కూడా గుర్తించకపోతే - అది జాతి భద్రతను - వ్యవస్థ సుస్థిరతను అలక్ష్యం చేసినట్లు అవుతుందా? కాదా? - సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రంగనాథమిశ్రా అధ్యక్షతన ఐదుగురు కాకలుతీరిన న్యాయమూర్తులు పిటిషన్‌లోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన పిదపనే "స్టే" మంజూరు చేశారన్న 'మాట'నీ ప్రధాన మంత్రి నుంచి - ఉద్యమంలో అతిపిన్న వయస్కుని వరకూ విశ్వసించి - తాపీగా కూర్చొని తలలు ఏకం చేసి - హృదయాలు విప్పి ఆలోచించుకోవలసిన తరుణమిది. వెనుకబాటుతనం మీద యింత వ్యామోహం 43 సంవత్సరాల స్వతంత్ర భారతంలో - నాలుగు వేల సంవత్సరాల నాగరికతా, సంస్కృతి వున్నాయని డబ్బా కొట్టుకుంటున్న 'జాతి'కి వుండదగ్గదేనా? - అని లోకం విస్తుపోతున్నది. యిప్పుడు "జాతి" యీవత్తు యిప్పటికే "మతం" గోడలు కట్టుకొని విడిపోయే ప్రమాదంలోకి దిగజారిపోతున్న దశలో కులాల కుళ్లిన పునాదుల పరిరక్షణ కోసమా? మనం ప్రాకులాడవలె? దేశ ప్రగతికి రాళ్లెత్తే హక్కు - దేశ కాంతికి దోహదించే కిరణమై భాసించే హక్కు ఒకరు పంపిణీ చేయవలసిన "గుత్త సొమ్మా?" అని రేపటితరం మనల్ని పరిహసిస్తున్నది - ఇకనైనా సుప్రీంకోర్టు "స్టే", ఉత్తర్వులో కోరినట్లు దేశంలో హింసకి, దౌర్జన్యానికి అన్నింటికన్న అతి భయంకరమైన - పిరికితనమైన "ఆత్మాహుతి" దారుణ కాండకి స్వస్తి చెప్పమని అందర్నీ - వారినీ వీరినీ - వారినీ వీరినీ యీ దశకు తెచ్చి విడదీసిన "పెద్దమనుషులనీ" కూడా భారతమాత బరువెక్కిన హృదయంతో - ఆక్రోశంతో కోరుతున్నది. ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా నాలుగున్నర దశాబ్దాలుగా నాటి దేశ విభజన నాటి నుంచి నేటి దాకా దేశ సుస్థిరతని కాపాడుకుంటూ వస్తున్నాము - లోక్‌సభలో మైనారిటీ గవర్నమెంట్‌కు నాయకత్వం వహిస్తున్న ఫ్రంట్ ప్రభుత్వం - దాని సారథులయిన వారు కూడా అన్ని వర్గాల వారితో - అన్ని సిద్ధాంతాల వారితో చర్చలు జరపండి - ఆర్థిక ప్రాతిపదిక - కులప్రాతిపదిక ఈ రెండూ ఎన్నో సందర్భాలలో వెనుకబాటుతనానికి ప్రధాన కారణాలుగా వున్న సంగతి యిటీవలి జనాభా లెఖ్ఖలు తరచి చూస్తే బాగా తెలుస్తాయి. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డ వారంతా ఒకే కులం - అని యీ వెనుకబాటుతనానికి అవసరాన్ని బట్టి మోక్షం ప్రసాదించే పద్ధతిలో పథకాలు చేసుకోండి. "సతి" "బహుభార్యాత్వం" - "జమీందారీ వ్యవస్థ" "అంటరానితనం" లాంటి మహామూర్ఖ పద్ధతులకు మూలవేరు నరికిన జాతి మనది. మతం మనది. మనను మనది!! - అట్టి చోట "జాట్"లను జాబితాలోకి చేర్చండి - బ్రాహ్మణులను "వోబిసి"ల క్రింద గుర్తు పెట్టండి అంటూ గవర్నమెంట్ కొలువు కోసం నిజంగా పెంపర్లాడుతున్నారా? లేక దురహంకారం - పట్టుదలలతో ఆవేశకావేషాలకు లోనవుతున్నారా? అన్నది ఆలోచించుకోమనే ఆగస్టు 7 నుంచి అక్టోబర్ 2 దాకా నడిచిన చరిత్ర మనల్ని నిలదీస్తున్నది. విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో - నాయకులతో - వారి వెంట వున్న కార్యకర్తలతో - అందరితో చర్చించండి - అయ్యలారా? విద్యార్థులారా మీరు "హింస" అనే రెండక్షరాలను పాతిపెట్టి పెద్దరికం నెత్తిన ఎట్లాగూ వేసుకున్నారు కనుక "చర్చ"కు - ఉభయమిత్రులై ముందుకుపొండి - పెద్దలారా! వాగ్దానాలు ప్రతిజ్ఞలు అన్నీ కట్టిపెట్టి మధ్యంతర ఎన్నికల వ్యూహరచనలోకి యీ మండల్ కమిషన్‌ని వాడుకోడం మాని - సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మ మీమాంసను - చట్ట లోపాలను

అటూ యిటూ తేల్చి చెప్పేలోగా - అందరితోను చర్చించండి! శ్రీ వి.పి.సింగ్ కోరిన నేషనల్ డిబేట్‌కి - రౌండ్ టేబిల్ సమావేశానికి యిదే అదను! "సివిల్‌వార్" లాంటి మాటలు పెద్దల నోట రాకూడదు - పిన్నలచేత రాకూడదు. ఈ దేశంలో వెనుకబాటుతనం ముందుబాటుతనం ఏది వున్నా అది కూడా ప్రజాస్వామ్య రథచక్రాలకు చైతన్యం యిచ్చేదిగానే సాగాలి తప్ప "తెగేవరకు సాగదియ్యకండ"ని మరోసారి ఎలుగెత్తి హెచ్చరిస్తున్నాము.

6-10-'90



అఖండ జర్మనీకి జై!


కలసి వుంటే గలదు సుఖం అనుకున్న తూర్పు, పశ్చిమ జర్మనీలు రెండూ నాలుగు దశాబ్దాల తరువాత అక్టోబర్ 3న కలుసుకుని ఒకే జర్మనీగా సంబరాలు చేసుకున్నాయి. స్వతంత్ర భారతదేశం అవతరణకు ముందు భారత, పాకిస్తాన్‌లుగా మన ఉపఖండం రెండు ముక్కలయినట్లు - ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో వోడిపోయిన జర్మనీని అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యాలు నాలుగు ముక్కలుగా పంచుకున్నాయి. దరిమిలా రష్యా ముక్క తూర్పు జర్మనీగా కమ్యూనిస్టు రాజ్యమైపోయింది. పశ్చిమ దేశాల చేత వున్న ముక్కలు కలిసి పశ్చిమ జర్మనీగా ఏకమైపోయాయి. ఒక శరీరంలోని రెండు ఖండాలు అటొకటి యిటొకటి పడిపోయినట్లయింది! - 1945 మే 18న వోడిపోయిన ముక్కచెక్కలైన "జర్మనీ" 1990 అక్టోబర్ 3 నాటికి ఒక్కటై పోతుందని యిటీవలి కాలం దాకా ఒక్క పొలిటికల్ పండిట్ కూడా వూహించలేకపోయాడు. రష్యా - తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య 160 కిలోమీటర్ల పొడవునా గోడ కూడా కట్టేసింది - అయితే యిది కేవలం గోడ - జాతిని సంస్కృతినీ వేరు చేయగల శక్తి దీనికి లేదన్నది పోయినేడాది ప్రజలు తిరగబడి దీన్ని ఛిన్నాభిన్నం చేయడంతో యావత్ ప్రపంచం జర్మన్ ఏకీకరణావకాశాల పట్ల - ఆశగా చూసింది. ఇష్టంలేని వారు యిష్టం లేనట్లు - యిష్టమున్న వారు యిష్టమున్నట్లు చూసినా జర్మన్‌లు ఏకమైపోయారు. ఇవాళ ఒక్కటే జర్మనీ - రష్యాలోనే కమ్యూనిస్టు ప్రాబల్యం కరిగిపోతున్న దశలో తూర్పు జర్మనీని తన ప్రాబల్యం క్రింద వుంచుకోడానికి సోవియట్ యూనియన్ పిచ్చి పిచ్చి ప్రయత్నాలు చేయలేదు. కాకపోతే తూర్పు జర్మనీలో వున్న రష్యా సైన్యాలు - తిరిగి పోడానికి అయ్యే ఖర్చు మొత్తం జర్మనీ ప్రజలు భరించాలి. మరో 4 సంవత్సరాల కాలం పాటు యీ సైన్యాల ఉపసంహరణ జరుగుతూ వుంటుంది. తూర్పు జర్మనీ వాసులు మొదట హంగేరి, చెకొస్లొవేకియా దేశాల

వెనుక బురద ముందు బురద

ఇల్లంతా బ్రహ్మాండంగా కట్టి మెట్లకి బదులు నిచ్చెనవేసి ఎక్కమన్నట్లు చేశారు. ఆశియాలోనే అతిపెద్దదంటూ పబ్లిసిటీయిచ్చి ముఖ్యమంత్రి చేతిమీదుగా ప్రారంభించిన విజయవాడ బస్‌డిపో- సామాన్య ప్రయాణీకుల పాలిట శాపం అయిపోయింది- దారిలేని బస్‌డిపో నుంచి అర్జంట్‌గా సర్వీస్ మొదలెట్టడమెందుకు? రోడ్లు వేసేదాకా ఆగవచ్చుగా.



మీదుగా లక్షల సంఖ్యలో పశ్చిమానికి వలస వెళ్లిపోయారు. పశ్చిమ దేశాల నాగరికత, సంస్కృతి మీద తూర్పు వాసులకున్న మోజు - ఉధృతమై చివరికి బెర్లిన్ గోడ తునాతునకలైపోయింది - ప్రజా ప్రభంజనం భూనభూంతరాళాలను తాకి తూర్పు జర్మనీ నియంత ఎరిక్ హోనేకర్‌ను 'ఉఫ్' మని వూదేసినట్లు గద్దె మీద నుంచి దింపేసింది - తూర్పు జర్మనీ ఏర్పడ్డ తర్వాత మొదటిసారి, ఆఖరిసారి ఎన్నికలు మొన్న మార్చిలో జరిగి - కమ్యూనిస్టులు వోడిపోయారు. క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ జెండా ఎగురవేసి - ఉభయ ప్రజల అభీష్ట సిద్ధికి పూనుకొన్నది - మొదట ఆ "రూపాయిని" యీ "రూపాయిని" ఏకం చేశారు. దాంతో చెలామణీ ఆటంకాలు తొలగిపోయాయి - యిప్పుడు తూర్పు, పశ్చిమాలు ఏకమై ఆవిర్భవించిన కొత్త జర్మనీ దేశం - ప్రపంచ రాజకీయాల్లో, ప్రపంచ వాణిజ్యంలో, ప్రపంచ క్రీడారంగంలో - మరోసారి తన ధాటిని చూపించే అవకాశాలు వచ్చాయి. అయితే ఏకైక జర్మనీ అయిన జర్మనీ దేశంలో రేపు పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తరువాత కాని జర్మనీ తన శక్తియుక్తులను కూడకట్టుకుని తిరిగి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం కోసం ప్రయత్నం చేయలేదు. - కాని ఈపాటికే క్రీడారంగంలో జర్మనీ ధాటి ప్రపంచ దేశాలకు భయభ్రాంతులను కలిగిస్తున్నది - ఉభయ జర్మనీ వాసులకీ కూడా స్వేచ్ఛా ప్రియులందరి అభినందనలు అందుతున్నాయి. ఈసారి క్రిస్మస్ - గత నలభై సంవత్సరాల కాలం ఎన్నడూ జరగనంత ఘనంగా అక్కడి ప్రజలు చేసుకుంటారు! - అయితే ఏకీకరణ వేడుకలలో - బాణాసంచా కాల్పులలో కొన్ని అపశ్రుతులు లేకపోలేదు - నూటికి 80 శాతం ముక్తకంఠంతో జాతీయగీతం ఆలాపిస్తూ వున్నా - మైనారిటీ వర్గాలకు చెందిన కొందరు - దాడులు, దొమ్మీలు చేసి బీభత్సకాండ చేశారు. వీరిని కూడా తృప్తిపరచడం మీదనే "హెల్మెట్ కోల్" శక్తి సామర్థ్యాలు వెల్లడి అవుతాయి.



ఏది విశ్వాసం ?
ఏదవిశ్వాసం ?

దేవీలాల్ నిష్క్రమణ వెనుక ఎంత రాజకీయ విజ్ఞత వున్నదో అంచనాలు కట్టడం అతని శత్రువులు చేయాల్సిన పని కాని - ఆయన రిజర్వేషన్ల వ్యతిరేకోద్యమం పేరు మీద రాజీనామా చెయ్యడం - సుప్రీంకోర్టు "స్టే" రావడం రెండూ ఒకదాని వెంట ఒకటి జరగటంతో రేపటి ఎన్నికలలో శ్రీ దేవీలాల్‌కి మంచి వూపు లభించే అవకాశాలున్నాయి - శ్రీ వి.పి.సింగ్ పట్ల విశ్వాసం ప్రకటించిన పార్లమెంటరీ పార్టీ - ఆ "విశ్వాసం" ఆదరాబాదరా ఎందుకు ప్రకటించవలసి వచ్చిందో - ఎవ్వరికీ అంతు చిక్కలేదు - జనతాదళ్ లోపల అసమ్మతి వర్గాలున్నాయి అనటానికి యీ విశ్వాస తీర్మానం "ఫార్సు"నే. మనం ఉదాహరణగా తీసుకోవచ్చును - వి.పి.సింగ్ మీద విశ్వాసం కేవలం అతని పార్టీ లోపల వుంటేనే చాలదు - కాని అతనే లేకపోతే యివాళ వూగిసలాడుతున్న ఫ్రంట్ గవర్నమెంట్ కుప్పకూలిపోతుంది కనుక ఆరు మాసాలైనా కాకుండా వచ్చిన పదవులు వూడిపోతాయి అంటే అందరికీ దుఃఖమే కనుక వి.పి. సింగ్ గారి మీదనేమిటి? ఆ జాగాలో వున్న ఎవరి మీదనైనా విశ్వాసం ప్రకటిస్తారు. కాని అసలు "విశ్వాసం" సంగతి అక్టోబర్ 30 నాటికిగాని తెలియదు. రిజర్వేషన్ మంటలు తెలిసో తెలియకో రగిలించిన ఫ్రంట్ గవర్నమెంట్ - చివరికి దాన్ని చల్లార్చ లేకపోయింది. ఈ మంటలకి తోడుగా - రామజన్మభూమికి అద్వానీగారి రథయాత్ర సాగుతున్నది. శ్రీ వి.పి.సింగ్ చేసుకున్నది కొంతా, వెలుపల నుంచి రాజీవ్‌గాంధీ, లోపల్నించి వి.పి. ప్రతివర్గాల వారు చేస్తున్నది మరింత వుండగా - అదంతా వుత్త భ్రమలనుకుంటున్న ప్రధాన మంత్రికి ప్రజలలోను, రాజకీయ వర్గాలలోను కూడా - అవమానం, పరాభవం జరుగుతూనే వున్నాయి. చివరికి పార్లమెంట్‌లో - రాజ్యాంగ సవరణ మీద వోటింగ్ జరుగుతూ వుంటే - ఆ పార్టీ సభ్యులు మొత్తం లోపల లేకుండా పోతే అర్థం? శ్రీ వి.పి. సింగ్ నైతికంగా కూడా బలం పుంజుకోకపోడాన్ని యిది రుజూ చేయలేదా? ప్రధాన మంత్రిగా శ్రీ వి.పి.సింగ్ యీ పరిస్థితుల్లో కేవలం ప్రతిపక్షాల దయాదాక్షిణ్యాల మీద - సోకాల్డ్ మిత్రపక్షాల అవసర మద్దతు మీద తన రాజకీయ మనుగడ సాగిస్తున్నట్లు స్పష్టమైపోయింది - పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు వ్యవహారంలో ఫ్రంట్ గవర్నమెంట్‌కి జరిగిన శృంగభంగం - వి.పి. సింగ్ మీద అతని అనుయాయులకి విశ్వాసం వున్నదని చెపుతున్నదో? లేక అసమ్మతి వర్గాల ప్రాబల్యాన్ని సూచిస్తున్నదో...?

కేంద్రంలో రాజకీయ పటం యీ రెండు మూడు వారాలలో చిత్రవిచిత్రంగా - వూహాతీతంగా మారిపోవచ్చును - కాంగ్రెస్ (ఐ) పార్టీకి పరిస్థితులు కనీసం తన "పాచికలాట" కొనసాగించటానికైనా అవకాశం యివ్వవచ్చును - పంజాబ్‌లో అందరూ కోరేది రాష్ట్రపతి పాలనే. [ఒక్క అకాలీలు సిఖ్ఖు వర్గాలలో తీవ్రవాదులు తప్ప -] అంచేత రాజ్యాంగం 70వ సారి సవరింపబడ్డది కాని మండల్ కమిషన్ "కార్చిచ్చు"కు సంబంధించి సుప్రీంకోర్టు "స్టే" దృష్ట్యా అయినా శ్రీ వి.పి.సింగ్ మళ్లీ అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయకుండా వుంటే అదే పదివేలు. దేశంలో తక్షణ శాంతికి యువకులు వూనుకోకపోతే - సంఘ వ్యతిరేకులది రాజ్యమైపోతుంది - ప్రస్తుతం ఆందోళన ఆగాలన్న విషయం అందరూ గ్రహించాలి.

[4-10-90]

కడుపుతీపి

కొమ్మూరి హైమవతి


ఆటో అలికిడికి కాఫీ తాగుతున్న సారథి చేతిలో కప్పుని టేబుల్ మీద పెట్టి గబగబ బయటికి వచ్చాడు. గేటు తీసుకొని లోపలకి వస్తున్న చెల్లెల్ని, మేనగోడల్ని చూసి పున్నమి చంద్రునిలా వికసించింది అతని ముఖం.

ఆప్యాయతగా "ఏమ్మా! కులాసా... వెతికే రకం... నేనొచ్చిన పనిని పస కట్టాడంటే.... అంతే సంగతులు..." లోలోపల అనుకుంటూ పైకి మాత్రం "టెన్త్ పరీక్షలు దగ్గరకొచ్చినవి కదా! రెండు రోజుల భాగ్యానికి ఊరికే తిరగడ మెందుకులే అన్నారు" అంది సంజాయిషీగా.

అప్పుడే బైట నుంచి వచ్చిన రవి మేనత్తను చూసి సంబర పడిపోతూ "అమ్మయ్య. వచ్చావా అత్తయ్యా! థాంక్స్ గాడ్! నాన్నకి పని తప్పించావు... "మేనల్లుడి మాటలు అర్థంకాక వదినగారి వంక చూసింది ఏమిటన్నట్టు.

"మీ అన్నగారినే అడుగు..." అంది సరస్వతి చిర్నవ్వుతో.

సారథి ఇబ్బందిగా కదులుతూ "అబ్బే



బావగారు రాలేదా?" అంటున్న అన్నగారి ప్రశ్నకు జవాబుగా "రాలేదన్నయ్యా! ఆఫీస్‌లో కొంచెం వర్క్ ఎక్కువుందట... ఏమనుకోవద్దని చెప్పమన్నారు" లోపలికి నడుస్తూ అంది.

"పోనీ రాజేష్‌నన్నా తీసుకు రావలసింది..." మంచినీళ్ళు ఇస్తూ అంది ఆమె వదిన సరస్వతి పావని ఉలిక్కిపడింది ఆ మాటకి. "అమ్మో! ఇంకేమైనా ఉందా..! వాడసలే సిసింద్రీ. తీగె కనపడితే డొంక ఎక్కడుందా అని

ఏం లేదమ్మా! మొన్న తుఫాన్‌కి లెటర్స్ సరిగా అందుతున్నాయో లేదోనని కొంచెం డౌటు... అమ్మాయి పెళ్ళి తర్వాత అయిదేళ్ళకు మళ్ళీ జరుగుతున్న వేడుక ఇదేకదా! ఒక్కగానొక్క ఆడపడుచువి.... నువ్వు లేకుండే ఎలా! అందుకే ఈ పూట రాకపోతే రాత్రికి నేనే బయలుదేరదామనుకుంటున్నాను..." అన్నగారి అభిమానానికి కళ్ళు చెమర్చాయి పావనికి.

నయం! ఎలాగో భర్తను బ్రతిమలాడి ఈ పూటే రావడం మంచిదయింది. అనవసరంగా అన్నయ్య హైరానా పడేవాడు అనుకుంది మనసులో.

"మామయ్యా. రాలేదేమి రాలేదేమి అత్తయ్యా..." అంటున్న రవి తల్లి చాటు నుండి తొంగి తొంగి చూస్తున్న మరదల్ని చూసి "అరే! సరిత కూడా వచ్చిందా...! బీరకాయలా ఉండేది పొట్లకాయలా సాగిపోయిందే..." అన్నాడు ఆట పట్టిస్తూ.

చటుక్కున అంది సరిత "నువ్వు మాత్రం సొరకాయలా లేవూ..." అంటూ. పొడవే అయినా బొద్దుగా ఉండడం వల్ల కొంచెం పొట్టి అనిపిస్తాడు రవి.

"తప్పమ్మా! బావని అలా అనకూడదు..." వారిస్తున్న మేనత్తను చూసి చిన్నగా నవ్వాడు రవి "పోన్లే అత్తయ్యా! బావని నన్ను కాకపోతే ఎవర్నంటుంది... నాకుంది అదొక్కటే మరదలు కదా! ఎవర్ని ఏడిపిస్తాను..." అన్నాడు తనేమి నొచ్చుకోనట్టు.

తన కూతుర్ని చేసుకోవాలని అన్నగారింటిల్లిపాదికి ఉందని తెల్సు... తనకీ ఇష్టమే... కానీ భర్త మనసే తెలియదు. గతానుభవాల దృష్ట్యా సరిగా ఊహ తెలియకుండానే పెళ్ళి చేస్తారో... లేక చదివించి ఏ పద్దెనిమిది ఇరవైకి చేస్తారో! మొదటిదైతే మాత్రం కష్టమే. పూర్తిగా చదువైపోకుండా. ఏ జాబ్ లేకుండా పెళ్ళి చేయడానికి అన్నయ్య వాళ్ళు ఒప్పుకుంటారా!.... అయినా ఎప్పుడో సంగతి ఇప్పుడెందుకులే... అప్పటికి ఎలా జరగాల్సుంటే అలా జరుగుతుంది–

మనసుని అదుపులోకి తెచ్చుకొని "జలజేది వదినా...!" అంది నవ్వుతూ. "గదిలో ఉంది వెళ్ళు పావనీ! ఈ లోపల నేను టిఫిన్ సంగతి చూస్తాను..." అంటూ వంట గదిలోకి నడిచింది సరస్వతి. రవి కూడా బైటకి వెళ్ళడానికి రెడీ అయి "అత్తయ్యా! నేను చదువుకోవడానికి మా ఫ్రెండ్ రూమ్‌కి వెళ్తున్నాను. ఎక్కువ సేపు మాట్లాడలేదని ఏమనుకోవద్దు..." అంటూ వెళ్ళిపోయాడు గబగబ.

గదిలోకి నడిచింది పావని కూతురితో. ఒళ్లాడక పాలిపోతున్న జలజ మేనత్తను చూసి పలకరింపుగా నవ్వింది కూర్చుంటూ. నడుముకి కట్టు, తలకు గుడ్డ, తాంబూలంతో ఎర్రబారిన పెదవులు, నిండైన చనుకట్టుతో కొంచెం బిగుతుగా ఉన్న జాకెట్టు – ఒక విధమైన మాతృత్వపు అందంతో మెరిసిపోతున్న జలజస్థానంలో ఒక్కక్షణం తన కూతుర్ని ఊహించుకున్న పావని కళ్ళు ఆర్ద్రమయ్యాయి క్షణకాలం. వెంటనే తేరుకొని పక్కకు తిరిగి కళ్ళు ఒత్తుకొని కబుర్లు చెప్పసాగింది మేనకోడలితో.

మర్నాడు బారసాల అయిపోయి సాయంత్రానికి ఎటుబంధువులు అటు వెళ్ళిపోగానే "అన్నయ్యా! నీతో ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అంటూ చుట్టూ చూసింది కూతురక్కడుందేమోనని.

అది గమనించిన సరస్వతి బైట ఆడుకుంటున్నదని చెప్పడంతో తేలిగ్గా ఊపిరి పీల్చి తన చేతిలో అంతవరకు దాచిన లెటర్ని అన్నగారి చేతికిచ్చింది పావని. అప్పటికెన్నిసార్లు చదివినట్టుగా కొంచెం నలిగి ఉన్న ఆ లెటర్ని సరిచేస్తూ మడత విప్పిన సారథి కళ్ళు ఆందోళనగా ముడుచుకున్నాయి దానిలోని మేటర్కి. భర్త వెనుకగా తను కూడా చదివిన సరస్వతి మనసులో విషాదం చోటు చేసుకుంది.

"మరి ఇప్పుడేమి చేద్దామనుకుంటున్నావు?" చెల్లెల్ని అడిగాడు అయోమయంగా.

"దాన్ని ఎలాగో అక్కడ నుండి తీసుకొచ్చి ఇక్కడ దగ్గర్లో పదాన్ని విన్నరూమ్ మాట్లాడు.... తర్వాత నాకు లెటర్ వ్రాసి పిలు చూసుకొని వస్తాను..." అన్నగారి కళ్ళల్లో సంశయాన్ని నివృత్తి చేస్తున్నట్టుగా "మీ బావగారికి తెలియకుండా నేనెలాగో చూసుకుంటాను. కన్నకూతురు ఆ

జితేంద్ర పంక్చ్యువాలిటీ



అందరిలా కాకుండా జితేంద్ర ఖచ్చితంగా సమయం తప్పకుండా షూటింగ్‌లకు హాజరవుతాడట. చెప్పిన సమయానికి మేకప్ రూంలో వుండిపోతాడు. షూటింగ్ విరామ సమయంలో భార్యతో బాతాఖానీ కొడుతుంటాడు. తప్ప యితరులెవ్వరితో మరొకరితో చెట్టాపట్టాలు వేసుకొని తిరగడు. కారణం భార్య కూడా షూటింగ్‌కు వస్తుంది. ఇంకొకళ్ళతో తిరగడానికి ఎలా కుదురుతుంది. కాని జితేంద్ర మరో అమ్మాయితో తిరుగుతుంటాడని భార్య మాత్రం చెప్తుందట. సినిమా వాళ్ళకు ఆమాత్రం "స్వేచ్ఛ" తప్పదు కదా!

రకంగా కష్టాల్లో కుమిలి పోతుంటే నా తల్లి మనసెలా ఊరుకోగలదు! ఈ ఒక్క ఉపకారం చేసి పెట్టన్నయ్యా..." దీనంగా ఉన్న చెల్లెలి ముఖం చూసి దైవ నిర్ణయం ఎలా ఉంటే అలా జరుగుతుందనుకొని తలూపాడు సారథి సరేనంటూ.

అతని అంగీకారం అంధకారంగా ఉన్న పావని మనసులో గోరంత దివ్వెను వెలిగించినా, ఇంకో సమస్యను లేవనెత్తింది.

"వెళ్లమనగానే సరిపోయిందా. ఈ గండం గడిచి గట్టెక్కాలంటే ఆరేడు వందలన్నా కావాలి. అసలే అన్నయ్య ఖర్చుల్లో ఉన్నాడు. ఈ మూడు నెల్ల నుండి అడగాలన్నా... ఎక్కడన్నా అప్పు తెమ్మన్నా భర్తకు తెలియకుండా తనెలా తీర్చగలదు అంత డబ్బు! అసలే ఆయనకి డబ్బు విషయంలో ప్రతి పైసా లెఖ్ఖ చెప్పాలి..."

పావని చూపులు అప్రయత్నంగా తన ఒంటి మీదున్న పట్టు చీరె మీదకు మళ్లాయి. అదొక్కటే తనకుంది. పెళ్ళప్పటి చీరె అప్పట్లో భర్తకు బాగా జబ్బు చేసి అమ్మాల్సొచ్చింది. అప్పుడొచ్చే చాలీచాలని జీతాలతో తర్వాత పరిస్థితి కొంచెం మెరుగుపడినా అదిగో ఇదిగో అని ఆయన కొనేసరికి పదిహేనేళ్ళు పట్టింది. కొని రెండేళ్ళు ఖుందేమో! కొన్నప్పుడు పదిహేను వందలున్నా ఇప్పుడు ఏడెనిమిది వందలొస్తే గొప్పే అదీ రెండు, మూడుసార్లు కంటే కట్టలేదు కాబట్టి.

అప్పుడు కట్టుకున్నవాడి కోసం... ఇప్పుడు కన్నకూతురి కోసం... అయినా మనిషి కంటే అదెక్కువటలే! చెల్లెలి నిర్ణయం సారథికి కొంచెం బాధ కలిగించినా ఆ పరిస్థితులలో అంత కంటే మార్గం కనిపించలేదు.

"ప్రస్తుతానికి తన దగ్గర కూడా అంత డబ్బు లేదు. కూతురి కోసం తనే అప్పు చేయాల్సొచ్చింది. ఇప్పుడైనా ఎక్కడన్నా ట్రై చేస్తే దొరకొచ్చు కానీ చెల్లెలు అందుకు ఒప్పుకోవడం లేదు కదా! ఆడపిల్ల చేత చీరె అమ్మించాల్సొస్తుంది..." మనసులో బాగా చింతించాడు.

అభిమాన పడుతున్న అన్నగారిని చూసి "నీ పరిస్థితులు నాకు తెలియవా అన్నయ్యా! నీ అభిమానం చాలు... అందులో ఖర్చుల్లో ఉన్న ఈ స్థితిలో నీకు మాత్రం ఎలా వీలవుతుంది! ఈ సాయం చెయ్యడమే నాకు గొప్ప వరం..." పావని ఆప్యాయంగా అంది.

"మరి బావగారు చీరె సంగతి అడిగితే...." అర్థోక్తిగా ఆగిపోయాడు సారథి. "ప్రస్తుతానికి ఇక్కడ మర్చిపోయానని చెప్తాను. తర్వాతి తిప్పలు తర్వాత..." అన్నగారి అనుమానాన్ని తీర్చింది పావని.

★ ★ ★ ★ ★


దాదాపు ఇరవై రోజుల తర్వాత విజయవాడ నుండి లెటరొచ్చింది పావనికి. అదురుతున్న గుండెలతో ఆత్రుతతో చదివింది.

"ప్రియమైన చెల్లికి, మీ అన్నయ్య వ్రాయు క్షేమములు. పది రోజుల క్రితం మన మేనత్త మనవరాలు 'లావణ్య' ఇక్కడకు వచ్చినది. మొన్న వచ్చినప్పుడు చెప్పాను కదా ఈ మధ్యే పెళ్ళయిందని... నువ్వు బారసాలకు వచ్చావని తెలిసి కొంచెం ముందొచ్చి ఉంటే నిన్ను చూసేదాన్ని కదా అనుకుంది. అందరిని అడిగినట్లు చెప్పవలెను."

"అమ్మయ్య తను చెప్పినట్లే వ్రాశాడు అన్నయ్య ఆయనకు అనుమానం రాకుండా. ఏమి చేస్తున్నదో తన చిట్టి తల్లి... గడిచిన మధుర క్షణాలను, బాధాకరమైన భావి జీవితాన్ని తలపోస్తూ కుమిలిపోతూ, తన కోసం కలవరిస్తూ ఉంటుంది. ఏ తల్లికి ఉండదు దుఃఖిస్తున్న తన బిడ్డను అక్కున చేర్చుకుని ఓదార్చాలని... కానీ ఏనాడైతే అది గడప దాటిందో ఆ రోజే చచ్చిన వాళ్లతో జమచేసిన ఆయనకి కూతురి విషయం ఎలా చెప్పగలదు! అయినా ఆయన హృదయం కరుగుతుందనుకోవడం ఎడారిలో నీళ్ల కోసం వెతికినట్లే.... పైగా పెద్దవాళ్లను కాదని వెళితే అలాంటి శాస్తి జరుగుతుందని నొక్కి చెప్పడమే కాదు, తను సహాయం చెయ్యడానికి కూడా అవకాశం ఉండదు.

ఇరవై రోజుల క్రితం కూతురు వ్రాసిన లెటర్‌లోని వాక్యాలు గుర్తుకొచ్చి హృదయం కలుక్కుమంది. లలిత... అదే తన కూతురు కన్నీళ్లతో ఎదుట నిలబడినట్లే ఉంది.

"అమ్మా! సం. తర్వాత నేను వ్రాస్తున్న మొదటి లెటర్ ఇదే... రాసే అవసరం రాకూడదనుకున్నాను. కానీ విధి



వైపరీత్యం రాసేలా చేస్తున్నది. ఇన్నాళ్లు నుంచి నాన్న పెట్టే శాపనార్థాలే నాకు తగిలినట్టున్నాయి. ఇన్నాళ్లకు సురేష్‌కి పర్మినెంట్ జాబ్ దొరికిందని ఆనందంతో గుడికి వెళ్ళి అర్చన చేయించి వస్తుండగా ఆటో యాక్సిడెంట్లో అత్తయ్య, సురేష్ అక్కడికక్కడే కన్నుమూశారు. నేను మాత్రం కొద్దిపాటి గాయాలతో బైటపడ్డాను. వాళ్లతోనే నా జీవితాన్ని చాలించుదామనుకున్నా.... కానీ నా కడుపులో పెరుగుతున్న ఆయన ప్రతిబింబాన్ని తుంచే అధికారం నాకు లేదనిపించి, మొండి ధైర్యంతో ఇంట్లో వున్న చిన్న చిన్న వస్తువులు అమ్ముతూ ఇన్ని రోజులు కాలం గడిపాను. ప్రస్తుతం నాకు ఏడో నెల... అయినవాళ్ళు ఎవరూ లేకుండా ఈ పురుడు ఎలా గడుస్తుందో అని నాకు భయంగా ఉంది. ప్రసవం స్త్రీకి మరో జన్మ అంటారు. నాకేమైనా అయితే నా బిడ్డ అనాథ కాకూడదు... అందుకే అభిమానాన్ని చంపుకొని లెటర్ వ్రాస్తున్నాను. ఒక్కసారి వస్తావు కదూ! నే చేసింది తప్పయితే నాన్నని క్షమించమని చెప్పమ్మా! అసహ్యించుకోవద్దని చెప్తావు కదూ! అమ్మా! నాన్న మనస్ఫూర్తిగా దీవించి పంపితే ఈ అనర్థం జరిగి ఉండేది కాదేమో అనిపిస్తుంటుంది ఒక్కోసారి... నన్ను ఆదరిస్తారా నాన్న!"

కూతురి గురించిన ఆలోచనలతో మనసంతా చేదు తిన్నట్టయ్యింది పావనికి. ఒక్కసారిగా వృద్ధాప్యం మన శరీరాలను ఆవహించినట్టనిపించింది.

అన్యమనస్కంగా పులుసు బదులు మజ్జిగ పోస్తున్న భార్యను చూసి భానుమూర్తి కనుబొమ్మలు ప్రశ్నార్థకంగా ముడిపడ్డాయి. తను చేసిన పనికి కంగారుపడిన పావని "బాగా తలనొప్పిగా ఉంది. పొరపాటున..." అతని చూపులను ఎదుర్కోలేనట్టు చప్పున తల వాల్చుకుంది.

"నెప్పిగా ఉంటే ఏదో రాసుకోవాలిగానీ ఇలా నా ఎదురుగా ఏదో కొంపలు మునిగిపోయినట్టు నీరసంగా ముఖం వేలాడేసుకొని కూర్చుంటే తగ్గుతుందా?"

మృదుత్వం ఏమాత్రం లేని ఆ మాటలు ఈ ఇరవై రెండేళ్ల నుంచి కొత్త కాదామెకు. అది ఆయన తత్వంలే అని ఎంత సరిపెట్టుకున్నా అప్పుడప్పుడు మనసు చివుక్కుమనక మానదు. ఆయన సరిగుంటే తనతోనే ఈ బాధను పంచుకొని కొంచెం ఊరడిల్లేది!

ఆ రాత్రి ఎంతసేపటికి నిద్ర పట్టలేదు పావనికి. గత స్మృతులు వెల్లువలా ముంచెత్తాయి.

* * * * * *

భానుమూర్తి చిన్నప్పటి నుంచి తన పిల్లల విషయంలో (మగపిల్లాడిని తప్ప) చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవాడు. అవసరమైనంత వరకే తప్పితే భార్యతో కూడా మనసు విప్పి మాట్లాడేవాడు కాదు. బైట సర్కిల్‌లో 'మంచి కలుపుగోలు మనిషని' పేరున్న అతనిలో ఈ ద్వంద్వ ప్రవృత్తికి కారణం లేకపోలేదు.

అతనికి 12 సం. వయసులో టెన్త్ చదువుతున్న అతని అక్క తనకు ట్యూషన్ చెప్పే మాస్టర్ని పెళ్ళి చేసుకొని వెళ్ళి (లేచి) పోవడం పరువు, ప్రతిష్ఠలకు ప్రాణం పెట్టే కుటుంబంలో జన్మించిన అతని లేత మనసులో ఒక గాఢ(మూఢ) నమ్మకాన్ని మొలకెత్తించింది.

ఆడవాళ్లకు చనువిస్తే నెత్తికెక్కుతారని, చదువుసంధ్యలు వాళ్లల్లో స్వతంత్ర భావాల్ని రెచ్చగొడుతుందని పెద్దగా చదువుకోని పావనిని చేసుకోవడమే కాదు, ఆమెను అల్లంత దూరంలోనే ఉంచాడు.

నిజానికి పావని టెన్త్ పాసయింది. చదువు పట్ల అతనికున్న అయిష్టతను మధ్యవర్తుల ద్వారా తెలుసుకున్న ఆమె తండ్రి ఆ వంకతో వచ్చిన సంబంధాన్ని చేజార్చుకోవడం ఇష్టం లేక నాలుగు వరకే చదివిందని అబద్ధమాడాడు. అందుకే భర్త ఎదురుగా ఎప్పుడు ఇంగ్లీష్ పేపర్ పట్టుకోదు పావని. సెవెన్త్‌తోనే కూతురు లలితను స్కూలు మానిపించడం ఆమెకు విపరీతమైన బాధను కలిగించినా భర్తకు నచ్చచెప్పడం 'చెవిటివాని ముందు శంఖమూదినట్టే'నని తెలుసు కనుక మౌనం వహించక తప్పలేదు.

మూడేళ్ళు ఇంట్లో ఖాళీగానే ఉంది

అమితాబ్‌కు గోవింద కితాబు



గోవింద- అమితాబ్ బచ్చన్ అభిమానిగా మారాడట. మా కంటే కూడా చాలా హుషారుగా బచ్చన్ పని చేస్తాడని అంటున్నాడు గోవింద. అమితాబ్ ఏదైనా సవాల్‌గా తీసుకొని పని చేస్తారని, యింత వయసులో కూడా ఆయన చురుకుగా పని చేయటం చూస్తుంటే మాకెంతో సిగ్గుగా వుందని అంటున్నాడు.

"తేరి పాయల్ మేరెగీత్" చిత్రంలో నటిస్తున్న గోవింద సరసన మీనాక్షి శేషాద్రి నటిస్తోంది. ఈమె అమితాబ్ అభిమాని. అందుకే తనతో నటించడానికి గోవింద ఒప్పుకున్నాడు. ఇదెక్కడి అభిమానమో మరి!

లలిత. ఆ సమయంలో వాళ్ళ పక్కింట్లో అద్దెకు దిగారు సుభద్రమ్మ వాళ్ళు. వాళ్ళాయన ఏదో షాపులో పద్దులు రాస్తుంటాడు. కొడుకు సురేష్ డిగ్రీ సెకెండియర్ చదువుతూ, రాత్రిళ్ళు ఆటో నడుపుతుండేవాడు. సుభద్రమ్మ పది మంది పిల్లలను చేర్చుకొని మిషన్ నేర్పసాగింది వేన్నీళ్ళకు చన్నీళ్ళలా కొంచెమన్నా ఉపయోగపడుతుందని సంసారానికి.

పావని ఎలాగో భర్తని బ్రతిమిలాడి మిషన్ నేర్చుకునేలా చేసింది కూతుర్ని. ఉన్న ఒక్క కూతురు పెళ్ళయి అత్తవారింటికి పోవడంతో ఆత్మీయు లంటూ ఎవరు లేక పావని వాళ్ళతో అనుబంధాన్ని పెంచుకుంది సుభద్రమ్మ.

సాయంత్రం ఆరు నుంచి ఎనిమిది వరకు భానుమూర్తి ఇంట్లో ఉండడు కనుక ఆ టైమ్‌లో మనసు విప్పి మాట్లాడుకునే వాళ్ళు ఇద్దరు. అప్పుడప్పుడు లలిత కూడా పాల్గొనేది వాళ్ళ సంభాషణలో. కూతురు సరిత ఫర్వేదు కానీ కొడుకు రాజేష్ ఉన్నప్పుడు మాత్రం పెద్దగా మాట్లాడేది కాదు పావని సుభద్రమ్మతో ఏవో రహస్యాలు మాట్లాడు కుంటున్నారని కొడుకు భర్తతో ఏమి చెప్తాడోనని భయం.

ఆరు నెల్లు సాఫీగా గడిచాయి. హఠాత్తుగా భర్త పోవడం సుభద్రమ్మకి షాక్ కలిగించినా, కుటుంబం జరుగుబాటుకి మరింత ఎక్కువమందికి మిషన్ నేర్పటం తప్పలేదామెకి, తన దుఃఖాన్ని కూడా పక్కనపెట్టి. ఎక్కువ మంది అవడంతో రెండు బ్యాచీలుగా ఉదయం 11-1 వరకు, సాయంత్రం 5-7 వరకు చెప్పడం మొదలుపెట్టింది. పక్కనే కావడంతో లలిత సాయంత్రంపూట వెళ్ళేది.

ముందుగా ఎవరు ప్రొసీడ్ అయ్యారో కానీ స్వల్పకాలంలోనే ఇద్దరు ఒకరికొకరు చేరువయ్యారు. ఆ వయసులోని ఆకర్షణ కొంత, మనసు విప్పి మాట్లాడుకొనే ఫ్రెండ్స్ లేక కొంత వాళ్ళిద్దరి మధ్య ఏదో బంధాన్ని ఏర్పరచింది. మాట్లాడడానికి ఇంట్లో కుదరదు కనుక చూపులతోనే సంభాషించుకునే వాళ్ళు. ఏడు నుంచి పిల్లలంతా వెళ్ళిపోయిన తర్వాత ఒక అరగంట ఏదొకటి మాట్లాడుతూ కూర్చునేది సుభద్రమ్మతో. ఆ టైమ్‌లో భర్త ఇంట్లో ఉండడు కనుక పెద్దగా అభ్యంతరం పెట్టేది కాదు పావని ఆపాటి స్వేచ్ఛ కూడా లేకపోతే ఎలా అని. తమ్ముడు రాజేష్ ఏ టైమ్‌లో ఆటలకు వెళతాడో తెలియదు కనుక అతనెప్పుడు వెళితే అప్పుడు ఎనిమిది లోపల అయితే పక్కింటికి వెళ్ళేది. సురేష్ కూడా ఎన్ని పనులున్నా 7 నుంచి 8 వరకు ఇంట్లోనే ఉండేవాడు.

త్వరలోనే వాళ్ళ మూగ మనసుల్ని పసికట్టిన సుభద్రమ్మ భయంతో వాళ్ళను హెచ్చరించింది- భానుమూర్తి తత్వం ఎలాంటిదో గ్రహించింది కాబట్టి. వాళ్ళకి మాత్రం తెలియకనా! వయసు వేడి.

సురేష్ గద్గదికంగా 'ప్రేమించడం తప్పు కాదనీ, అయినా చదువు అయిపోయి జాబ్ దొరికేవరకు తమ ప్రేమ నలుగురిలో బైటపడేలా ఎన్నడూ ప్రవర్తించమని, అప్పుడప్పుడు లలితను కళ్ళార చూసే భాగ్యాన్ని కూడా దూరం చేయొద్దని ప్రాధేయ పడడంతో కడుపుతీపికి లొంగిపోయి ఈ విషయం పావనికి చెప్పకుండా మౌనం వహించింది.

దాదాపు రెండేళ్ళు గడిచాయి. సురేష్ డిగ్రీ పూర్తయి ఉద్యోగాల వేటలో పడ్డాడు. ఈ రెండేళ్ళ నుంచి భానుమూర్తి ఒకటి అరా సంబంధాలు చూసినా వాళ్ళ అదృష్టం కొద్దీ ఏవీ కుదరక పోవడంతో వాళ్ళ ప్రేమ విషయం బైటకు రాలేదు. చివరకు ఏదో సంబంధం కుదిరి లగ్నాలు పెట్టుకోబోవడంతో, తప్పనిసరిగా తమ ప్రేమ విషయం చెప్పాల్సొచ్చింది.

నీలం తండ్రి కోరిక

నీలం చిత్రరంగంలో గొప్ప తారగా వెలిగిపోతుంటే చూడాలని ఉవ్విళ్ళూరుతున్నారు ఆమె తండ్రి. ఆయన బాగా పేరుబడిన వజ్రాల వ్యాపారి. అందుకే తన కూతురు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని యిద్దరు నిర్మాతలకు పెట్టుబడి పెట్టాడు చిత్ర నిర్మాణానికి. పెట్టుబడి పెట్టాడు చిత్ర నిర్మాణానికి. కేవలం పేరు కోసమే తాను చిత్రాల్లో నటించాలనుకుంటున్న నీలం మంచి వ్యక్తిత్వం గల పిల్ల అని గోవింద అంటున్నాడు. మరి ఆ పిల్ల మీద గోవిందకు అంత అభిమాన మేమిటో! ఆలోచించాల్సిందే!?



సుభద్రమ్మ భయపడినట్లుగానే కూతురి విషయం తెలుసుకోనందుకు భార్యని, తెలిసి ఊరుకున్నందుకు సుభద్రమ్మని, ప్రేమించుకున్నందుకు లలితని, సురేష్‌ని తిట్టినతిట్టు తిట్టకుండా దులిపేసాడు. 'తండ్రంటే అమిత భయమున్న లలిత ఈ విషయంలో మాత్రం సాహసించి అతనితో వెళ్ళిపోయింది వేరే ఊరికి. ఆ సం.మే కూతురికి మైనారిటీ తీరడంతో కేసు పెట్టడానికి కూడా కుదరలేదు భానుమూర్తికి. ఒక్క ఆర్నెల్లు ముందు తెలుసుంటే పెళ్ళి వేయడమో లేదా వాళ్ళు పెళ్ళి చేసుకోనుంటే మైనారిటీ తీరలేదని కేసన్నా పెట్టేవాడిని అనుకున్నాడు భానుమూర్తి మండిపడుతూ.

తన స్నేహితుడి సహాయంతో ఆటో ఒకటి అద్దెకు తీసుకొని, కొన్ని ఇళ్ళల్లో ట్యూషన్స్ ఏర్పాటు చేసుకొని, త్వరలో నే తల్లిని కూడా తనుంటున్న సత్తెనపల్లికి తీసుకువెళ్ళాడు సురేష్.

మళ్ళీ ఇన్నాళ్ళకు వచ్చింది లలిత దగ్గర నుంచి ఆమెకు లెటర్.

* * * *

నెలా పదిహేను రోజులు గడిచాయి. పావనికి కంగారెక్కువయింది. కూతురికి 9వ నెల కూడా వచ్చేసి ఉంటుంది. అంతా అన్నయ్య మీదే వదిలి పెట్టి వచ్చింది. తన కోసం కూతురు ఎంతగా ఎదురు చూస్తున్నదో! పైగా ఆ పురుడు విషయం ఒక్కసారి అన్నయ్య, వదినతో మాట్లాడి వస్తే తనకూ మనశ్శాంతిగా ఉంటుంది. తను వెళ్ళినంత మాత్రాన చూస్తూ వదిలేయరనుకో!

అయినా వెళితే బాగుంటుంది. విజయవాడ వెళ్ళే మార్గం కోసం అన్వేషిస్తుండగా తలవని తలంపుగా అక్కడ నుంచే లెటరొచ్చింది.

సారథికి పదిహేను రోజుల క్రితం టైఫాయిడ్ జ్వరం తగిలిందని, ప్రస్తుతానికి కులాసాగానే ఉన్నాడని, ఒక్కసారి చెల్లెల్ని చూడాలని తహతహగా ఉందని, వీలు చూసుకొని రమ్మనమని మరీ మరీ రాసింది పావని వదిన సరస్వతి.

ఈ మధ్యనే కదా వెళ్ళిందని భానుమూర్తికి మనసులో ఉన్నా బాగుండదని అయిష్టంగానే రాజేష్‌ని తోడిచ్చి పంపించాడు. ఆ టైమ్‌కి తల్లి ఇంట్లో ఉండడంతో కూతుర్ని వదిలిపెట్టి వెళ్ళమన్నాడు.


కొడుకు కూడా రావడంతో పావనికి గుండెల్లో రాయిపడ్డట్టనిపించింది. కానీ ఏ వంకతో ఆపడం! పైగా సెలవులు కూడాను... ఒక వైపు అన్నగారికి ఎలా ఉందోనన్న ఆదుర్దా మరో పక్క ఈ రూపేణైన కూతుర్ని చూడొచ్చు అన్న ఆనందంతో. డోలాయమానంగా ఉంది ఆమె మనసు.

వీళ్ళు వెళ్ళేసరికి అప్పుడే టిఫిన్ తిని హార్లిక్స్ తాగుతున్న సారథి సాదరంగా ఆహ్వానించాడు చెల్లెల్ని, మేనల్లుడిని. "అన్నయ్యా! ఎలా ఉంది?... "చెల్లెలి ముఖంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్న ఆందోళనను చూసి చిన్నగా నవ్వాడు. మరేం ఫర్లేదమ్మా! ఇప్పుడు బాగానే ఉంది. ఎందుకో నిన్ను చూడాలనిపించింది. మీ వదిన లోపలుంది వెళ్ళు" అన్నాడు మేనల్లుడిని తన పక్క కుర్చీలో కూర్చోపెట్టుకుంటూ.

ఆడబిడ్డను చూసి సరస్వతి తేలిగ్గా నిట్టూరుస్తూ "అమ్మయ్య. వచ్చావా! లలిత నీకోసం ఒకటే కలవరిస్తుంది. అందుకే వ్రాయాల్సొచ్చింది అలా... నీ కూడా ఎవరన్నా వస్తే నిక్షేపంలా ఉన్న మనిషిని చూస్తే అనుమానం వస్తుంది కదా! తనకు చన్నీళ్ళు పడవుగా...

వరుసగా రెండు రాత్రులు చన్నీళ్ళతో తలస్నానం చేసేసరికి దెబ్బకు జలుబు, జ్వరం పట్టుకున్నాయి..." లో గొంతుకతో వదినగారు చెప్పిన మాటలకి పావని మనసంతా అన్నగారి పట్ల కృతజ్ఞతతో నిండిపోయింది.

ఎప్పుడెప్పుడు వెళ్ళి కూతుర్ని చూద్దామా అని ఆరాటంగా ఉంది పావనికి. కానీ సైంధవుడిలా పక్కన కొడుకున్నాడే! ఆమె సమస్యను అర్థం చేసుకొన్నట్టుగా రవి సినిమా నెపంతో రాజేష్‌ని మార్నింగ్ షోకి తీసుకు వెళ్ళటంతో నిశ్చింతగా ఊపిరి పీల్చుకున్నారు ముగ్గురు.



వాళ్ళటు పోగానే అన్నగారిని తొందర చేసింది కూతురి దగ్గరకు వెళదామంటూ అంతలోనే 'అమ్మా' అన్న పిలుపుతో చివ్వున వెనక్కి తిరిగి కన్నుల్లో ఆనందాశ్రువులు తొణికిసలాడుతుండగా 'లల్లీ! ఎన్నాళ్ళకు చూశాను నిన్ను..." అంటూ హృదయానికి హత్తుకుంది కూతుర్ని. తల్లి ప్రేమలో మాధుర్యాన్ని అనుభవిస్తున్నట్టుగా పసిపాపలా తల్లి గుండెల్లో ఒదిగిపోయింది లలిత. ఆ దృశ్యాన్ని చూసి సారథి, సరస్వతి కళ్ళు కూడా ఆర్ద్రమయ్యాయి.

తనని అపురూపంగా మంచం మీద కూర్చోబెట్టి "నువ్వెందుకొచ్చావమ్మా నడిచి.. నే వచ్చేదాన్నిగా..." చిరు కోపంగా అంటున్న తల్లిని చూసి లలిత చిన్నగా నవ్వింది.

"భలేదానివమ్మా! ఎంత దూరం... ఈ కొద్ది దూరానికే అలిసిపోతే జీవితమంతా ఒంటరిగా ఎలా నడవగలను?" అప్రయత్నంగా పాత జ్ఞాపకాలతో ఆమె కళ్ళల్లో నీళ్ళూరాయి.

అది గమనించిన సారథి "లలితా! అమ్మ వచ్చిందని ఎవరు చెప్పారు? రాత్రి ఏమన్నా కల గన్నావా ఏమిటి?" అన్నాడు చప్పున మాట మారుస్తూ. లలిత కూడా తేరుకొని తన దిగులుతో అమ్మను మరింత బాధపెట్ట కూడదనుకుంటూ పైట చెంగుతో కళ్ళు తుడుచుకుంది గబగబ.

పని టైమ్‌లో తప్పితే మిగిలిన సమయాల్లో బైట కూర్చుని ఎదురు చూస్తున్నాను నిన్నటి నుంచి... ఇందాకా ఆటో రావడం గమనించాను. అప్పుడే రాబోయి పక్కన తమ్ముడుండడంతో వెనక్కి తగ్గాను... రవి, వాడు ఎక్కడికో వెళ్ళడం చూసి గబగబ వచ్చాను..." తమ్ముడితో మాట్లాడలేనందుకు ఆమెకు బాధగా ఉన్నా చేసేదేముంది!

దాదాపు ఒకటిన్నరదాకా తల్లీ కూతుళ్ళను ఏకాంతానికి వదిలేసారు సారథి. అతని భార్య.

"పావనీ! పిల్లలొచ్చే టైమ్ అవుతుంది...." హెచ్చరిస్తున్న సారథిని చూసి "అవునమ్మా! మళ్ళీ వాడొస్తే అనవసరంగా నీకు నాన్నగారితో మాటొస్తుంది..." కంగారుగా వెళ్ళిపోవడానికి ఉద్యుక్తురాలయ్యింది లలిత.

పావని ఏదో విషయం గుర్తుకు వచ్చినట్టుగా "లలితా! ఒక్క నిమిషం కూర్చో... అన్నయ్యా. వదినా! మీరూ కూర్చోండి... ఒక ముఖ్య విషయం మాట్లాడాలి...." తను చెప్పబోయే విషయాన్ని మాటల రూపంలో ఎలా పేర్చాలో అని ఆలోచించింది ఐదు నిమిషాలు ఏకాగ్రతగా.

"అన్నయ్యా! నేను మళ్ళీ ఎప్పుడొస్తానో నాకే తెలియదు. దాన్ని మీ జలజలాగే భావించి ఎలాగోలా గట్టెక్కించండి... నేను పేరుకే తల్లిని. ఇక నుంచి దానికి అన్నీ మీరే. దాన్ని కంటికి రెప్పలా కాపాడుతారు కదూ!" వగ్గరుండి ధైర్యం చెప్పాల్సిన స్థితిలో తను వెళ్ళిపోవడం రంపపుకోత కోస్తున్నది ఆ తల్లి మనసుని.

సరస్వతి ఓదార్పుగా ఆడబిడ్డ భుజం తట్టింది. "నువ్వేమి దిగులుపడకు పావనీ! దగ్గరుండి జలజకెలా చేసానో అంతకంటె ఎక్కువగానే చూస్తాను లలితని.... ప్రసవించగానే ఏదో రకంగా నీకు తెలియజేస్తాములే..." ఆ మాటలు కొంచెం ఉపశమనాన్ని కలిగించాయి పావనికి.

"అన్నయ్యా! నువ్వు అభిమాన పడనంటే ఒక్క మాట..." సందేహిస్తున్న చెల్లెల్ని చూసి–

"చెప్పమ్మా! ఏమి చెయ్యాలి?" అన్నాడు ఆప్యాయంగా.

"ఇప్పటికి నువ్వు చేసింది, చేయబోయేది చాలన్నయ్యా! ఆర్థికంగా కూడా నిన్ను ఇబ్బంది పెట్టడం నాకిష్టంలేదు. అందుకని..." అన్నగారి ముఖంలోకి చూస్తూ చెప్పలేక తల కిందకు దించుకుని చెప్పింది.

"నా మెడలో గొలుసు రెండున్నర

సవర్చుంది. అమ్మితే దాదాపు అయిదువేలు రావొచ్చు. రేపు హాస్పిటల్‌లో, ఆ తర్వాత బోలెడు ఖర్చులుంటాయి... ఒక రెండు వేలు అట్టిపెట్టి మిగిలింది వాడెయ్యాండి. ఈ లోపల ఆయన మనసేమన్నా మారుతుందేమో ప్రయత్నిస్తాను. మారితే అదృష్టమే... నా బిడ్డ నా కళ్ల ముందే ఉంటుంది. లేకుంటే ఆ డబ్బులతో ఒక మిషన్ కొని పెడితే తన పొట్ట తనే పోసుకుంటుంది. ఈ పేద తల్లి అంతకంటే ఏమి చెయ్యలేదు... దాని ఖర్మ ఎలాగుంటే అలా బతుకుతుంది''.

ఒక్కసారిగా ఆవేశం ముంచుకొచ్చి దుఃఖం వరదలా ఉప్పొంగింది పావనికి. లలిత తట్టుకోలేనట్టుగా "నా వల్ల నీకెన్ని తిప్పలొచ్చాయమ్మా..." అంటూ బావురుమంది తల్లిని చుట్టుకొని.

ఒక్క క్షణం శిలా ప్రతిమలా నిలబడిన సారథి, సరస్వతి చప్పున తెలివి తెచ్చుకొని "ఊరుకో పావనీ! లలితా నువ్వన్నా చెప్పమ్మా మీ అమ్మకి. మళ్లీ రాజేష్ వచ్చాడంటే అనుమాన పడతాడు..." అనడంతో గబగబ కళ్లు తుడుచుకుంది పావని.


"అమ్మా! వెళ్లొస్తానమ్మా... మళ్లీ ఎప్పటికి చూస్తానో..." చివరిసారిగా తల్లి రూపాన్ని మనసులో ముద్రించుకొని గోమాతను వదిలి వెళ్లలేని లేగదూడలా జాలి చూపులు చూస్తూ బరువుగా అడుగులు ముందుకు వేసింది లలిత.

"అన్నయ్యా! నేను ఈ రాత్రికే వెళ్లిపోతాను. దాన్ని చూడకుండా ఇక్కడ ఉండలేను... అంటూ ఏదో గుర్తుకు వచ్చిన దానిలా "వదినా! నీ దగ్గర ఏదన్నా సూట్‌కేస్, ఒక మాదిరి చీరెలు రెండు, రెండు మూడు లంగా, జాకెట్లు ఉన్నయ్యా?" అంటూ అడుగుతున్న పావని వంక తెల్లముఖం వేసి చూశారు ఇద్దరు విషయం అర్థంకాక.

అవన్నీ ఒక సూట్‌కేస్‌లో పెట్టి రాజేష్‌కి కనిపించకుండా నువ్వు వేరే రిక్షాలో రా... కుదిరితే మా ఇద్దరి సీట్లు వేరువేరుగా

చిట్కాలు...


ఇంట్లో ఫ్రిజ్ లేదా? నో ప్రాబ్లమ్




ఆపిల్స్ అంటే నోరు ఊరని వారు ఉండరు. కొనేటప్పుడు అరడజను లేక డజను కొంటే తక్కువ రేటుకి వస్తాయి. కాని నిల్వ చెయ్యడానికి అందరికీ ఫ్రిజ్ వుండదు గనుక ఒక దాని కొకటి తాకకుండా దూరంగా ఉంచితే వారం రోజుల వరకూ నిల్వ ఉండటమేగాక తాజాతనం తగ్గవు.

బూజుపట్టకుండా ఉండాలంటే!...

నిమ్మకాయల్ని నారింజ పండ్లను ఒకే చోట నిల్వ ఉంచరాదు. అలా అయితే బూజు పడతాయి.





లోపలి తొక్క తీయడం ఎలా?

బత్తాయికి పై పొర కాకుండా లోపల తెల్లని పొర ఉంటుంది. అది కొంచం బిగుతుగా తొనల్ని పట్టి ఉంటుంది. లూజుగా వీడిరావాలంటే ఐదు నుంచి ఏడు నిమిషాలు వేడి నీటిలో ఉంచాలి. అప్పుడు పై తొక్కతో పాటు తెల్లటి మెసోడెర్మ్ కూడా వచ్చేస్తుంది.

కె. వాణి ప్రభాకరి

ఉండేలా చూడు... బస్సు ఎక్కిన తర్వాత ఆ సూట్‌కేస్ నేను తీసుకుంటాను. ఇంటికి వెళ్లిన తర్వాత ఏమి తెలియనట్టు రంగు వేరేగా ఉంటుంది కనుక సూట్‌కేస్ మారిపోయిందని ఏడుపు ముఖం పెట్టి వాళ్లకు నమ్మకం కలిగేలా ప్రవర్తిస్తాను... భద్రంగా ఉంటుందని మెళ్లో తాడు సూట్‌కేస్‌లో పెట్టానని చెప్తాను. పట్టు చీరె ఎటూ సూట్‌కేస్‌లో ఉంటుంది కదా.... రెండు ఒక్కసారే పోయినట్లుంటాయి''.

నవ్వింది తన ఐడియా ఎలా ఉందన్నట్టు "ఏమిటి వదినా! అలా చూస్తున్నావు. బోసి మెడతో పుట్టింట్లోంచి వెళ్లకూడదనా... బస్సు ఎక్కిన తర్వాతే ఇస్తాలే అన్నయ్యాకు... అన్నట్లు పసుపుతాడుకు కొమ్ము కట్టి రెడీగా ఉంచు... దారి మధ్యలో వేసుకుంటాను. ఎంత చెడ్డా భారత స్త్రీని కదా! బోసి మెడతో ఉండలేను... దిగబోయే ముందు మళ్లీ తీస్తాను. ఎందుకంటే నా సుపుత్రుడు అఖండుడు మధ్యలో పసుపుతాడు ఎలా వచ్చిందా అని పాయింట్ తీస్తాడు..." ఏడ్వలేక నవ్వుతున్న చెల్లెలిని చూసి సారథి హృదయం బాధగా మూలిగింది.

"కడుపు తీపి ఎంతటి సాహసానికైనా వెఱవదని మరొక్కసారి నిరూపించావమ్మా" అంటూ జోహార్లర్పించాడు ఆ తల్లి మనసుకి మనసులోనే.

O

ట్రాజెడీ క్వీన్





హిందీ చలన చిత్రసీమలో విషాద పాత్రల నిర్వహణలో ప్రత్యేక వరవడితో చరిత్ర సృష్టించిన మహానటి మీనాకుమారి తన నిజ జీవితంలో కూడా అధిక భాగం విషాదాన్నే చవి చూసింది. అందంగా ఆనందంగా వున్న కాలంలో ముప్పై ఏళ్ల క్రితం ప్రత్యేకంగా తీసిన ఛాయా చిత్రమే ఇక్కడ మీరు చూస్తున్నది. ఇది ఏ పత్రికలోను ప్రచురణకాని చిత్రం. బొంబాయి నుంచి వెలువడే ప్రముఖ హిందీ సినిమా పక్షపత్రిక సంపాదకుడు నా కిచ్చినటువంటిది.

మీనాకుమారి నటిగా ఉన్నత శిఖరాలను అందుకుంది. ఒకటా రెండా... అనేక చిత్రాల్లో మర పురాని పాత్రలను నటించి ప్రేక్షక హృదయాల్లో నిలిచి పోయింది. ఆ నాటి హిందీ చిత్రాలను చూచిన ప్రేక్షకులకు ఆమె నటనాస్థాయి తెలుసు! బైజూబావ్రా, పరిణీత, బంధిష్, దిల్ అప్నా ప్రీత్‌పరాయి, ఫూల్ ఔర్ పత్థర్, సాహెబ్ బీబి ఔర్ గులామ్, పాకీజా, మేరేఅప్నె, దుశ్మన్ వంటివి ఎన్నడూ మర్చిపోలేము. మీనా మనకు మిగిల్చిన కళా కానుకలవి. మేరే అప్నెలో వృద్ధమాతగా, దుశ్మన్‌లో వదినగా ఆమె చూపిన హావభావాలు హృదయాలను కదిలించి వేశాయి.

1–8–1932 తేదీన జన్మించిన మహజబీన్ బాల్యంలోనే సినిమాల్లో నటించింది. "ఏక్ హీ బూల్" అనే చిత్రంలో నాలుగేళ్ల వయస్సులో నటించి అందరి మెప్పు పొందింది. పారితోషికంగా పాతిక రూపాయలు ముట్టాయి.

ఆ తర్వాత "బచ్చోంకిఖేల్"లో నటించింది. విజయభట్ మహజబీన్ పేరు మార్చి మీనాకుమారి అనే పేరు పెట్టాడు. "లెదర్ ఫేస్" చిత్రంలో కూడా బాలనటిగా వేసింది. 50 రూ.లు పారితోషికం లభించింది.... ప్రత్యేకించి చదువుకోలేక పోయినా ఉర్దూ, హిందీ గృహంలోనే అభ్యసించింది. సంగీతం నేర్చుకుంది.

బాల్యం తొలగి యౌవన ప్రాయంలోకి అడుగిడింది. బాల్యం నుంచి తన సంపాదన గృహ ఖర్చులకే వినియోగించ వలసి వచ్చింది. తల్లి సినిమాల్లో చిన్న పాత్రలు నటించేది. తండ్రి హార్మో... వాయించేవాడు నాటకాలకు, సినిమాలకు. తల్లికి జబ్బు చేయడం, తండ్రి–తల్లిని కనిపెట్టుకొని వుండడంతో వారిద్దరి రాబడిలేక పోయింది. తన అక్క ఖుర్షీద్ (బా) తాను చిత్రాల్లో నటించి గృహంలోని కావల్సినవన్నీ కొనుక్కునే వారు. బాల్యం ఈ విధంగా గడిచింది.

19 ఏళ్ళ వయసు వచ్చాక "మగరూర్" అనే చిత్రంలో జైరాజ్ నాయకుడుగా తాను నాయకిగ నటించింది. ఏక్ హీ భూల్‌లో జైరాజ్‌కి కూతురుగా (4 ఏళ్ళు) నటించింది.

రంజిత్ మువీటోన్ వారి చాలా పౌరాణిక చిత్రాల్లో నటించింది. హనుమాన్, పాతాళ్ విజయ్, వీరఘటోత్కచ్, గణేష్‌జన్మ, శ్రీకృష్ణ వివాహ్, మాయాబజార్, గణేష్‌మహిమ, అల్లాఉద్దీన్ వంటివి ఎన్నో!

1949 సం.లో బొంబాయి టాకీస్ వారి "తమాషా"లో నటించేటప్పుడు

మీనాకుమారి



అశోక్‌కుమార్- కమాల్ అమ్రోహిని మీనాకుమారికి పరిచయం చేశాడు. ఆ పరిచయం క్రమేప ప్రేమగా మారి 1953 సం.లో దంపతులయ్యారు. (కమాల్ అమ్రోహికి భార్యా పిల్లలున్నారు.



ద్వితీయ కళత్రంగా మీనాను స్వీకరించాడు)

శారదగా మీనా

మీనాకుమారి నటజీవితం జ్వాజ్వల్యమానంగా కొనసాగుతుండేది. ప్రముఖ సంస్థల, ప్రముఖ నాయకులతో ఎన్నో ఉత్తమ పాత్రలను నటించి ఖ్యాతి గాంచింది. **ఎల్. వి. ప్రసాద్ తొలి హిందీ** చిత్రం 'శారద'లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. మిస్ మేరీ, షరారత్, ఇల్జామ్, ఆజాద్, మద్హోష్, సనమ్, ఫుట్‌పాత్, దోబిఘాజమీన్, దానాపానీ, మీనార్, దాస్ కబీర్, చాందినీ చౌక్, నూర్‌జహాన్, యహూదీ, చిత్రలేఖ, చిరాగ్ కహాఁ రోషినీ కహాఁ, ప్యార్‌కాసాగర్, ఏక్‌హీరాస్తా, మైభీ లడ్కీ హూఁ మొదలగు చిత్రాలు ఆమెను ఉన్నత శ్రేణితారగ నిలిపేయి.


శాస్త్రీయ సంగీతాన్ని, కథక్ నాట్యాన్ని అభ్యసించింది. డ్రెస్ డిజైనర్‌గా కొన్ని చిత్రాలకు (తనవి) పని చేసింది. ఉర్దూ కవితలను రాసి 'షమా' వంటి కొన్ని పత్రికలకు పంపించేది.

2 సార్లు 'ఫిల్మ్‌ఫేర్'

ఉత్తమనటి అవార్డులు పొందింది. ఎంత కీర్తి గాంచినా, డబ్బు వస్తున్నా మానసికంగా కృంగి పోయింది. తాను నమ్మిన వ్యక్తి కమాల్ అమ్రోహి వల్ల **సుఖం కంటే దుఃఖమే అధికం కాసాగింది.** కుమిలి పోయింది. కొన్నాళ్ళు చెల్లెలు మాధురి (మెహమూద్ భార్య) ఇంట్లో తలదాచుకుంది. మనో వేదన భరించలేక మద్యంకి బాగా అలవాటు పడిపోయింది. తర్వాత అనారోగ్యంతో, బాధపడింది. ఆర్థికంగా కూడా దిగజారి పోయింది. నర్గీస్ ధనసహాయం చేసింది వైద్యం

ట్రాజెడీ క్వీన్ మీనాకుమారి

– ఆరిపాక సూరిబాబు



"ఏక్ హీ రాస్తా" తో...

కోసం. ఆరోగ్యం కొంత నయమయ్యాక మళ్లీ కొన్నిచిత్రాల్లో నటించింది. **అయితే ఏం ప్రయోజనం?** మనోవ్యాధి తినేసింది! ఎలాగో కష్టపడి 'పాకీజా'లో తన పాత్ర పూర్తి చేసుకోగల్గింది. కొన్ని లాంగ్ షాట్లలో పద్మాఖన్నాను పెట్టి (డూప్) తీయడం జరిగింది. పాకీజా చిత్రం ఘనవిజయం సాధించింది.

అనారోగ్యంతో, మనో వ్యథతో కృంగి కృషించి తే 30–3–1972ది మధ్యాహ్నం 3–20 గంటలకు అనంత వాయువుల్లో మీనాకుమారి ప్రాణంలీనమయి పోయింది. ఆ రోజు బొంబాయి స్టూడియోల్లో షూటింగులన్నీ కాన్సిల్ అయ్యాయి. ప్రముఖ నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, అభిమానులు ఆమె అంతిమ దర్శనానికి హుటాహుటిని తరలి వచ్చారు. **అశ్రునయనాలతో** శ్రద్ధాంజలి ఘటించారు.... మరణించిన తర్వాత:

ఆమె మీద సినిమా

సినిమా నటీనటులు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటారు. అది సహజమే! మీనాకుమారిని నిర్మాతలు– దర్శకులు కూడా అభిమానించేవారు. ఒక నిర్మాత మీనాకుమారిగురించి చిన్న చిత్రం తీయాలని ప్రయత్నించేడు. అది అంత బాగోదని శ్యామ్ చవలా అనే పెట్టుబడి దారుడు పూర్తి నిడివి చిత్రం తీయడానికి అన్ని ఏర్పాట్లు చేశాడు 'మీనాకుమారికి అమర్ కహాని' అనే పేరుతో తీసిన ఈ చిత్రం 1980 సం. లో విడుదలయింది. మీనాకుమారి– ప్రముఖ నటులతో నటించిన కొన్ని చిత్రాల సన్నివేశాలు జోడించి, డాలీ అనే బెంగాలి యువతితో మీనాకుమారి భూమిక ధరింప జేశారు. ఈ చిత్రానికి పాల్కె అవార్డు గ్రహీత షరాబ్ మోడి దర్శకత్వం నెరపారు. సంగీతం ఖయ్యాం సమకూర్చాడు. షెల్లీ ఫిలింస్ వారు దీన్ని తీశారు.

భారతదేశంలో సినిమా కళాకారుల జీవిత కథలు చిత్రాలుగా రావడం చాలా అరుదు. నాకు తెలిసినంత వరకు సైగల్, హంసావాద్కర్, మీనాకుమారిలవి ఇంత వరకు వెలుగు చూశాయి. వీరి జీవితాలు ముగిసినా వీరి కీర్తి చంద్రికలు మిగిలివున్నాయి!

సుమారుగా మీనాకుమారి నూరు చిత్రాల వరకు బాల్యం నుంచి మరణించిన దాకా నటించింది.

మన తెలుగు నటి సావిత్రికి **ఈమెకు** రూపం, నటన, నిజ జీవితంలో దగ్గర **పోలికలున్నాయి. వీరిద్దరూ– భార్యా** పిల్లలున్న భర్తలతో బాధలు పడి మద్యాన్ని ఆశ్రయించారు. నమ్ముకున్న వ్యక్తి జీవితాన్ని నాశనం చేస్తే చివరకు మిగిలేది బూడిదే కదా?

○

యువతా! కవితా!

ఓ రయ్యా...

బుద్ధి లేదంటావేగాని
విద్య నేర్పించావా?
అ ఆలు రాస్తానంటే
ఆవులు మేప మన్నావె!
స్కూలు కెళతానంటే
కూలి చేయ మన్నావె!
వేలి ముద్రకు వేలిచ్చారంటివి
తొలినాటి పొలము బలిగొన్నారే?
దొరను కొలిస్తే దొరికిందేమిటి?
సద్దికూడు – ఇంత గోడు!
ఈ వెతలను కని ఇచ్చావు
నా బతుకును బలి గొన్నావు
సొంతంగా బతకాలంటే
సంతకమైనా రాదే!?
ఇయ్యాలైన వయోజన విద్య నేర్పనీ!

—చంద్ర

నవ్వు – నువ్వు

నవ్వుతావా!
అయితే ఒక్క నిమిషం
ఆగు–
కల్మషపు నవ్వు
కసాయి నవ్వు
విషపు నవ్వు
వెకిలి నవ్వు
అహంకారపు నవ్వు
అవినీతి నవ్వు
నవ్వకు–
నవ్వితే
నవ్వ గలిగితే
పాపాయి నవ్వు
వధువు నవ్వు
వజ్రపు నవ్వు
వరహాపు నవ్వు
పువ్వంటి
పరిమళపు నవ్వు నవ్వు
ఇక నువ్వు నవ్వు!

—చివుకుల వాసుదేవమూర్తి

శ్రామికుడు

అతడు శ్రామికుడు,
శ్రమ జీవన సౌందర్య కాముకుడు,
కూని రాగాలతో_
గుండె వీణపై
శ్రమార్ద్ర గీతాలు పలికిస్తున్న వాడు!
మానవతా వాదాన్ని
నవ్యతా వేదంగా – స్వేదంగా
చిలికిస్తున్న వాడు!
విష సర్పాలకు
వివేకాన్ని వివరిస్తున్న వాడు!
దిక్కులు ఘోషిస్తున్న
రుధిర బుక్కలలో
స్వర దోషాలు సవరిస్తున్న వాడు!
అతడు శ్రామికుడు!
శ్రమ జీవన సౌందర్య కాముకుడు!!



పీడిత జనావళుల
నిబిడ నిశ్వాసనాలను,
నిశిత నిస్త్రింశ ధారలుగా
మలుస్తున్న వాడు!
క్రొత్త దనాన్ని కోటి గొంతుకలతో
కోరి పిలుస్తున్న వాడు!
ఓటమిని ఒప్పుకోని
ఒక నిభృత సంకల్పం కోసం
ఓర్పుతో వేచి ఉన్నవాడు!
అతడు శ్రామికుడు!
శ్రమ జీవన సౌందర్య కాముకుడు!!

—గడియారం శేషఫణిశర్మ

మర – మనిషి

కన్ను పీకి కంప్యూటర్ పెట్టుకుంటే
కన్నీరుండదు,
కలలూ వుండవు!

మనసు తీసి మస్తిష్కం బిగిస్తే
ఖేదం వుండదు,
గిలిగింతా వుండదు!

ప్రేమ విడిచి బేరీజు ప్రారంభిస్తే
నష్టం వుండదు,
నాదనేదీ వుండదు।

జనాన్ని మరచి జపం చేపడితే
జన్మం వుండదు,
సార్థకతా వుండదు!

అర్థం వదలి శబ్దాన్ని ఆశ్రయిస్తే
అవరోధం వుండదు
అనుభూతీ వుండదు!

—ముటుకూరు సుబ్బారావు

విలువలు

ఆకాశంలో మిణుకు మన్నదొక తార
అవనిలో తళుక్కున మెరిసిందొక తార
ఆ తారకు మెరుపు శాశ్వతం!
యీ తారకు మెరుగు క్షణికం!
ఆ తార జగత్తునకి వెలుగు నిస్తుంది!
యీ తార జగత్తులోని జనులకి ఆనందం
పంచుతుంది!
ఆ తారకు యీ తార పోటీ కాదు కానేరదు!
ఆ మెరుపు విలువ ముందు యీ తార
మెరుపు పనికిరాదు!
సృష్టిలో తారలు శాశ్వతం కావు
కీర్తి మాత్రం ఉండి పోతుంది! దేని
విలువ దానికే సరిపోతుంది?

—కంకటి శంకర్‌రావు

సామెతలు

మారిపోతున్నాయి!
అప్పట్లో–
'కూటి కొఱకు
కోటి విద్యలు'
మరిప్పుడో?–
'కట్నం కొఱకు...
.......'!!

—వై. రాజేష్

సీరియల్

సాగరమథనం

అడివి సూర్యకుమారి

ఇంతవరకూసాగినకథ-9 : శ్రీలంక ఉగ్రవాదులను అరికట్టడంలో తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చి స్వదేశం తిరిగి వెళ్తున్న భారత శాంతి సేనకు వీడ్కోలు నిచ్చేందుకు వచ్చిన ముగ్గురు అధికారులు హత్యచేయబడతారు. ట్రింకోమలిలో శక్తి నెలకొల్పిన సేవాగ్రామంలో జయసూర్య డాక్టరుగా చేరతాడు. రణసింఘెపారిపోవటంలో నిర్లక్ష్యం చూపిన పోలీసుల్ని, ఇన్‌స్పెక్టర్‌ను డి.జి.పి. మేఘవర్ణ కాల్చిచంపుతాడు. అనేకమంది నరికిన తలలను అగ్ని స్కంధకు అప్పగిస్తాడు. హెడ్ క్వార్టర్సుకు తీసుకువెళ్తున్న ముగ్గురు వ్యాను డ్రైవర్లను అగ్ని తప్పించాలనుకుంటాడుకాని వాళ్లను మరో వ్యక్తి ఎత్తుకుపోతాడు.

(గత సంచిక తరువాయి)

అగ్ని వారివైపు చూస్తూ నిలబడ్డాడు.

జీపులో నుండి దిగి నిలబడ్డవాళ్ళు ఓ పదినిముషాలు వెళ్ళిన వ్యాన్ గురించి ఆలోచించినట్లుంది.

ఆ తర్వాత ఏదో డిసైడ్ చేసుకొన్నట్లుగా గబగబ జీపెక్కి వెనక్కి మళ్లారు.

కాని ఆ జీపు స్ట్రెయిట్ రూట్ వదిలి పొలాల కడ్డం పడిపోసాగింది. కొండల ప్రక్కగా, చరియల వైపుగా ఉన్న పొలాల్లో గుండా జీపు వెళ్తోంది.

వారి అభిప్రాయం అర్థమైంది అగ్నికి.

అతను కాలినడకన జీపు వెళ్ళిన వైపుకే నడవసాగాడు.

జీపు వెళ్తున్న శబ్దం తప్ప, ఆగిన చప్పుడుకాని, ఎవరిదైన అలికిడిగాని విన్పించలేదు.

డ్రైవర్స్‌ని తీసి కెళ్లిన వ్యక్తి సామర్థ్యాన్ని అతి తేలిగ్గా అంచనా వేసినట్లున్నాడు ఇన్స్‌పెక్టర్. అందుకే అతనలా ముక్కుసూటిగా వెళ్లిపోతున్నాడు.

అగ్ని నడుస్తూండగా ప్రక్కగా ఉన్న పొదల్లో ఏదో కదిలినట్లైంది. ఒక క్షణం నడక ఆపి అతను తిరిగి చూశాడు అటు వైపు నడిచాడు.

అక్కడ-

చాలా వెడల్పుగా వున్నదో బురద గుంట గేదెలు స్నానాలు చేసి విశ్రాంతి తీసుకొనే చోటు అందులోకి- ఆ బురదగుంటలోకి వ్యాన్ నెట్టి వేయబడివుంది.

తమ స్విమ్మింగ్ పూల్‌ని వ్యాన్ ఆక్రమిరచుకుందన్న కోపంతో అవి దాన్ని నెట్టడానికి శతధా ప్రయత్నిస్తున్నాయి.

అగ్ని అక్కడ ఉండదలచుకోలేదు.

ఆ వ్యాన్ యజమానిని తనే ననుకొని ఇప్పుడవన్నీ సపరివారంగా పిల్లా పెద్ద వెంటపడ్డాయంటే తన పని గోవింద అందుకే అతను చప్పుడు చేయకుండా ముందుకు సాగాడు. డ్రైవర్లున్న వ్యాన్‌ని ఈ గుంటలోకి నెట్టేసి వాళ్లని తీసికెళ్ళిపోయారన్నమాట.

ఇంతలోనే ఎంతదూరం వెళ్ళుంటారూ?

అతను ఆలోచిస్తూనే గబగబ నడవసాగాడు.

కొంతదూరాని కొచ్చేసరికి కొండ సమీపానికొచ్చాడు.

అడ్డుగా కొండ నిలబడింది.

ఒక్క సెకన్.

నిలబడి ఆలోచించాడు.

వచ్చిన దారినే వెనక్కి రాసాగాడు.

పొలాల్లో నుండి చీలిన కాలిబాట గుండా వేగంగా నడవసాగాడు.

ఇన్స్‌పెక్టర్ జీపు పొలాల్లో నుండి వెళ్లి కొండను చుడుతూ పోయే హైవే ఎక్కి వేగంగా అవతల ప్రక్కకి తిరుగుతోంది. అగ్ని ఆ కాలిబాటను నడుస్తూ ఆగిపోయాడొక చోట అక్కడున్న చెట్లన్నీ చిందరవందరగా విరిగిపోయాయి. కార్పెట్‌లా వున్న గడ్డి బాగా నలిగిపోయింది. కొమ్మలన్నీ తొక్కినట్లుగా వంగిపోయాయి. గేదెలు కుమ్ములాడుకున్నాయా?

కాదు.

బలవంతులైన మగవాళ్లెవరో కొట్టుకున్నారు.

పరిశీలిస్తున్న అగ్ని ఓ కొమ్మకి గుచ్చుకుపోయిన గుడ్డ పీలిక చూశాడు

దగ్గరికి వెళ్లి అది చేతిలోకి తీసుకున్నాడు.

అది నీలంరంగు మీద చుంకీపూలు కుట్టినది.

ఆ గుడ్డ ముక్కకేసి చూసి మరోసారి



పరిసరాలు పరీక్షించాడు. ఎవరో దుర్మార్గులు ఆడపిల్లని అల్లరిచేసినట్లున్నారు.

అల్లరేనా? అన్యాయం కూడా జరిగిందా?

అతను చాలా నిశితంగా ఆ ప్రదేశాన్ని పరిశీలించాడు. పగిలిన ఆకుపచ్చని గాజుముక్కలు కనిపించాయి. సందేహం లేదు.

ఎవరో దుర్మార్గులు ఓ ఆడపిల్లని.......

అతని ఆలోచనలని అంతంచేస్తూ అక్కడి ఓ కొమ్మ 'ఎల్' షేపులో వం... వుంది.

అది గమనించి అతను కనుబొమలు ముడిచాడు. వెంటనే ఆ పరిసరాన్నంతా కలియతిరిగాడు. మరో చోట కూడా ఇలా 'ఎల్' షేపులో వంగివుందో కొమ్మ.

అతను గబగబ ఇంకా ముందుకు నడిచాడు. ఎరుపు తెలుపు రంగుల్లో పెద్దవి.

—— ప్రశ్నావళి: ——

రచయిత్రి జవాబులు

శ్రీలంకలో ప్రస్తుత రాజకీయ పరిణామాల మీద, జాతి విద్వేషాలమీద పాఠకులు అడిగే ప్రశ్నలకు రచయిత్రి శ్రీమతి అడివి సూర్యకుమారి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో జవాబులు యిస్తారు. పాఠకులు తమ ప్రశ్నలను కార్డుమీద వ్రాసి -

"సాగర మథనం ప్రశ్నావళి", ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3 అన్న చిరునామాకు పంపాలి: వ్యక్తిగత ప్రశ్నలు, చొప్పదంటు ప్రశ్నలు వద్దని మనవి.

- **ఎడిటర్**



చిన్నవి కొన్ని పూసలు అక్కడక్కడా పడి ఉన్నాయి.

ఆ పూసల దండ తెంచబడింది.

ఆ గడ్డి మీద రక్తం కూడా పడివుంది.

రక్తం బొట్లు బొట్లుగా కారిన ఆధారాలక్కడ కన్పించాయి.

రక్తం కంట బడగానే అతని కళ్ళెర్రబారాయి.

అతనిక ఏ మాత్రం జాగుచేయక ఆ దారివెంటే నడిచాడు. అతనా దారి చివరికంటా వెళ్ళే సరికి రోడ్డు వచ్చేసింది.

రోడ్డెక్కాక ఎటు వెళ్లాలో తెలీలేదు.

సిటీలోకి వెళ్లే దారిని వదిలి దానికి అపోజిట్‌గా వున్న వైపు నడకసాగించాడు.

అతనలా నడిచి అరణ్య ప్రాంతం వైపొచ్చేశాడు.

తెలిసిన దారికిలా అతనా అడవిలో నిర్భయంగా నడుస్తున్నాడు.

చీకటి పడకముందే... ఆ అడవంతా దట్టంగా చెట్లతో కప్పబడి చీకటిలా మారిపోయింది.

దూరంగా నక్కలు వెళ్తున్నాయి. పెద్ద పెద్ద పాములు చెట్ల కొమ్మల మీద నుండి జారుతూ బుసలు కొడ్తున్నాయి.

లేళ్లు కుందేళ్లు ఆ బుసలికి దూర దూరంగా.... భయంతో పరిగెడ్తున్నాయి.

అతను సరైన దారి చూసుకుంటూ ఏ జంతువు హాతాపడకుండా, అడుగుల శబ్దం పెద్దగా కానివ్వక, చేతిలో చిన్న పెన్ టార్చితో ముందుకు సాగుతున్నాడు.

ఓ గంట అతనలా నడవడమే ధ్యేయమన్నంత స్థిరంగా వేగంగా నడిచాడు.

అల్లంత దూరంలో మిణుకుమిణుకుమనే వెలుతురు కన్పించింది.

అది చూడగానే అతను మరింత వేగంగా ఉత్సాహంగా ముందుకెళ్ళాడు.

సాగర మథనం

ఆ కాంతి దగ్గరయ్యే కొద్దీ అవి కొన్ని టెంట్స్‌గా అవుపించాయతనికి.

రాక్షసుడెవరో పెద్దగా చేతులు చాచినట్లు ఊడలు దిగిన రెండు మర్రి చెట్లున్నాయక్కడ.

చెట్లక్రింద టెంట్స్ వేసి ఉన్నాయి.

షుమారుగా ఓ పాతికమంది దృఢకాయులు ఆ టెంట్స్ ముందు కన్పించారతనికి.

ఓ మర్రి చెట్టు చాటు చేసుకొని అక్కడి వాతావరణాన్ని పరిశీలించాడు అగ్ని.

ఒక జీపు, కొన్ని బుల్లెట్లు అడ్డదిడ్డంగా ఆపి ఉన్నాయి. ముగ్గురు డ్రైవర్లు చెట్టుకి కట్టివేయబడి ఉన్నారు. టెంట్స్ మధ్యలో పెద్ద నెగడు మండుతోంది. ఆ ప్రక్కగా పెద్ద కార్పెట్ ఒకటి పరిచి వుంది. దానిపై తినుబండారాలపళ్ళేలు, విస్కీగ్లాసులు, సీసాలు ఉన్నాయి.

వాళ్లు బాగా తాగారు.

తూలిపోతున్నారు.

కళ్ళు-నెగడులోంచి పైకొస్తున్న మంటల ఎర్రదనాన్ని తలదన్నుతున్నాయి.

కొందరు ఖాళీ పళ్లేలపై దరువులు వేస్తున్నారు. ఒకరిద్దరు పాటలు పాడుతున్నారు.

మరొకడు నోటి కొచ్చినట్లు పేలుతున్నాడు.

అదే కార్పెట్‌పై వారందరికీ కొద్దిదూరంలో పడుకోబెట్టబడి వుందో అమ్మాయి.

ఆమె వైపు, డ్రైవర్లవైపు చూసి ఒకడు తూలుతూ తమ లీడర్ వైపు జరిగి అతని భుజం తడుతూ-

'మనం వీళ్ళని పట్టుకోవటం వలన లాభమేంటిగురూ?' అన్నాడు.

'లాభనష్టాల విషయం మనదికాదు. పైవాళ్ళది. వీళ్లని తెమ్మన్నారు. తెచ్చాం. అంతవరకే మన డ్యూటీ. ఆ మీద వాళ్ల డ్యూటి' చెప్పాడు తాగుతూ లీడర్.

'డ్యూటీ ఏమోగాని ఈ బ్యూటీని వదిలేదెలా?' అడిగాడతను ఆమెను చూపుతూ.

గుంపులో నుండి ఒకడు ఆమెను చూస్తూ 'ఔను ఈ బ్యూటీని వదలకూడదు. మనక్కావాల్సిందే'

'ఔను కావాలి- బాగా తిన్నాం, తాగాం, మాంచి నిషామీదున్నాం. కాబట్టి ఇప్పుడు మనకేంకావాలి?' అడిగాడొకడు.

'ఖుషీకావాలి' కోరస్‌లా అన్నారంతా.

లీడర్ వారివైపు చూస్తూ 'రేయ్? ఆ పిల్లకేమైనా అయితే బాస్ మనల్ని

ఆదూర్ చిత్రానికి అవార్డు

ఆదూర్ గోపాలకృష్ణన్ చిత్రానికి వెనిస్ అవార్డు లభించింది.

వెనిస్‌లో జరిగిన 47 వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో గోపాలకృష్ణన్ దర్శకత్వం వహించిన "మథిలుకల్" చిత్రం ఉత్తమచిత్రంగా ఎంపికయింది.

అంతర్జాతీయ ఫిలింక్రిటిక్స్ అవార్డుకు ఎంపికయిన ఈ చిత్రం యునిసెఫ్ ఫిలిం బహుమతిని కూడా అందుకుంది. మహమ్మద్ బషీర్ స్వీయచరిత్ర ఈ చిత్రానికి ఆధారం.

చంపేస్తాడ్రా' అన్నాడు.

'చంపనీ, క్షణక్షణం ఇలా ఛస్తూ బతికే కంటే ఈ బ్యూటీ ననుభవించాక ఛస్తే నేం? అందులోనే సుఖం. అదే మోక్షం.

'అయినా ఇంతమందిమి ఒక్కర్తి కదురా? ఎలాగా' అడిగాడొకడు తూలుతూ లేచొచ్చి.

'ఒకరి తర్వాత ఒకరం'.

'అయితే లాస్ట్ వాడికి మిగిలేది శవమే'

'మరి ఎవరు ముందో ఎవరు చివరో ఎలారా తేలేదీ?'

తాగిన మైకంలో ఉచ్ఛనీచాలు మరిచి నోటి కొచ్చినట్లు పేల్తున్నారు.

ఇంతలో ఒకడు తమకం పట్టలేక స్పృహలేని స్థితిలో వున్న ఆమెకు దగ్గరగా జరిగాడు.

నీడలు తేలుతూ అద్దాల్లా మెరిసే చెక్కిళ్లపై చేయుంచబోయాడు.

రెండోవాడా చెయ్యిలాగేసి తన చేత్తో ఆమె చెంపలు నిమరబోయాడు.

ఈ లోపల మరికొందరు ఆమె చుట్టూ మూగారు.

మిఠాయి ఉండచుట్టూ ఈగలు చేరినట్లు ఆమె కాళ్ళ దగ్గరి నుండి తలదాకా చుట్టూ చేరి కూర్చున్నారు.

ఆమె వైపు ఆశగా, కోరికగా, చూడసాగారంతా.

ఆమె-

సౌందర్యానికి నిర్వచనంలా వుంది.

ముట్టుకుంటే మాసిపోయేలా వుంది.


ఇంత సుకుమారంగా కన్పించే ఈమెలో అంతబలం ఎక్కడిదో వాళ్లకంతుబట్టలెదు.

తమ పేరు వినబడితే-

పక్షులు నీళ్ళు తాగవు.

జంతువులు ఆహారం తినవు.

మనుషులు ఇళ్లల్లో దూరి తలుపు



కథలు

కథకుడు: మీ పత్రికలో ఉత్త పనికి మాలిన కథలు ప్రచురిస్తున్నారుకదా, నా కథ ప్రచురించలేదేం?

ఎడిటరు: కాస్త నిదానించండి, సార్. మీ కథ వంతు కూడా త్వరలోనే వస్తుంది.

లేసుకొని కాపాడమని భగవత్ ప్రార్థనలు చేస్తారు.

అలాంటి తమని-

పావుగంట సేపు నిలబెట్టిందంటే....

సామాన్యురాలు కాదు.

సున్నితంగా వున్న ఆ తనూలత యవ్వనకాంతితో వికసించిన పూదీవెలా వుంది.

బంగారు ఛాయలో మెరిసిపోతున్న ఆ శరీరంపై అక్కడక్కడ గీక్కుపోయి, చెక్కు లేచి, డొక్కుపోయి రక్తపు చారికలు కన్పిస్తున్నాయి.

"చ్చో చ్చో చ్చో."అంటూ ఒకడా రక్తాన్ని తుడవసాగాడు. ఆ నెపంతో ఆమె నుదురు తాకాడు.

మరొకడామె మోచేతులు. అరచేతులు తుడవసాగాడు

'ఈ బంగారు బొమ్మ మన ప్రాంతానిదికాదు. ఎక్కణ్ణించొచ్చిందో?' అన్నాడొకడు ఆమెను తదేకంగా చూస్తూ

'నిజమే' అన్నారు మిగతా వాళ్ళు. మెను చూస్తూ.

'ఇంకా దెబ్బలెక్కడెక్కడ తగిలాయో చూద్దామా?' అడిగాడు.

'ఔను చూద్దాం' అన్నారంతా.

వెంటనే పగలబడి బిగ్గరగా నవ్వారు.

ఆ నవ్వులకి అడవిలోని చెట్లపై గూళ్ళలో తల్లిరెక్కల చాటున హాయిగా నిద్రపోతున్న పక్షిపిల్లలు కూడా ఝడుసుకొని వెర్రికేకలు వేస్తున్నాయి.

డ్రైవర్లు ముగ్గురూ జరగబోయే ఘాతుకాన్ని చూడలేక కళ్లు గట్టిగా మూసుకున్నారు.

ఆమెపై కోపం వున్నా ఆ సమయంలో వారికామెపట్ల జాలివేసింది.

అగ్ని మెల్లిగా వారికి సమీపంలో వున్న చెట్టెక్కి వారివైపుగా వంగిన కొమ్మ మీద కిపాకుతూ వచ్చి ఆ కొమ్మపై బల్లిలా బోర్లాపడుకొన్నాడు.

ఇంతలో- ఒకడామె ఛాతిమీద పైటను తీయబోయాడు.

అంతే-

పై నుండి దభేలున ఏదో వాడిపై పడింది. వాడు వెర్రికేకతో విరుచుకొని వెనక్కి పడిపోయాడు.

మిగతా వాళ్ళు పడిందేమిటో తెలియక వాడి కేకకు బెదిరి భయంతో అయోమయంగా వెనక్కి జరిగారు.

అగ్ని లేచి వంగి ఆమె ఛాతిపై పైట సరిగ్గా వేసి నిలబడ్డాడు.

'రేయ్! వీడు మనిషేరా! అనవసరంగా భయపడ్డాం. ఎవడ్రా నువ్వ్?'

గట్టిగా అరిచాడు లీడర్ లేచి నిలబడుతూ.

మిగతావాళ్ళు తేరుకొని తమ నాయకుడికి సాయంగా తూలుతూ నిలబడ్డారు.

అగ్ని సమాధానంగా గాల్లోకి ఎగిరి

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

జి. వెంకటేశ్వరరావు, బందరు

మనిషి ఒకదాన్నో రాణించక పోతే దేన్నోనూ రాణించలేడా కె. రా. గారూ?

● అలా ఎందుకనుకోవాలి? ఋషు లేమన్నారు? గాలం వేసిన చోట చేప లేకపోతే- యింకో చోట వేయమన్నారు... మరిచి పోకండి.

న్యాయపతి రమేష్‌బాబు, హైదరాబాదు.

నిజమైన వరద బాధితులకు ప్రభుత్వ సహాయం అందించ లేదని చాలా మంది విమర్శించారు.

● సహాయం చేసేయడానిదేం- మన చుట్టమా? స్నేహితుడా, బాధితుడు- ఓటరు. రాజకీయవాదు లెప్పుడూ తమ బలం వాళ్ళేనని మరువరు తెలుసా? అందుకే- దెబ్బతిన్నవాళ్ళ జాతకాలు వెలికి తీసి ఫారాలు నింపించి అన్నీ సవ్యంగా చేయాలా? ఈ లోగా బాధితులు బాధపడిపోతే- అది వారి తప్పు.

నేటి రచనలు స్మశానం దగ్గిర నుంచి పడకగదుల వరకు ప్రాకిపోయినాయని ఒక మహనీయుని చక్కని మాట. మీ అభిప్రాయం?

● అటునుంచి యిటో యిటు నుంచి అటో జీవితం ప్రారంభం అయినట్టే- సాహిత్యం కూడా ఎక్కడో అక్కడ తొలిపలుకులు పలకాలి కద! 'విశ్వ వ్యాప్తం' అంటూంటారు పెద్దలు- యిదే కాబోలు!

మహిళా రచయిత్రులకు పనీపాటా వుండదు. పరమ చెత్త నవలలు రాస్తూ యువతరాన్ని పాడు చేస్తున్నారని ఇటీవల హైదరాబాదులో జరిగిన తెలుగు రచయితల సభలో ఒక వక్త గట్టిగా నిందించాడు...

● సంధిప్రేలాపనో, ఓవర్ డోసో కనుక్కోలేక పోయూరా అయినా- ఆడాళ్ళకి పనీపాటా వుండదన్న ఆ పెద్దమనిషిని చూడాలని వుంది-

● భార్య చెప్పుడు మాటలు విని తల్లిని దూరం చేసుకునే కొడుకుల నేమనాలి కె.రా. గారూ!

★ అసలు దొంగలు వాళ్ళే. తమ ఆశయాలు భార్యల ద్వారా వ్యక్తం చేస్తారంతే!

● బ్రతికినన్నాళ్ళు యాతన పెట్టి చచ్చిపోయాక కుమిలి కుమిలి బాధపడుతుంటారు. ఇది మానవుల సహజగుణమా?

★ కొందరి- లక్షణం అది. చని పోయాక పీడ విరగడైందని- నవ్వుకోలేరు కద.

● ఆత్మహత్య చేసుకునే వాళ్ళు పిరికివాళ్ళా?

★ కాదు చాలా ధైర్యం కలవాళ్ళు వారు. వారి చావు ఎదుటి వారికి పిరికి మందు పోస్తుంది.

కాళ్లతో అరుగుర్ని వరసగా తన్ని మరో అరుగురిపై విరుచుకుపడ్డాడు. పన్నెండు మందీ ఒకేసారి బాధతో కూడిన భయం కరమైన కేకలు వేస్తూ పడిపోయారు.

మిగతా వారిని అతనలాగే ఎదుర్కొని పడగొట్టాడు. అతని చేతులు రాక్షసుని హస్తాల్లా ఉన్నాయి.

అతని కాళ్లు ఇనుపస్తంభాల్లా వారి గుండెల్ని తాకుతున్నాయి.

అతని కాళ్లు చేతులు వారి మొహాల్ని, గుండెల్ని చెదరగొడుతున్నాయి.

అతను నేల మీద నిలబడినట్లు అక్కడి వాళ్లు చూడలేదు. స్ప్రింగులా ఎడా పెడా కాళ్లు చేతులు విసురుతూ విష్ణు చక్రంలా గిరగిరా తిరుగుతున్నాడు.

వారి దెబ్బల్ని తప్పుకుంటూ ఎదురు దెబ్బలు తీస్తున్నాడు. అక్కడ లేచిన దుమ్ము ఎవరిని ఎవరు కొడుతున్నారో తెలియనంత దట్టంగా అలముకొంది.

అతడి నోటి నుండి వస్తున్న కరాటే షౌట్స్ ఆ ప్రదేశాన్నంతా భయకంపితం చేశాయి.

ఓ అరగంటసేపు భయంకరమైన పోరాటం సాగింది. వాళ్లు గన్స్ తీశారు.

అగ్ని ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన పెన్ టార్చి సెకండ్ స్విచ్ నొక్కాడు. అందులో నుండి వచ్చిన రేసెన్ పడిన ప్రతి ఒక్కరూ హా హా కారాలు చేస్తూ ఆకుల్లా రాలిపోయారు.

ఆ భయంకర యుద్ధాన్ని చూసి చెట్లకు కట్టివేయబడ్డ డ్రైవర్స్ భయంతో వణికిపో తున్నారు.

'ఇతను మనిషా? రాక్షసుడా?' అను కుంటున్నారతని రూపాన్ని చూసి.

అతని ఉక్కు కడ్డీల్లాంటి చేతుల్ని చూస్తుంటే చలిజ్వరం వచ్చినట్లుగా వుంది వాళ్లకి.

అతను టార్చి ఆఫ్ చేసి ప్యాంట్ జేబులో పెట్టుకొని బట్టలకంటిన దుమ్ము దులుపుకుంటూ 'ఇడియట్స్' అంటూ తిట్టాడు వాళ్లని.

చెదిరి ముఖం మీద పడిన జుట్టును సరిచేసుకొని పడిపోయిన వాళ్లందరిని చూశాడు.

అక్కడి నుండి కదిలి టెంట్స్ లోప లికొచ్చాడు.

లోపల ఎవరూ లేరు. టెంట్స్ చుట్టూరా వెతికాడు.

ఏ మాత్రం అలికిడిగాని, మనిషి జాడగాని లేదు. ఉన్నవాళ్లంతా ముందే ఉన్నారు. ముందున్న వాళ్లలో డ్రైవర్స్, ఆ అమ్మాయి మినహా మిగతా వారంతా పైలోకాలకి వెళ్లిపోయారు.

అది నిర్ధారించుకొన్నాక-

అగ్ని ఆ అమ్మాయి దగ్గరికొచ్చాడు.

డ్రైవర్స్ 'ఇంక ఇతనేం చేస్తాడో ఈ పిల్లని.' పిశాచాల చేతుల్లోంచి ఓ నర రూప రాక్షసుడి చేతిలో పడింది. ఈ రోజుతో ఈమె జీవితం ఆఖరు అను కుంటూ. ఆ తర్వాత అతను చేయ బోయే రాక్షస కృత్యాన్ని చూడలేనట్లుగా గట్టిగా కళ్ళు మూసుకున్నారు. 'ఈసారి ఈమెను ఎవరు రక్షిస్తారు?' అనుకున్నారు మనసులో.

కాని... వాళ్లనుకున్నదానికి పూర్తి వ్యతిరేకంగా ఉందక్కడ.

అగ్ని తన జేబులోనుండి తెల్లని అతి చిన్న సీసా తీసి దాని మూత తెరిచి ఆమె ముక్కు దగ్గరుంచాడు. కొద్ది క్షణాల్లో ఆమె కళ్లు తెరిచేందుకు ప్రయత్నించసా గింది.

మరోసారి ఆ సీసాలోని వాయువు పీల్చేసరికి ఆమె వరుసగా మూడు తుమ్ములు తుమ్మింది.

ఆ శబ్దానికి డ్రైవర్స్ కళ్లు తెరిచి చూశారు.

అతనామెను అతి సున్నితంగా, పది లంగా లేవదీసి ఆమె మొహాన్ని గుండెలకా న్చుకొని అతి మెల్లని స్వరంతో ఆమెను పిలవసాగాడు.

ఆమె మెల్లిగా కళ్లు విప్పింది.

కళ్లు విప్పగానే కన్పించిన 'అగ్ని'కేసి 'ఇతడేనా! భ్రమపడ్తున్నానా?' అన్నట్లు చూసింది.

ఆ పరిసరాల్ని, తన వైపు ఒక్క త్రుటిలో చూసుకొంది. ఆమె చూపుల భావాన్ని గమనించిన అగ్ని.

'ప్రమాదం ఏమీ జరగలేదు. భయప డకండి' అన్నాడు.

'వాళ్లూ' ఆపిందామె.

ఆమెనలా పట్టుకొనే పక్కకి తిప్పి చూపించాడు. అగ్ని.

వాళ్లంతా చావచుట్టల్లా పడి ఉన్నారు.

ఆమె వారిని చూసిం తర్వాత నిశ్చిం తగా అతని చేతుల మధ్య ఉండిపోయింది. ఒక్క సెకన్ ఆగి అతనివైపు చూస్తూ.

'మీరా గుర్తులు కనుక్కోగలిగారన్న మాట' అంది.

'ఊహూ! అవే కాదు. మీ పిలుపు కూడా విన్పించింది' రేఖా మాత్రపు కొంటెతనం అతని కళ్లల్లో తారట్లాడింది.

'నా పిలుపా?' ఆశ్చర్యంగా చూసింది.

'ఔను, అగ్నీ! త్వరగా వచ్చెయ్, అని నా గుండెల్లో పదే పదే మీ కంఠం విన్పించింది. అందుకే ఇలా రాగలిగాను'.

ఆమె కళ్లెత్తి అతనివైపు చూసింది.

ప్రేమ, అభిమానం, గౌరవం, ఆప్యా యత, ఆ కళ్లల్లో నిండుగా తన కోసం దాచి ఉంచినట్లున్నాయి. అతని చూపులో చూపు కలపలేనట్లుగా మొహం పక్కకి తిప్పుకొంది. అగ్ని ఆమె జుట్టు సరిచేస్తూ 'ఇలా బైటికొచ్చేప్పుడు జాగ్రత్తగా రావద్దూ! మెటల్ బాల్స్ లేవా! మీ సామాగ్రి చాలా వుంటుందిగా. ఏం వేసుకురాలేదా?' అడిగాడు.

'ఊహూ! అంతదూరం ఎవరూ తెచ్చుకోరనుకున్నా, అందుకే సరైన బందోబస్తుతో రాలేదు' అందామె.

'ఆ నిర్లక్ష్యమే ఉండకూడదు. ఇప్పుడు చూడు. నేను రావటం ఒక్క క్షణం ఆలస్యం అయితే ఎంత ఘోరం జరిగి పోయేదో ఊహించుకో'.

ఆమె కళ్ల ముందు పిశాచాల్లాంటి

సాగరమథనం

పాతికమందీ మెదిలారు. క్షణకాలం ఆమె ఒళ్లు జలదరించింది భయంతో.

ఆ భయాన్ని గుర్తించి అగ్ని ఆమెను గుండెలకి హత్తుకున్నాడు.

ఒక నిముషం తర్వాత ఆమె మొహం ఎత్తి అతనివైపు చూస్తూ 'ఇది... ఇది నిజమేనా! నేను కలగనటం లేదుగా... నేను.... నేను...నిజంగా మీదగ్గరే ఉన్నానా?' అంది. అపనమ్మకంగా అతని వైపు చూస్తూ.

అగ్ని కించిత్ ఆశ్చర్యపోయాడు ఆమె లాంటి వ్యక్తి అలా మాట్లాడటం చూసి.

ఆమెను మరింతగా తనకేసి అదుము కొంటూ. ఆమె శరీరాన్నంతా తన చేతుల మధ్య ఇముడ్చుకుంటూ-

'ఇంతగా భయపడ్డావా! ఈ మాత్రా నికే ఇలా అయితే ఎలా! ఊ. నువ్వు నా దగ్గరే ఉన్నావ్. నా దగ్గరే ఉన్నావ్. తెలుస్తోంది కదూ నీకు' అంటూ ఆమె తల, వీపు ప్రేమగా నిమురుతూ ఆమె భయాన్ని పోగొట్టసాగాడతడు.

ఆమెకి చాలా రిలీఫ్‌గా అన్పించింది.

ఎప్పుడో రేర్‌గా ఆమెలో కన్పించే ఈ బేలతనం అతణ్ణి ముగ్ధుణ్ణి చేస్తుంది. పసిబిడ్డలా కన్పిస్తుందతని కాక్షణంలో.

కొద్ది నిముషాలలాగే ఉండిపోయిం దామె.

మెల్లిగా తేరుకొని అతని చేతులు తొ గించుకొంటూ లేవబోయింది. 'ఉండు బాగా గిరుకుపోయింది శరీరం మందురా యనీ' అన్నాడతడు.

'ఊహూ! ఇప్పుడు కాదు. ఇంటికి వెళ్లాక' అంటూనే లేస్తూ ప్రక్కకి చూసి 'ఏరి వీళ్లూ?' అంది. అప్పటికే డ్రైవర్స్ ముగ్గురూ కట్లు తెంచుకొని మెల్లిగా జారు కొన్నారు.

'మీరు త్వరగా వాళ్లని వెంబడించండి' అందామె.

'మీరు జాగ్రత్తగా వెళ్లగలరుగా' అడి గాడామెను చూస్తూ అగ్ని.

'నేను వెళ్లగలనుగాని ముందు మీరా డ్రైవర్లను పట్టుకోవాలి'

అగ్ని అక్కడే ఆపి వున్న బుల్లెట్ నొకదాన్ని ఎక్కివారిని వెతుకుతూ వెళ్లిపో యాడు.

ఆమె అక్కడ పడిపోయిన పాతిక మంది జేబులు వెతికింది.

కొన్ని కాయితాలు, పర్సులు, డైరీలు, తాళంచేతులు దొరికాయి.

తర్వాత టెంట్స్‌లో వెతికింది.

రెండు బ్రీఫ్ కేసులు కన్పించాయి.


దొరికిన తాళం చేతులతో వాటిని తీయటానికి ప్రయత్నించింది.

చివరికో తాళం చెవితో ఊడిందో బ్రీఫ్‌కేసు దాన్నిండా డబ్బే.

దాన్ని మూసి బ్రీఫ్‌కేసులు, కాయి తాలు, డైరీలు, పర్సులు అన్ని తీసుకొని అక్కడే వున్న జీప్ ఎక్కి బైలుదేరింది.

ఆమె జీప్ స్టార్ట్ చేసుకొని దగ్గర దోవన రోడ్డెక్కి సిటీవైపు దూసుకుపోసా గింది.

(ఇంకా వుంది)



హలో డాక్టర్! నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

ఎన్. ఆర్. అనంతపురం.

వయసు 41 సంవత్సరములు. వివాహమై 15 సంవత్సరము లైనది. ఆరు నెలల నుండి నాలో మార్పు వచ్చింది. ఆరు నెలల క్రితం వరకు సెక్సు నవలలు చదివినా అంగసౌష్టవం గల స్త్రీని చూచినా అంగం స్తంభించేది. ఒక్కొక్కసారి యిద్దరు స్త్రీలను చేరిన రోజులున్నాయి. ఇప్పుడు స్త్రీతో రమించాలంటే శీఘ్ర స్ఖలనం అవుతున్నది. ఎవరైనా మందు పెట్టారా?

బ్లూ ఫిల్మ్ చూసాను. మీరు పరిష్కారం చూపకపోతే ఆత్మహత్య తప్ప శరణ్యం లేదు. నా బతుకు యింతేనా? మునుపటి శక్తి నాకు వస్తుందా? నేను సెక్స్ లైఫ్‌కు పనికిరానా?

ఆఫీస్ డ్యూటీ సరిగ్గా చేయలేకుండా వున్నాను.

జవాబు:– పురుషులలో నలభై సంవత్సరాలు దాటాక శారీరకంగా మానసికంగా కొన్ని మార్పులు వస్తాయి.

చూపు తగ్గి చత్వారం వస్తుంది. జుట్టు నెరుస్తుంది. యవ్వనపు పొంగు తగ్గి శరీర పటుత్వం క్షీణించటం మొదలవుతుంది. పరుగెదుతుంటే ఆదివరకటి కంటే త్వరగా అలుపు వస్తుంది. మెట్లెక్కుతూ మాట్లాడుతున్నా అలుపు వస్తుంది. కాంక్షవున్నా వెంటనే కార్యోన్ముఖుడు కాలేక తన శక్తి మీద తనకే నమ్మకం పోతుంది.

శారీరకంగా కలిగే యీ మార్పులను అర్థం చేసుకోలేక అనవసరంగా భయపడుతూ తన కేదో జబ్బు వచ్చిందనో లేక ఎవరో మందు పెట్టారనో, చేతబడి చేసారనో అనుకుని మరింతగా బాధపడుతారు.

మానసిక న్యూనతా భావం వలన రతి క్రీడలో వెనుకటి సామర్థ్యం తగ్గుతుంది. సామర్థ్యం తగ్గినందు వలన భయం మరింతగా పెరుగుతుంది.

మానసికంగా శారీరకంగా యీ మార్పులు రావటం సహజమనీ అందుకు పురుష హార్మోను ఉత్పత్తి తగ్గటం కారణమనీ అర్థం చేసుకుంటే క్రమంగా మామూలు స్థితికి వచ్చే అవకాశం వుంది. ఎక్కువ మంది కొద్ది కాలం తర్వాత శరీరంలో వచ్చిన మార్పుల కనుగుణంగా సరిపెట్టు కుంటారు! కొద్ది మందిలో ఆందోళన పెరిగి మానసికంగా వొత్తిడికి లోనవుతారు! మీరు డ్యూరావిన్ గొట్టాం రోజు కొకటి రాత్రి భోజనానంతరం వాడండి నెల రోజుల పాటు. ఆ తర్వాత మేనిక్స్ రోజూ రాత్రి భోజనానంతరం అయిదు గొట్టాలు వాడండి ఆరు నెలల పాటు.

తప్పక మీరు మామూలు స్థితికి వస్తారు. నిద్రలేమి ఆందోళన తగ్గకపోతే ఎభోట్రిప్ బిళ్ళ రాత్రి పడుకోబోయే ముందు రెండు నెలలపాటు వాడండి!

స్త్రీలలో ఋతుస్రావం ఆగిపోయే సమయంలో వచ్చేటటువంటి మార్పులే పురుషులలో నడి వయసు సమయంలో కలుగుతాయని గమనించండి! విషయం అర్థం చేసుకున్నందు వలన మీ సమస్య పరిష్కారం అవుతుంది.

శ్రీవల్లి, గుంటూరు.

రచయితల బాధ్యత ఏమిటో చెబుతారా? రచనల ప్రయోజనం గురించి రాయండి.

పుష్కిన్ మొదలు గోర్కీ వరకు రష్యన్ రచయితలు తమ సమాజంలోని ఆర్థిక అసమానతలనూ వ్యవస్థలనూ, దుర్భర దారిద్రాన్ని, అవినీతినీ, అధర్మాన్ని తమ రచనలలో ఎత్తి చూపారు సంస్కారవంతుల హృదయాలలో మారుమోగుతున్న సంఘర్షణలనూ, కార్య శూరుల కళ్ళలో మెరుస్తున్న నూత్న వ్యవస్థా కాంక్షనూ రచనలలో చూపి జాతిని ఉత్తేజ పరుచగలిగారు.


“తనకోసం ఏడ్వడం దుఃఖం, లోకం కోసం ఏడ్వడం కవిత్వం, ఉభయుల కోసం ఏడ్వడం ధర్మం”– అన్నది ప్రసిద్ధి పొందిన వాక్యం.

క్రౌంచమిధున విషయక శోకమే వాల్మీకి నోట శ్లోకంగా మారి ఆదికావ్యమైంది.

ఇబ్సన్ సమకాలీన సమాజ సమస్యలను అప్రియ స్థితిగతులను చిత్రించి ప్రజలకు అంతర్లీనంగా తన సందేశం యిచ్చాడు– తన నాటకాలలో.

మృచ్ఛకటికం నాటకం అప్పటి కాలంలోని లోటుపాట్లను ఎత్తి చూపి ప్రజలకెంతో మేలు చూపింది.

దాదాపు నూరు సంవత్సరాలనాడు రాసిన కన్యాశుల్కం సమాజం మీద చూపిన ప్రభావం అల్పమేమీకాదు. ○



భయం దాని పర్యవసానం



విజ్ఞానవేత్తలు మెదడులో రసాయనక మార్పులు చెందడానికి ఒకే ఒక్క క్షణంలో జరిగిన భయానక సంఘటన చాలని తాము ఇటీవల కనుగొన్న ప్రయోగ ఫలితాలని ఆధారం చేసుకొని ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ మార్పు ప్రభావం ఆ వ్యక్తి మెదడులోని అడ్రనిలిన్ కంపనాలపై సంఘర్షణ ఎదుర్కొన్న చాలా రోజుల తరువాత వరకూ వుంటుంది.

కాబట్టి ఒకసారి సంఘర్షణకి లోనైన వ్యక్తి తరువాత ఏ కొద్దిపాటి ఒత్తిడికైనా అమితంగా కదిలిపోతూంటాడు. యుద్ధంలోని సిపాయిల, నేరానికి బలైన వ్యక్తుల మానసిక రుగ్మతలను కనుగొనడానికి శాస్త్రవేత్తల పరిశోధనలు బాగా వుపకరిస్తాయి.

భయానక సంఘర్షణని ఎదుర్కొన్న వ్యక్తికి ఆ నిమిషంలో అదుపు తప్పిన జీవితం నిరాశాజనకంగా, భయంకరంగా కనిపిస్తుంది. ప్రాణాధికంగా ప్రేమించిన వ్యక్తి మరణం కానీ, ఆర్థిక ఇబ్బందులు కానీ వాస్తవానికి బాధాకరమైనటు వంటివైనప్పటికీ అవి శారీరకంగా ఎక్కువ మార్పులు తేలేవు. కానీ భయానకమైన సంఘర్షణకి గురైన వ్యక్తి శరీరంలో అనేక మార్పులు సంభవిస్తాయి.

సంఘర్షణ ప్రభావం

ఒక పోరాటంలో ఏర్పడ్డ భీతి కానీండి. బాల్యంలో అనుభవించిన చేదు అనుభవాల జ్ఞాపకాలు కానీండి లేదా ఒక ప్రమాదంలో చిక్కుకున్న ఒత్తిడిల ఫలితంగా అదే విధమైన శారీరక ప్రభావానికి గురవుతారు.

సంఘర్షణ ఎంత అధికమయితే భావి జీవితంలో ఎదుర్కొనే ఒత్తిడి కూడా అంతే అధికంగా వుంటుంది. అయితే ఒకే విధమైన సంఘర్షణ ప్రభావం ఇద్దరి వ్యక్తులపై ఒకే విధంగా వుండదు. ఒకరిపై దీని ప్రభావం ఎక్కువగా లేకపోవచ్చు. వేరొకరిపై దీని ప్రభావం అధికంగా వుండి పర్యవసానం విషమంగా వుండొచ్చు. సంఘర్షణకి గురైన తరువాత దాని యొక్క లక్షణాలు ఒక్కోసారి 40 ఏళ్ల తరువాత కూడా కనిపించవచ్చు. ఈ లక్షణాలు ఒక్కోసారి స్వాభావికంగా సమసిపోవచ్చు లేదా వైద్యం అవసరం రావచ్చు.

మెదడులో మార్పులు

మెదడులో మార్పులు మూడు విధాలుగా జరుగుతాయి.

అత్యవసర పరిస్థితిలో శరీరాన్ని చైతన్యవంతం చేయడానికై మెదడులో వుద్భవించే ద్రవాలను క్రమబద్ధం చేసే అవయవం లోకస్ సెర్యులస్. ఘర్షణలో ఈ లోకస్ సెర్యులస్‌లో ఎక్కువ మార్పు జరుగుతుంది. ఈ అవయవం అతి చురుకై అదురు పుట్టకుండా వుండేటటు వంటి స్థితిలో మెదడులో రసాయనాలను ఎక్కువగా స్రవిస్తుంది.

కార్టికాట్రోపిన్ అనే హోర్మోను అత్యవసర పరిస్థితి నెదుర్కోవడానికై ఎక్కువ



స్రవిస్తుంది. ఇది సరిగా పనిచేయకపోతే ఈ ద్రవం అమితంగా స్రవించి అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే శక్తిని శరీరానికి కలుగజేయదు. అదే జరగకూడనిది.

మెదడులోని ఓపిఆయిడ్ వ్యవస్థ బాధాకరమైన అనుభూతులను తగ్గిస్తుంది. సంఘర్షణకి లోనైనప్పుడు యిది కూడా ఎక్కువ చురుకుగా పని చేస్తుంది. దీని



ఫలితంగా భావ శూన్యత ఏర్పడి సున్నితమైన అనుభూతులను అనుభవించే శక్తిని కోల్పోతారు.

ఉపశమనం

ఈ పరిశోధనల మూలంగ సంఘర్షణకి గురై బాధపడుతున్న వ్యక్తులకు కొంత ఉపశమనం కలిగించవచ్చని పరిశోధకులు ఆశిస్తున్నారు.

ఉపశమనానికి కొన్ని మందులు వున్నప్పటికీ వాటి వుపయోగం చెప్పుకోతగినంతగా లేదు.

పరిశోధకులు రెండు ఎలుకలకు ఒకే విధమైన విద్యుత్ ఘాతాన్ని యిస్తే మొదటి ఎలుక బాధకి ఓర్చుకొని విద్యుత్ పంపించే సాధనాన్ని నెట్టివేసింది వేరొక ఎలుక విద్యుత్ సాధనాన్ని నెట్టివేయలేక నిస్సహాయంగా బాధకి కొట్టుకుంది. రెండవ ఎలుక మెదడులో రసాయన మార్పులను చూపిస్తాయి. మనుష్యుల విషయంలోనైనా ఇదే జరుగుతుంది.

- ప్రమీల

అసలు-వడ్డీ - ఐతా చంద్రయ్య

"పోస్ట్‌మేనింకా రాడేమిటో ...!" పావనమూర్తి గొణుగుడు విని గమ్మత్తుగా నవ్వింది సత్యవతమ్మ- కాఫీ గ్లాసు తీసుకెళ్తూ.

"ఎందుకండీ... పేపర్ కుర్రాడు గానీ, పోస్ట్‌మెన్‌గానీ రావడం కాసింత ఆలస్యమైనా కొంపలంటుకు పోతున్నంత ఇదైపోతారు? చిన్నగా మందలించింది- నవ్వాపుకుంటూ.

"అది కాదు సత్యం... టైమిప్పుడు పావు తక్కువ పదైంది. తొమ్మిదిన్నరకే రావాల్సిన పోస్టుమెన్ ఈ రోజు ఇంకా రాలేదంటే..." సంజాయిషీ ఇవ్వబోయాడు భార్యకు.

"దానికెన్నో కారణాలుంటాయి. ఉత్తరాలెక్కువగా ఉండొచ్చు... ఈ రోజు టపా ఆలస్యంగా రావచ్చు... అంతెందుకూ, మీకుత్తరాలే రాక పోవచ్చు!"

"ఔననుకో... కాని..." ఇంకేమనాలో తోచలేదు. చదివిన పేపర్లో దూరిపోయింది తలకాయ.

సర్వీసులో ఉండగా సవాలక్ష మిరాకిల్స్ చేసి అందరితో అసాధ్యుడనిపించుకున్న పావనమూర్తి- రిటైర్మెంట్‌నాడు కుంగిపోయిన మాట వాస్తవమే. ఐనా... అదే రోజు అతనితోపాటు మరో ముగ్గురు కోవర్కర్సు రిటైరవడం- మండే గుండెకు వెన్నపూస రాసినట్లైంది.

నలుగురు స్నేహితులు వేర్వేరు ఊళ్లలో సెటిలయారు. ఒకరికొకరు ఉత్తరాలు విరివిగా రాసుకుంటున్నారు. ఒకరింట్లో మంచిగాని, చెడుగాని ఏది జరిగినా మిగతా ముగ్గురికి తెలిసి తీరాల్సిందే-ఉత్తరాల ద్వారా ఈ రోజు సినిమా చూస్తే తెల్లవారి ఆ సినిమా సన్నివేశాలు వివరిస్తూ ఉత్తరాలు వెళ్లవలసిందే.

"తపాలా శాఖకు మీరెన్ని జన్మల నుండి ఋణపడున్నారో... ఈ జన్మలో తీర్చుకుంటున్నా"రంది ఓ రోజు సత్యవతమ్మ.

"పోస్ట్...!"

కేక విని తల పైకి లేచింది- పోయిన ప్రాణం లేచొచ్చినట్టుగా. పోస్టుమెన్ అందించిన ఇన్‌లాండ్ లెటర్ చదువుతూంటే అతని మొహం పంచరంగుల చిత్రమైంది.

"నో... నో నో... వీల్లేదు...!" గొంతు చించుకు వచ్చింది కేక.

ఇదాయనకు మామూలే కాబట్టి కుటుంబ సభ్యుల నుండి రావాల్సిన రెస్పాన్సు రాలేదు.

"లేదు... కాదు... అలా జరగడానికి వీల్లేదు..." పావనమూర్తి గుండెల్లో గుండు సూదులు గుచ్చుకుంటున్నాయి. నరాల్లోంచి వణుకు ముంచు కొస్తూంది.

"ఏమైందండీ..." ఎందుకైనా మంచిదని వంటింట్లోంచి పరుగెత్తుకొచ్చింది సత్యవతమ్మ. భర్త చేతిలో వున్న ఉత్తరం లాక్కుని చదివింది.

"హమ్మో..హమ్మో... అయ్యయ్యో.. ఎంత పనైందీ... నేనేంజెయ్యాల్రో భగవంతుడా!" గుండెలు బాదుకుంది. అప్పుడే దొంగలు దోచేసినట్లు- వణికిపోతుంది.

"అబ్బా... ఏమిటత్తయ్యా మీరు గూడానూ... అసలేముందా ఉత్తరంలో..' జడ అల్లుకుంటూ భూజాత వచ్చేసింది హడావుడిగా.

వరదలొచ్చి కొంపాగోడూ కొట్టుకుపోయిన నిరాశ్రయుల్లా ఇదై పోతున్న అత్తామామల్ని చూస్తే నిజంగా చిరాకేసిందావిడకు.

"ఇంకేం కావాలమ్మా... ఇది చదువ్వూ..." కోడలికి ఉత్తర మందించి నేల మీద చతికిల పడిపోయింది.

గబగబా ఉత్తరం చదివేసి

"ఆఁ... ఇది నిజమా..!" షాక్ తింది భూజాత ఉత్తరాన్నటూ ఇటూ తిరగేసి-

"ఔను... ఇదక్కడి నుండే వచ్చింది అయ్యయ్యో... ఎంత పనై పోయిందండీ..." ఆందోళనా అయోమయం నిండుకున్నాయి భూజాత అదుర్దాలో. పంబూసిన మందారంలాగున్న మొహం ఉదయపు కలువలాగైంది. సగం అల్లిన జడ తాచుపాములా వేలాడుతోంది వీపు మీద

ఆఫీసు ఫైల్సు ఇంట్లో చూస్తున్నప్పుడు రఘురాంకు సాధారణంగా బయటి ప్రపంచం కనిపించదు- వినిపించదు. కర్ణాకర్ణిగా ఏదో వినిపించి- తల పక్కకు తిరిగింది. భార్య భూజాత అందించిన ఉత్తరం ఫ్రం అడ్రసు, టూ అడ్రసు చదివి -

"విశేషమేమిటోయ్!" అంటూ భూజాత బుగ్గ మీద చిటికెయ్యబోయి మానుకున్నాడు తల్లిదండ్రుల ఉనికి కనిపెట్టి.

"అబ్బా.... రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయిస్తూ కూచున్న నీరో చక్రవర్తిలా... అదేమిటండీ.... ఓ పక్క కొంపలంటుకు పోతుంటే...."

"అబ్బబ్బా... ఏమిటీ వెధవ గోల?అసలు సంగతేమిటో చెప్పకుండా

గొంగ్రుగప్పలా అరుస్తుంటే నేనేం చెయ్యాలి?- అసలే ఆఫీసు ఫైల్సు పెండింగని నేనేడుస్తుంటే...." అందామనుకున్నాడు. కాని భూజాత వాలకానికి భయమేసింది.

సంగతేమిటని ప్రశ్నించాడు కళ్ళతో నే.

"ఆ ఉత్తరం చదవ మన్నానా..." ఆజ్ఞాపించింది ఇంచుమించు.

"ఏమిటో... ఉత్తర విషయాలు..." గొణుక్కుంటూ ఉత్తరం విప్పాడు.

"పితృ సమానులు శ్రీ పావనమూర్తి బాబాయి గార్కి నమస్కరించి వ్రాయునది.

నా రూమ్మేటు- అంటే మీ కూతురు నళిని నిన్న సాయంత్రం బాత్రూంలో పడిపోయింది. వెంటనే డాక్టర్ వద్దకు తీసికెళ్ళాం. ఆవిడకు నెలతప్పి మూన్నెళ్ళిందని తేల్చేశారు డాక్టర్ గారు. పెళ్ళి కాకముందే తల్లి కావడం బావుండదని... అబార్షన్ చేయించుకొమ్మని మా హాస్టల్ మేట్సుమంతా చెప్పాం. నళిని ససేమిరా వినలేదు. ఇప్పుడు దాని ఆరోగ్యం బాగానే ఉంది.

ఇట్లు
మీ కూతురు సమానురాలు
సుగుణ"

రఘురాం నరాల నెవరో ముక్కలు ముక్కలు చేసి కుప్పలు వేసినట్టనిపించింది. కాస్సేపతని మెదడు పంజెయ్యలేదు. కళ్ళ చివర ఎర్ర జీర నాట్యమాడింది. కోపం, ఆవేశం, ఆరాటం అన్నీ ఒకేసారి ఆవహించి కుర్చీలోంచి లేపేసాయి.

విషాదం వీణానాదం చేసింది. ఇల్లంతా మౌనం రాజ్యమేలింది కాస్సేపు. అందరి హృదయాల్లో ఆవేదన... బజార్లో మొహమెత్తుకు . తిరగ్గలమా? ఎంత పంజేసింది? కుటుంబ!



గౌరవం మట్టిలో కలిపేసింది...

"ఇప్పుడేం చేద్దాం నాన్నా?" రఘురాం చేతులు నెత్తికంటుకు పోతున్నాయి- తండ్రి ముందు కుర్చీలో.


"ఛీఛీ... నా కడుపున చెడబుట్టిందిరా!" మెదడులో కలియదిరిగిన బాధ పావనమూర్తి కళ్ళల్లో కరిగి బిందు రూపం దాల్చింది.

"అదృరే నాన్నా! ఇప్పుడేం చేద్దాం!అదాలో చించండి.

★ ★ ★ ★

"నాన్నకెలా గుందమ్మా?...

గడపలోనే ఎదురైన తల్లినడిగింది నళిని కంగారుగా. నాన్నకు సీరియస్‌గా వుందని వున్నపళంగా వెంట బెట్టుకొచ్చాడు రఘురాం.



సత్యవతమ్మ కళ్ళు శ్రావణ మేఘాలైనాయి. గొంతు పెగల్లేదు. నళినికి భయమేసింది.

"చెప్పమ్మా!... నాన్నకెలాగుందీ?ఎక్కడా నాన్న...." ఆందోళన, దిగులు ప్రతిధ్వనించింది గొంతులో.

"ముందీ ఉత్తరం చదివి ఇందులోని విషయం, నిజమో, అబద్ధమో చెప్పు." వసారాలో కొచ్చిన పావనమూర్తి కళ్ళల్లో నిప్పులు నిగనిగలాడుతున్నాయి.

"సీరియస్ అంటే ఈ సీరియసా?" అనుకుని విభ్రాంతిగా ఉత్తరం విప్పింది. చదివిన ఉత్తరాన్ని పక్కన పడేసి

అసలు-వడ్డీ

లోపలి కెళ్ళబోయింది.

"మాట్లాడవేం...?" తండ్రి గర్జన గుండెల్ని గుబగుబలాడించింది.

"నిజమే...." అంటూ విసురుగా వెనుదిర్గిగింది వసారాలోకి.

"ఓసి దౌర్భాగ్యురాలా! పెద్ద చదువులు చదివిస్తే మంచి మొగుడు దొరుకుతాడనుకుంటే...."

పావనమూర్తి చేతులు కూతురు చెంపల మీద ఛెళ్ళు ఛెళ్ళు మన్నాయి. అతని కళ్ళల్లోంచి మిరుగులు దుంకుతున్నాయి. సత్యవతమ్మ వచ్చి ఆపే దాకా ఆగలేదు. కోపం, రోషంతో రొప్పుతున్నాడాయన.

ఇంతవరకు తండ్రి కోపానికెప్పుడూ గురికాని నళిని చెంపలు కందిపోయి మంకెన పూలైనాయి. విషణ్ణ వదనయై కన్నీటిని పమిటతో తుడుచుకుంది. ఎదపొదలోని భావతరంగాల నెటు తరలించాలో తోచక అలాగే నిలబడిపోయింది- దోషిలా.

చంద్రకాంతమణుల్లా మెరిసే వదిన కళ్ళల్లో ఏహ్య భావం.. తనంటే పడి చచ్చే అన్నయ్య చూపుల్లో భయంకరమైన అసహ్యం.

'పెళ్ళి కాకుండా తల్లి కాబోతున్నావంటే... మన పరువూ మర్యాదలే గంగలో విసిరేద్దా మనుకున్నావ్? మా తలలు నరికే సావు గదే...."

గోడ కొరిగి, కొంగు నోటి కడ్డం పెట్టుకుని గోడు గోడు మంటున్న తల్లి వాలకం కలవరం రేకెత్తించింది.

గుండెల్లో పురుడు పోసుకున్న పెనుకేక పెదవుల చాటున భయంకరంగా అణిచి వేయబడింది.

కొన్ని క్షణాలు మౌనం రాజ్యమేలింది.

ఒక్కగానొక్క చెల్లి... రక్తం పంచుకు పుట్టిన చెల్లి మీద ఇంత అసహ్యమా?- రఘురాం అంతరంగం ఎదురు తిరిగింది.

వదినా వదినా అని ఆప్యాయంగా పిలుస్తూ, తన కొడుకు నెత్తుకుని లాలించి, అలరించే మరదలి మీదెందుకింత ఏహ్య భావం? – భూజాత కోపం కరిగి వాత్సల్యంగా మారింది.

పది నెలలు మోసి... కని, చిన్నప్పట్నుంచి అల్లారు ముద్దుగా పెంచిన కూతుర్ని అంతలేసి మాటలనాలా?– సత్యవతమ్మకు తప్పు చేసినట్టనిపిస్తోంది.

గుండల మీద ఆడుకున్న కన్నకూతురు అంతరంగమేమిటో తెలుసుకోలేక రాక్షసంగా దండించడం మానవత్వమేనా?- పావనమూర్తి పంచ ప్రాణాలు చేతిలో కొచ్చాయి.

"ఇంతకీ.... అతనెవరమ్మా..?' అడిగాడు రఘురాం- సాధ్యమైనంత అనునయంగా.

"అన్నయ్యా..." రఘురాం గుండెల మీద వాలింది నళిని.

"చెప్పమ్మా... అతనెవరు? ఏ ఊరు? ఏం చేస్తుంటాడు?" అడిగాడు తిరిగి.

"వాడిదే కులం, ఏ గోత్రం...." నీళ్ళూరిన కళ్ళు తుడుచుకున్నాడు పావనమూర్తి – గాంభీర్యం తగ్గకుండా.

"అతని తలిదండ్రులతో మాట్లాడి పెళ్ళి జరిపిస్తాం.... చెప్పు తల్లీ!" తల్లి హృదయ వేదన.

"అయిందేదో అయింది... చెప్పు నళినీ...." బతిమాలింది భూజాత.

నాలుగు జతల కళ్ళు తన మీదనే దృష్టి కేంద్రీకరించడం అదోలా గన్పించింది- నళినికి.

"అతనూ... అతను...." భయంగా చూచింది తండ్రిని.

"చెప్పు తల్లీ....."

పావనమూర్తి మనసు మెత్తబడుతుందని తెలిసిపోతోంది.

"అతడు మా క్లాసుమేట్... ఆనంద్ కుమార్."

"అంటే... మా తమ్ముడా? భూజాత నోరు పూర్తిగ తెరుచుకుంది.

"అంటే...నా బామ్మర్దా?"

"ఔను..." నళిని బుగ్గల్లో నును సిగ్గులు.

భూజాత ముఖ పద్మం వికసించింది. రఘురాంలో ఆనంద కెరట మెగిసి పడింది. సత్యవతమ్మకు చీకట్లో నెలపొడుపులా గన్పించింది.

"కనీసం ఇల్లూ ముంగిలిలేని సీతాపతి కొడుక్కు నా కూతుర్ను కట్టబెట్టాలా?" పావనమూర్తి కంఠం ఖంగుమంది.

రఘురాం కాశ్చర్య మేసింది. భూజాతకు రోషం పొడుచుకొచ్చింది.

"మా వారికి ఇల్లు లేకపోవడ మేమిటీ? వారుంటున్నది సొంత ఇంట్లోనే...?"

అదెప్పుడో తాకట్టు కెళ్ళిందమ్మా!ఇప్పటి కది వడ్డీతో కలిసి తడిసి మోపెడయ్యుంటుంది. దాన్ని తెగ అమ్మినా ఋణభారం తీరదు" అందా మనుకున్న పావనమూర్తి నేదో శక్తి నొక్కేసింది.

* * * * *

"ఏమండీ, మనమ్మాయిని ఆనంద్ కుమార్ స్వీకరిస్తా డంటారా? వాళ్ళమ్మా నాన్న లొప్పుకుంటారా?.. నా తల్లి బతుకేమైపోతుందో ఏమో..."

సత్యవతమ్మ బేజారై పోతోంది. ఆవిడ బాధ పక్క సీట్లో కూచున్న భర్తకు తప్ప ఇంకెవ్వరికీ వినబడలేదు- ముందు సీట్లో కూర్చున్న భూజాత, రఘురాంలకు గూడాను.

బస్సు వేగంగా పరుగులు తీస్తోంది ఇవేవీ పట్టించుకోకుండా.

నళినిని ఇంట్లో ఉంచేసి బయల్దేరారు నలుగురు - విషయ మేమిటో తెల్సుకు రావాలని.

అమాయకుడనుకున్న ఆనంద్‌కుమార్ అంతటివాడా?

అందంగా, సీతాకోక చిలకలా గంతు లేసే నళిని మా తమ్ముణ్ణి బుట్టలో వేసు కునేదాకా వచ్చిందా?

అదంతా ప్రేమ మహత్తే నా...? నో...నో ఐతే కావచ్చు.

కాని... పెళ్ళికిముందే శారీరక సంబంధాలకు దారి తీస్తే దాన్నేమనాలి?

తానూ, రఘురాం అలానే చేశారా? కాదే... నిజమైన ప్రేమికు లెవ్వరూ అలా సాహసించరు.

రఘురాం, తనూ ప్రేమించుకున్నామని, పెళ్ళి చెయ్యాలని తలిదండ్రుల నడిగారు.. ఒప్పుకోకపోతే... మెప్పించి సాధించారు- కట్నం ప్రసక్తి లేకుండా.

పెళ్ళైంతర్వాతేగదా శారీరకంగా ఒకటైందీ...

ఇంతకీ తమ్ముడేమంటాడో వెధవ!

అమ్మా నాన్న లేమంటారో...

అత్త మీది కోపం దుత్త మీద తీసినట్టు- అత్తా మామలు నన్నెంత సాధిస్తారో...

భూజాత మెదడులో సుడులు తిరుగు తున్నాయి ఆలోచనలు.

బస్సు కుదుపుతో బయటి ప్రపంచంలో కొచ్చింది.

చెప్పాపెట్టకుండా ఊడిపడ్డ వియ్యంకుడూ, వియ్యపురాలూ, కూతురూ, అల్లుడూ ఊడిపడ్డంతో ఆశ్చర్య పడ్డారు - సీతాపతి, రుక్మిణమ్మలు.

"అక్కయ్యా... ఓహ్ బావ గూడా... హ్వాట్ సర్‌ప్రైజ్..." ఎదురు వెళ్ళి రఘురాం చేతిలోని సూటుకేసందుకున్నాడు ఆనంద్‌కుమార్.

"నువ్వెప్పుడొచ్చావురా తమ్ముడూ...?" అడిగింది- తమ్ముడింటివద్దనే ఉన్నందుకు సంతోషిస్తూ.

"నిన్ననేవచ్చా నక్కయ్యా... కానీ ఇదేమిటీ... కనీసం కార్డు ముక్కనైనా రాయకుండా వచ్చేశారు. పైగా సంక్రాంతి, ఉగాదిలాంటి పండుగ గూడా లేదే..."

"అదేమిట్రా! పండగేదీ లేకపోతే అక్కా బావలు రావద్దా?... వాళ్ళొచ్చినరోజే మనకు పండగ్గదా!" అంటూ కూతురి చంకలో వున్న మనవణ్ణి అందుకుంది రుక్మిణమ్మ.

ఎప్పుడూ విరబూసిన మందారంలా గుండే భూజాత మొహం వాడిన కలువ లాగుంది. వచ్చిన వాళ్ళ మొహాలమీద సంతోషం ఛాయ లసలే లేవు. ఇదేమిటబ్బా అనుకున్నారు సీతాపతి దంపతులు.

విషయమంతా విని కొడుకును నిలదీసారు.

"మేం ప్రేమించుకున్నాం. అందులో తప్పేముందీ?" అన్నాడు ఆనంద్‌కుమార్ - అసలేమీ జరగలేదన్నట్టుగా.

"ఒకరి కొకరు మనసిచ్చి పుచ్చుకోవడం బాగానే ఉంది... కాని అంత అడ్వాన్సవాలా?" గుడ్లురిమింది భూజాత.

"అంత పంజేస్తావట్రా... దౌర్భాగ్యుడా..." కోపంతో ఊగిపోతున్న సీతాపతి ఇంకేమేమో తిట్టాలనుకున్నాడు కాని వద్దని వారించాడు రఘురాం కళ్ళతో సైగ చేసి.

"అయిందేదో అయింది. మా అమ్మాయికీ, నీకూ త్వరగా పెళ్ళవాలి బాబూ!... అంది సత్యవతమ్మ.

"పెళ్ళా..." ఇంకేదో అనబోయిన ఆనంద్‌కుమార్ తండ్రి ఉగ్రరూపం చూచి నోర్మూసుకోక తప్పలేదు.

"పెళ్ళాడకపోతే ఇంకేం చేద్దామను కున్నావురా? అవ్వా... ఎవరన్నా వింటే

వంటింటి పజ్యాలు

☆☆☆

నో ప్రాబ్లమ్

ప్రాణమైనా చెబుతుంది పోమే ముందర
'గ్యాస్' చెప్పదు యింత పిసరైనా అయి పోయే ముందర
కుక్కర్ దింపి యిప్పుడుగానే
అన్నం నీళ్లుగారిపోయింది జావగా
పప్పు గ్రుడ్లురిమి వురిమి చూసింది!
కిరసనాయిలు డబ్బా విన్నసే డబ డబా!

చారు తగలేద్దామన్నా
అగ్గిపుల్లలు చాలవు కదా
కట్టెపుల్లలు తగలేస్తే
ఇంటి గలాయనతో చావు కదా!

ఆపురాపురంటూ, వస్తాడాయన
అప్పడాల్ వడియాల్ పప్పులుసుల్
అన్నావు ప్రియా! అంతా గ్యాసేనా?
అని కూలబడ్డ పెద్ద మనిషికి
మిట్టమధ్యాహ్నం నేనెన్ని ముద్దులు
కురిసి తీర్చగలను ఆకలి?

అఫ్‌కోర్స్ వుందో చిట్కా:
హాయిగా వాయిల్ చీర కట్టి టాల్కమ్
పవుడర్ లైట్‌గా అద్ది ఆయనాఫీసు కెదురేగి
పోదాం పదండి హోటల్ కంటా
ఏ.సి.లో యిద్దరం యింత మెక్కి
ఆయన్నట్లా ఆఫీసులో డ్రాప్ చేసి
నేనిట్లా మ్యాట్నీకి చెక్కేస్తే....ఫినిష్!

మొహమ్మీద ఉమ్మేస్తారు..'' రుక్మిణమ్మ గుండె మండిపోతుంది.

''నేను మగాణ్ణమ్మా... నా కప్పుడే పెళ్లా?'' రోషం పొడుచుకొచ్చింది.

''సరే లేవయ్యా! మొగాడివే... మొనగాడివే. పెళ్లి ఇప్పుడు కాకపోతే కొడుకు నెత్తుకుని చేసుకుంటావా?'' అన్నాడు రఘురాం. మొగాడివైతే అంత పని అద్వాన్నంగా చెయ్యాలా అన్నట్టుగా.

''నాకీ పెళ్ళొద్దు నాన్నా...''

''నోర్మూసుకోరా భడవా. ''

పావనమూర్తిలో క్రోధం, అసహనం! నిస్సహాయతలు పేరుకుపోయిన్నై

''ఇంతకీ ఇప్పుడేం చేద్దామంటారు బావగారూ?'' సీతాపతి నడిగాడు సూటిగా పావనమూర్తి

''చేసేదేముంది? పెద్ద ముండా వాళ్ళం తథాస్తు అందాం ముహూర్తాలు పెట్టించేద్దాం...?'' తేల్చేశాడు సీతాపతి.

సత్యవతమ్మ గుండె వేగం నార్మలైంది.

''కాని. . పెళ్ళికి ముందు మాట్లాడుకునే విషయా లేవీ లేవా?'' ఏదో గుర్తు చెయ్యాలనుకున్నాడు ఆనంద్‌కుమార్

''మాట్లాడేదేముందోయ్? నేను మీ అక్కయ్యను పెళ్ళాడినట్టు నువ్వు మా నళినిని పెళ్ళాడాలి ఆ రోజు మీరు మాకేమన్నా ఇస్తే వడ్డీతో సహా వసూలు చేసుకోండి. అన్నీ అవే కండిషన్స్ చదువుకున్నవాళ్ళం ఆమాత్రం అండర్‌స్టాండ్ చేసుకోలేమా? అన్నాడు రఘురాం విషయాన్ని సాగదీయకుండా.

సరేనన్నారంతా అందరి మొహాల్లో ఆనందరేఖ దోబూచులాడింది పావనమూర్తిలో మాత్రం మార్పు లేదు ఏదో పోగొట్టుకున్న వాడిలా డీలా పడిపోతున్నాడు.

పెళ్ళికి ఘనంగా ఏర్పాట్లయినాయి

స్ఫూర్తినిస్తున్న వేద మంత్రాల్ని కమ్మని నాదస్వర ధ్వని పెనవేసుకుంటోంది

కొబ్బెరు లాంటి ముక్కు, పెద్ద పెద్ద కళ్ళు, వంపులు తిరిగిన దేహ చాయతో, పెళ్ళికూతురై మత్తగజంలా అడుగు లేస్తూ పందిట్లో కెళ్ళి వయ్యారంగా కూచుంది నళిని చూపుల్తోనే తినేస్తోంది – ఆనంద్ కుమార్‌ను

మంగళసూత్ర ధారణ ముహూర్తం సమీపించింది

''బావగారూ !'' పిలిచాడు సీతాపతి.

''ఏం బావా?'' పరుగెత్తు కొచ్చాడు పావనమూర్తి

''ముహూర్తం సమీపించింది

''చాలా సంతోషం. .''

''సరేగానీ మన కండిషన్

''అంటే !?' పావనమూర్తి భృకుటి ముడిపడింది.

''అబ్బా . అదేనండీ కట్నం తాలూకు డబ్బు'

''ఆఁ ·కట్నమా? నేనిస్తా ననలేదే..!'' పావనమూర్తి గుడ్డలు చెమటతో తడిసి పోతున్నై.

అసలు-వడ్డీ

"ఔను. ." అందరికీ వినబడేలా గట్టిగా "మా అమ్మాయి పెళ్ళిలో ఎవ్వరికీ తెలీకుండా... కనీసం రఘురాం-భూజాతలగ్గూడా తెలీకుండా నా దగ్గర యాభైవేలు వసూలు చేశారు గదా! నా వద్ద డబ్బు లేదంటే మీరు విన్నారా? తలకాయ తాకట్టు పెట్టి తెమ్మన లేదూ? ఇవ్వకపోతే పెళ్ళి కాన్సలన్నారు. అవన్నీ గుర్తు కొచ్చుంటాయి. " అనేశాడు సీతాపతి.

"ఛా .. నేనా. . కట్నమా.. ఆ(.. అదీ.. మీవద్ద... వాళ్ళది ప్రేమ వివాహం గదా! బావగారు జోక్ చేస్తున్నారా?" పావనమూర్తి గొంతు తడారి పోతోంది

"ప్రేమ వివాహమే" స్థాయి హెచ్చింది "కాని అప్పటికప్పుడు ఇల్లు తాకట్టు పెట్టి తెచ్చిచ్చేదాకా మీరు పట్టుబట్ట లేదా?"

"అయ్యో... నేనా.. తీసుకున్నానా. ఏమో!?"

పెళ్ళిపీట మీంచి లేచి-

"ఇచ్చెయ్ నాన్నా! మా కెవ్వరికీ తెలీకుండా మావయ్యను బ్లాక్‌మెయిల్ చేసి తీసుకున్న యాభై వేలకు బదులుగా డెబ్భై వేలిచ్చెయ్!" అంది నళిని ధైర్యంగా. తన ధైర్యానికి తానే ఆశ్చర్య పడింది

"అదెలాగే... నా కడుపు..."

"ఉద్ధరించేందుకే పుట్టాం నాన్నా!" అన్నాడు రఘురాం- మరింకేమీ మాట్లాడ కన్నట్టు

"అంటే . "

"అంటే మా పెళ్ళిలో మా నాన్న ఏమిచ్చినా వడ్డీతో తిరిగివ్వాలని గదా ఒప్పందం. అందుకే..." అంది భూజాత. అంతకు ముందు రోజు పావనమూర్తి అన్న మాటలోని అంతరార్థ మిప్పుడర్థమై. .

"ఛీఛీ... మన పరువు తీశావు నాన్నా! కట్న పిశాచి నిన్ను కూడా మింగేసిందన్న మాట. కట్నం వద్దు మొర్రో అంటే మాకు తెలీకుండా... ఛీఛీ..." అసహ్యంతో ఇవతలకి పోతున్నాడు రఘురాం.

పావనమూర్తి ఇనప్పెట్టిలోంచి నడిచొచ్చిన డెబ్భైవేల రూపాయలు సీతాపతి చేతిలో కొచ్చాయి. తేలుకుట్టిన దొంగలాగైందతని పరిస్థితి.

"ఆ సంగతి తెలిసే మేమీ పంజేశాం బావా!" ఆనంద్‌కుమార్ కళ్ళల్లో విజయగర్వం తొంగి చూచింది. ఆ గర్వం కొంత నళిని కళ్ళల్లో కెళ్ళి కూచుంది.

"మరా. నెల దప్పిన సంగతీ...!?" అనుమాన మొచ్చింది సత్యవతమ్మకు

"అంతా ఉట్టిదే. . కాని మా ప్రేమ మాత్రం గట్టిది. ." అంటూ బ్రాహ్మడి చేతుల్లోంచి మంగళసూత్రా లందు కున్నాడు ఆనంద్‌కుమార్.


నాదస్వరం గొంతు సవరించింది.


మంత్రోచ్చారణ బలం పుంజుకుంది.

పెళ్ళి బాజాలు మోగి పోతున్నాయి.

"కుక్క కాటుకు చెప్పు దెబ్బ" అన్నాడొకాయన.

"మా బాగా బుద్ధి చెప్పారు" అనుకున్నా రెందరో-అక్షింతలు చల్లుతూ. .





అడ్వొకేట్: బి.భాస్కరరావు ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

కన్నేపల్లి వేంకటరమణ, ఫరీద్‌పేట (శ్రీకాకుళం).

ప్రశ్న: మా గ్రామములో మా మామయ్య కొడుకు, ఒక అమ్మాయి ప్రేమించుకొని లేచిపోయారు. అమ్మాయి తల్లి దండ్రులు వెతికి పట్టుకొని అమ్మాయిని ఇంటికి తీసికొని పోయారు. తర్వాత కిడ్నాప్ కేసు పెట్టించారు. ఆ కేసులో నేను ప్రోత్సహించానని నా మీద కూడా కెసు పెట్టారు. నేను ఇంటర్‌మీడియెట్ చదువుతున్నాను నాకు మాత్రం ఆ కేసుతో ఎట్టి సంబంధం లేదు. అమ్మాయి వాళ్ళు రాజీకి రమ్మని అబ్బాయిని బ్రతిమాలుచున్నారు. అబ్బాయి రాజీని తిరస్కరించుచున్నాడు. నేను ఈ కేసు నుండి తప్పించుకునే మార్గము తెలుపమని కోరుచున్నాను.

జవాబు: మీరు అమ్మాయి వయస్సు వ్రాయలేదు. భారతీయ శిక్షాస్మృతి లోని 361 సెక్షన్ ప్రకారం 18 సంవత్సరముల లోపల వున్న మైనర్ బాలికను గార్డియన్ అనుమతి లేకుండా తీసుకొని పోయినచో కిడ్నాప్ అవుతుంది. అమ్మాయి తండ్రి పోలీసు కంప్లయింట్ ఇచ్చినట్లున్నది. కోర్టులో ఈ కేసు పెండింగ్‌గా ఉన్నట్లు తెలుస్తున్నది. కాబట్టి ఏ అభిప్రాయము ఇప్పుడు వెల్లడించకూడదు.

ఆర్. కేశవమూర్తి, కర్నూలు

ప్రశ్న :- మా తాతకు ముగ్గురు కొడుకులు. మా తాత మరణించారు. అతని స్వార్జితమైన ఇంటిని ముగ్గురూ సమానముగా పంచుకొనవలసి వచ్చినది మా తండ్రి ఆఖరివారు. మా తండ్రి మధ్య భాగమును కోరుకున్నారు. మధ్య వాటాకు ఇవతల ఉన్న తమ వాటాను మా తండ్రికి అమ్మివేసి వారు ఖాళీ చేసి వెళ్ళిపోయారు. మా తండ్రికి ఇప్పుడు రెండు వాటాలు ఉన్నవి. అవతల వాటాలో ఉన్నవారికి, మాకూ పడటం లేదు. పార్టిషన్ గోడ కట్టుకోవాలనుకొని ఇంటిని మూడు భాగాలుగా విభజించడానికి కొలతలు వేసుకొన్నారు. వారు కొలతలు వేయడంలో ఇంటికి ఇరువైపులా ఉన్న గోడలను వదలి కొలత వేసి గోడ కట్టుకోవాలనుకుంటున్నారు కాని మా తండ్రి రెండు వైపులా గోడ వున్న స్థలము కూడా కొలత లోనికి తీసుకోవాలంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారం తెలియపరచవలెను.

జవాబు:- ఇంజనీర్లు ఇంటిని భాగములుగా చేసినపుడు గోడలకు వున్న స్థలము కూడా కొలతలోనికి తీసుకుంటారు. ఎపార్ట్‌మెంటులు కట్టినప్పుడు ప్లింత్ ఏరియా కాకుండా, కామన ఏరియా, వాల్స్ ఏరియా అని లెక్క చూపెడతారు. కాబట్టి మీ తండ్రి సూచించిన ప్రకారమే భాగములు వెయ్యవలెను.

టి. ప్రభాకరరెడ్డి, కర్నూలు

ప్రశ్న:- నాకు తల్లికి తల్లి ఉన్నది. ఆమె భర్త లేదు. ఆమె పేరున ఒక ఇల్లు ఉన్నది. ఆమె మా దగ్గరలేదు. ఆమె ఒక్కరై వేరుగా వున్నది. ఆమెకు ఇద్దరు కొడుకులు, నలుగురు బిడ్డలు ఉన్నారు ఆమె మరణానంతరము ఆమె ఇల్లు ఎవరికి వస్తుంది? ఇంతకు ముందు 1988లో ఇల్లు మాకు వ్రాసి ఇచ్చినది. కాని ఆమె మరల రిజిస్ట్రార్ ఆఫీసులో మార్పు చేసినదట. దానివలన ఆ ఇల్లు ఎవరికి చెందుతుంది? ఆ ఇంటిలో ఒక రూము అమ్మినది. మాకు వ్రాసి ఇచ్చిన పత్రాలు మా దగ్గిర ఉన్నవి. వాటి వలన ఉపయోగం ఉన్నదా?

జవాబు:- మీ దగ్గిర పత్రాలు ఉన్నప్పటికీ, ఆమె జీవిత కాలములో వీలునామా మార్పు చేసుకొనవచ్చును.

శ్రీకొండ నవీన్, గూడూరు

ప్రశ్న:- భారత రాజ్యాంగములో పొందుపర్చబడిన హక్కులను పరిరక్షించువారు ఎవరు?

జవాబు:- భారత రాజ్యాంగములో పొందుపర్చబడిన హక్కులకు భంగము కలిగినప్పుడు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేయవచ్చును.

ం

ఆంధ్రసచిత్ర వారపత్రిక
న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబు
ప్రశ్న: ....
పేరు: ....
పూర్తి చిరునామా: ....
....

కలువ బాల

ఇంటింటి పత్రిక: "ఇంతుల" పత్రిక

కులాల కురుక్షేత్రం మీద రావి మాతల సువర్ణాకన్నన్ దూసిన కత్తి "బల్లికట్టు"!


క్రైమ్ కథల జోరులో హోరెత్తిపోతున్న పాఠకులకు ప్రగతిబాట మార్గదర్శకం చూపే సమాజ కథ!

అమెరికా వెళ్ళిన "భారతమాత" చెప్పిన నిజాలు

అంతేగాక శీర్షికలు!

గాంధీజీ దీక్ష

నౌఖాళీ దురంతాలు జరిగే కాలంలో గాంధీజీ ప్రతి పల్లెటూరికీ వెళ్తూ అక్కడ వుండే హిందూ ముస్లిం వాళ్లని సఖ్యంగా వుండమని చెప్పేవారు. ఆ సమయంలో హిందువుల్ని ఎంత మందినో మహమ్మదీయులు చంపేస్తున్నారు. అందుకని,అది తప్పించడానికి గాంధీజీ



బయల్దేరారు. ఆయన వెంట ఆయన కార్యదర్శి, మరి కొంత మంది మాత్రం బయల్దేరారు. గాంధీజీ మనమరాలు- మనుబెన్ అంటారూ- ఆవిడ కూడా వొస్తానంది. గాంధీజీ ఒప్పలేదు. "వొద్దు- నువ్వు రావద్దు- నాతో నీవు వేగలేవు- అనేక చిక్కు లుంటాయి.- నీవు పడలేవు రాకు" అని ఎన్నివిధాలో మనుబెన్‌కి చెప్పారు. కాని మనూ దొకటే పట్టు! సరె గాంధీజీ ఆవిణ్ని కూడా తనతో తీసుకెళ్లక తప్పింది కాదు.

ప్రతీ పల్లెటూర్లోనూ ఆయన మకాం చేస్తూ, అక్కడి పరిస్థితుల్ని స్వయంగా పరిశీలిస్తూ వుండేవారు. ఒకనాడు ఒక వూర్నించి మరొక వూరొచ్చి అక్కడ వుండే బీదసాలె వాళ్ల యింట్లో దిగారు. దిగగానే గాంధీజీ కొన్ని వుత్తరాలు చూసి, వాటికి జవాబులు రాయమని తన కార్యదర్శి కిచ్చారు. తర్వాత కాసేపటికి స్నానం చేస్తారు. ఈ స్నానం మొదలయిన పనులన్నీ మనూ స్వయంగా చేసేది.

ఐతే, ఆవాళ గొప్ప పొరపాటు జరిగింది. గాంధీజీ స్నానం చేసేటప్పుడు వొళ్లు రుద్దుకుందుకు సబ్బు ఏమీ వాడరు. ఒక గరుగ్గా వున్న రాయిని మాత్రం వాడతారు. మామూలుగా మనూ గాంధి, నీళ్లూ తువ్వాలు వుంచింది. రాయి మాత్రం లేదు. గబగబా వెళ్లి గాంధీజీని కనుక్కుంది. "లేదూ నీకే తెలియాలి- ఎక్కడ పెట్టావో- జాగ్రత్తగా చూడు" అన్నా రాయన. "అంతా చూశాను. కాని కనపడితేనా పోనీ మరో రాయి పెట్టనా?" అంది జంకుతూ.

"వీల్లేదు. ఆ రాయే నాకు కావాలి. బహుశా క్రిందటి రోజు మనం బస చేసిన వూళ్లో వొదిలి పెట్టి వుంటావు. వెళ్లు, వెళ్లి తీసుకురా!" అన్నారు గాంధీజీ. మనూగాంధీ భయపడ్డది. నిన్నటి వూరు ఐదారు మైళ్లు వుంది. దారంతా భయంకరంగా వుంది. అంతా గూండాల మయం. ఏ క్షణాన ఏం జేస్తారో. ఐనా ఈ రాతి ముక్క కోసం ఆయనకి ఇంత పట్టింపు ఎందుకో!

"ఇక్కడ కొందరు వాలంటీర్లున్నారు- ఎవర్నన్నా సాయం తీసుకెళ్లనా?" అని అడిగింది. "ఎందుకూ? సాయం గీయం

లేదు. వెంటనే వెళ్ళు— స్నానంకి వేళవుతున్నది." గాంధీజీ మొహం పెద్దది చేసి, కళ్ళు జోళ్ళించి తీవ్రంగా చూసి అనేటప్పటికి, మనూ గబగబా వెళ్ళిపోయింది. దారంతా ముళ్ళ డొంకలు! మనుష్యులే ఎక్కడా లేరు. ఏ పొదల పక్కన గూండాలు వున్నారో— అని భయపడ్డది ఎంతగానో. చివరికి భగవంతుడి మీద భారం పారేసి, "రామ రామ" అంటూ తొందరగా ఆ వూరు చేరుకుంది. ఐతే ఆ యింటి వాళ్ళు అదేదో రాయనుకుని వీధిలో పారేశారు. అది వెతికి తీసుకుని, మళ్ళీ "రామ రామ" అంటూ బయల్దేరింది! 'ఆ రోజు గాంధీజీకి సేవ చెయ్యడానికి వీల్లేక పోయింది గదా!' అని ఎంతగానో బాధపడ్డది. భగవంతుడి దయవల్ల ఏ ఆపదా లేకుండా గాంధీజీ వున్న వూరొచ్చి గాంధీజీ ముందర రాయిని పెట్టి, వొక్కసారిగా ఏడ్చింది. గాంధీజీ కొంచెంగా నవ్వేరు. "నేను మొదటే చెప్పలేదు మనూ! నాతో వేగలేవని! చాలా కష్టం! ఐతే, నీ మీద నాకు ప్రేమ లేక వొంటిగా పంపలేదు. అలా చేస్తే మళ్ళీ ఈ జన్మలోకి ఏ వస్తువూ మరిచి పోవు" అన్నారు.

మనూ అంది "బాపూజీ! ఈ రోజు మాత్రమే మీ దయవల్ల రామనామ స్మరణ మనస్ఫూర్తిగా చెయ్యగలిగేను."

"మనిషికి దీక్ష వుండాలి. ఈ రాయి నాకు అనేక సంవత్సరాలుగా పని చేస్తోంది. జైల్లో వున్నా, భవనంలో వున్నా కూడా ఇది నాతోనే వుండేది. అందుకే నాకు దాని మీద ప్రేమ" అన్నారు బాపూజీ.

మనూగాంధీ చాలా సంతోష పడింది. మళ్ళీ ఆయన అన్నారు—

"ఎవరన్నా వొకసారి తప్పు చేస్తే, దానికి ప్రాయశ్చిత్తం అనుభవించాలి. అనుభవించిన తర్వాత, మళ్ళీ ఆ తప్పు చెయ్యరు—"

—శ్రీ రావి కొండలరావు

(ఆంధ్ర సచిత్ర వారపత్రిక 31-1-51 సంచిక నుంచి)



కీడు సంకేతం

ఇక్షులలో కక్షల దావానల కీలలు
వీక్షణల తీక్ష్ణతకు ఎత్తిన గొంతుల వంత పాటలు
సౌమ్యం, సామరస్యం, శాంతియుత చర్చలు—
గతపు సమాధిలో పూడ్చబడిన వైనాలు
ఆధారం ఏదైన— కులం, మతం, విద్య, ఉద్యోగం—
అలజడి, హింస, నిరుద్యోగం, మారణహోమం, రక్త తర్పణం
నిరుద్యోగికి ఉద్యోగ లేమి, ఉద్యోగికి వ్యాపకలేమి
గాంధీజమ్, నెహ్రూయిజమ్, పంచశీల స్థానే
గూండాయిజమ్, హింసాయుత వాస్తవం, అక్రమమార్గం
యువత శక్తి యుక్తుల సక్రమ త్రోవ నుంచి మళ్ళించడం
గమ్య మెరుగని అనాలోచనా విహంగ పయనం
సాంఘిక విధాన రూపొందనలో హిమాలయన్ బ్లండర్స్
లక్ష్య శుద్ధి, చిత్త శుద్ధి లేని అరణ్య రోదనం
నాయకత్వ రంగంలో దివాలా వాస్తవం
విలువ రాహిత్య నిబిడాంధకార స్వైర విహారం
ఇది నేటి భారతం, భావి తరాలకు కీడు సంకేతం.

—ఏ. లక్ష్మణరావు

"ఇద్దరు ముద్దు గుమ్మల మొగుడుగా డాక్టర్ అక్కినేని విలక్షణమైన పాత్రను ధరిస్తున్నారు. నరేష్ ద్విపాత్రాభినయం చేస్తారు" అన్నారు ప్రముఖ పంపిణీ దారుడు, ఎగ్జిబిటర్ చిత్తూరు ఆనంద నాయుడు. ఈయనా, ఎస్. చెన్న కేశవరావు నిర్మించే శ్రీ వనజ ఆర్ట్ క్రియేషన్స్ చిత్రంలో జయప్రద, రాధిక, లిజి, చంద్రమోహన్, జగ్గయ్య ప్రభృత 22 మంది తారాగణం ఉన్నారు. శ్రీనివాస చక్రవర్తి కథకు సత్యానంద్ సంభాషణల కర్త. చక్రవర్తి సంగీతం, నందం హరిశ్చంద్రరావు సంయుక్త దర్శకత్వం, భాస్కరరాజు శిల్పంతో వెల్లూరు మనోహర్ సహ నిర్మాత. స్క్రీన్ప్లే, దర్శకత్వం: రేలంగి నరసింహారావు.

శ్రీదేవీ మూవీస్‌లో బాలకృష్ణ

"శతాబ్దాల వెనక్కి వర్తమాన మానవులు వెళ్ళగలిగితే ఎదురయ్యే వింత వింత పరిస్థితులు ఈ చిత్రంలో కళ్ళకు కట్టుతాయి. అత్యద్భుతమైన కాల్పనికత. సృజనాత్మకత ఉన్న సోషియో ఫాంటసీ చిత్రం" అన్నారు సింగీతం శ్రీనివాసరావు. ఈయన కథ, స్క్రీన్ప్లే, దర్శకత్వంలో ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సమర్పించే శ్రీదేవీ మూవీస్ ద్వితీయ చిత్రంలో బాలకృష్ణ, మోహిని, చంద్రమోహన్, గొల్లపూడి మారుతీరావు, వేలు, చలపతిరావు, జె. వి. సోమయాజులు, మాస్టర్ తరుణ్, స్మిత, అన్నపూర్ణ, కిన్నెర, శ్రీలక్ష్మి, టినూ ఆనంద్‌తో పాటు మరో ముగ్గురు ప్రముఖ బొంబాయి నటు లుంటారు. జంధ్యాల మాటలు, ఇళయ రాజా సంగీతం, పి. సి. శ్రీరాం- వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, పేకేటి రంగా శిల్పం, సుందరం నృత్యాలు, విక్రమ్ ధర్మా సాహసాలు. పూర్ణప్రజ్ఞయోగి సంయుక్త దర్శకత్వం, నాగేశ్వరరావు సహకార దర్శకత్వంతో ఎస్. అనితా కృష్ణ నిర్మాత.

"పెద్దలు నిర్ణయించిన పెళ్ళిని పిల్లలు ఒప్పుకోవాలా - లేక ఇష్టం లేకపోతే ఎదిరించాలా- అనే అంశం ఆధారంగా భమిడిపాటి రాధాకృష్ణ సెంటిమెంట్ డ్రామాతో కూడిన ప్రణయ హాస్య కథను సమకూర్చారు. హైదరా బాద్‌లో సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ ముగుస్తుంది" అన్నారు జంధ్యాల. ఈయన రచన, దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైసెస్ అధినేత ఎ. సూర్యనారా యణ నిర్మిస్తున్న "విచిత్ర ప్రేమ" చిత్రంలో రాజేంద్రప్రసాద్ సరసన బెంగు ళూరుకు చెందిన అమృత నాయిక. ఇంకా వేలు, బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, హైదరాబాద్ కళాకారులు పాల్గొంటున్నారు. కె. వి. మహదేవన్ స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. బాబ్జీ ఛాయ. శాస్త్రి- రామకృష్ణ సహకార దర్శకత్వం, ఎస్. బాపయ్య ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తున్నారు.

"నాయికా నాయకుల ప్రణయం మూలంగా పెద్దలు పొందిన వైరం






టి. వి. రామాయణ్ నిర్మాత రామానంద్ సాగర్ ప్రేక్షకులకు అందిస్తున్న మరో సీరియల్ "శ్రీకృష్ణ"లో 'రాధ'గా అనూరాధ నటిస్తోందట. అనూరాధ అంటే మన సినిమాల్లో యిప్పుడొస్తున్న సెక్స్ బాంబ్ అనూరాధ అనుకుంటే పొరబడ్డట్టే.

ఈ అనూరాధ మధ్యప్రదేశ్‌లోని రాజపుత్ర కుటుంబానికి చెందినది. ఒకప్పుడు రాయ్‌ఘర్ రాష్ట్రాన్ని పాలించిన మహారాజ బిజయేంద్ర సింగ్ మనవరాలే ఈ అనూరాధ.

"జానీ మేరా నామ్" చిత్రంలో చిన్నప్పటి హేమమాలిని పాత్రను అనురాధ పోషించిందట. లండన్‌లోని బ్రిటిష్ థియేటర్ అసోసియేషన్‌లో నటనలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ కూడా పొందింది.

అనూరాధ బెంగాలీ చిత్రం "ప్రానోమిటో మే"లో బెంగాలీ సూపర్ స్టార్ బిస్వజిత్ కుమారుడు ప్రసంజిత్ సరసన నటించింది.

ఈ అందాల బొమ్మను రామానంద్ సాగర్ రాధ పాత్రకు ఎన్నుకున్నాడంటే అందుకు ఆమె అర్హురాలేనని భావించాలి! మరి 'రాధాకృష్ణ'ల ప్రణయం ప్రేక్షకులను ఎలా ఆకట్టుకుంటుందో వేచి చూడాల్సిందే! ●



ఇతివృత్తం. ఆ వైరం ఎందుకు వచ్చిందనేది చిత్రం. ఈ వైరం అనేది ఊర్వశి శారద, మోహన్‌బాబుల మధ్య ఉంటుంది. ఐతే మోహన్‌బాబు విలన్ కాదు. రాయలసీమలో జరిగిన ఓ సంఘటన ఈ చిత్ర కథకు స్ఫూర్తినిచ్చింది. నటుడు-ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ అశోక్‌కుమార్ కూతురు నాయిక. నాలుగైదు తమిళ చిత్రాలలో నటించిన ఆనంద్ హీరో. అక్టోబర్ 3 నుంచి తణుకు పరిసరాలలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది. సినిమా స్కోప్ చిత్రం" అన్నారు తమ్మారెడ్డి భరద్వాజ. ఈయన దర్శకత్వంలో రాధాకృష్ణ, చలపతిరావు నిర్మించే ఆర్. సి. క్రియేషన్స్ చిత్రంలో శరత్‌బాబు, చలపతిరావు, రాళ్ళపల్లి, రాజేష్, వేలు, నర్రా, కిరణ్, రమాప్రభ, అన్నపూర్ణ వగైరా నట వర్గం. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలను విద్యాసాగర్ స్వరపరిచారు. కోటీశ్వరరావు, త్యాగరాజన్, పట్టాభి, మురళి-రామయ్య, ప్రకాష్‌రావు, సిరిని వాస్ ప్రభృత సాంకేతికవర్గం. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్: జయ. సమర్పణ: ఊర్వశి శారద.

— జి. వి. జి.

సీరియల్

మోహినీ తాండవం

డా. కొత్త రవీంద్రబాబు

<u>ఇంతవరకూసాగినకథ-7 :</u> ప్రణవనాథ్‌ను మోహిని హత్యచేస్తుంది. మాతా మోటారుకంపెనీలో పనిచేసే తారానాథ్, రుస్తుంజీ ప్రయాణిస్తున్న మొబైక్ పెట్రోల్ టాంకు విస్ఫోటనకు గురై యిద్దరూ మరణిస్తారు. మోహిని గురించి వివరాలు ఆరాతీయాలనుకున్న నందికేశ్వరకు ఆచావుదెబ్బతగుల్తుంది. ఫ్లూటోగా పిలువబడే రవితేజను కలుసుకొనేందుకు వెళ్లిన రేఖకు వూహించని సంఘటన ఎదురవుతుంది.

(గత సంచిక తరువాయి)

కుడి భుజంలో దిగబడ్డ కత్తిని ఎడమ చేతితో లాగివేస్తూ మనసును ప్రశాంత పరచుకో సాగాడు.

సరోవరం నుండి వస్తున్న చల్లటి గాలి గది వెనుక కిటికీ నుండి బహు స్వల్ప శబ్దంతో వస్తుండడం గమనించి మనసును ఆ స్వల్ప శబ్దం మీద కేంద్రీకరించాడు.

క్షణాలలో నిశ్చల మనస్కుడైన అతని శరీరం ఎలర్టయి పోయింది.

"ఎవర్రా నువ్వు" అంటూ మీద కురికిన దొప్ప చెవులవాడి దవడ ఎముక మీద ఎడమచేతి పిడికిలి బిగించి ముష్టిఘాతం యిచ్చాడు. గాలి పోతున్న బెలూన్‌లా బుసపెడుతూ పోయి వెనుకనున్న కిటికీ చువ్వలకు కొట్టుకుని కింద పడ్డాడు దొప్ప చెవులతను.

సహచరుడు కింద పడటం గమనించి ఎలర్టయి పోయాడు సన్నటి వ్యక్తి. బాక్సింగ్‌లో ప్రత్యర్థిని ఎదుర్కొనే వాడిలా పిడికిళ్లు బిగించి ఎలర్టుగా పంచ్‌లు యిస్తూ ఎదుటి వ్యక్తిని కవ్వించ సాగాడు.

కిందపడి పోయిన వ్యక్తి కంటే సన్నటి వ్యక్తి ఎక్కువ శక్తి యుక్తి గలవాడని గమనించి అతని ముష్టిఘాతాలను తప్పుకుంటూ పక్కకు తిరిగినట్లే తిరిగి ఎడమకాలు ఎత్తి అతని ఛాతీ మీద తన్నాడు పొడవాటి వ్యక్తి.

సన్నటి వ్యక్తి పక్కకు తప్పుకోకపోతే ఆ దెబ్బకు కుప్పకూలి పోయేవాడే! చాకచక్యంగా తప్పుకున్నా కొద్దిపాటి దెబ్బ ఛాతీకి తగిలి కళ్లు బైర్లు గమ్మాయి.

క్షణాలలో ఊపిరి కూడదీసుకుని ఎడమ బూటు అడుగున వున్న పిడిబాకును తీసి గురి చూసి ఎదుటి వ్యక్తి ఎడమ కంటికేసి విసిరాడు సన్నపాటి వ్యక్తి.

మీదకు వస్తున్న బాకును కంటితో చూసేకంటే ముందే సవ్వడి పసిగట్టి పక్కకు తప్పుకున్నాడు. కత్తి జుట్టులోంచి దూసుకు వెళ్లి కిటికీ చువ్వలకు తగిలి కంగుమని శబ్దం చేస్తూ కింద పడింది.

ఇక వుండలేక పోయింది రేఖ. పర్సులోంచి పిస్టల్ తీసి సన్నపాటి వ్యక్తి వంక గురిపెట్ట బోయింది. ఆ సమయంలో క్రిందపడ్డ దొప్ప చెవులతను చివాలున లేచి ఆమె చేతిలోని పిస్టల్ గుంజుకుని పొడువాటి వ్యక్తి వైపు గురి చూస్తూ "హేండ్సప్" అని కీచుగొంతుతో అరిచాడు.

అదే సమయంలో సన్నపాటి వ్యక్తి "హై" అంటూ గాలిలో కెగిరి కరాటే కిక్‌తో ఎదుటి వ్యక్తి ఛాతీమీద తన్నాలని చూచాడు.

రెండు వైపుల నుండి వస్తున్న ప్రమాదాన్ని నిశ్చింతగా ఎదుర్కోటానికి సిద్ధమై చప్పున కిందకు వంగి పైగా దూసుకు వెళుతున్న సన్నపాటి వ్యక్తి కాళ్లను వొడసి పట్టుకుని కర్ర పుల్లను గిరగిర తిప్పినట్లు తిప్పి గోడకు గిరవాటేసాడు.

కుడి ముంజేతి ఎముక ఎడమ కాలి గిలక విరిగి గిలగిల కొట్టుకుంటూ "అబ్బా అమ్మా" అని మూల్గ సాగాడు సన్నపాటి వ్యక్తి.

సహచరుడి మూలుగులు వింటూ భయభ్రాంతుడైన దొప్ప చెవులవాడు పిస్టల్ ట్రిగ్గర్ నొక్క బోయాడు.

చప్పున ముందుకు వంగి కండలూడేలా అతని ముంజేతిని కొరికింది రేఖ.

పిస్టల్ గురి తప్పి పేలింది. మరుక్షణం ఛాతీ ఎడమ వైపున తగిలిన దెబ్బతో కుప్ప గూలాడు దొప్పచెవుల వాడు. అతని చేతిలోంచి జారిపడ్డ పిస్టల్ తీసి పర్స్‌లో వేసుకుంది రేఖ.

ప్రత్యర్థి ఎడమ చేతి వేళ్ళు దొప్ప చెవులతని మెడ చుట్టూ ఇనప ముక్కల్లా బిగుసుకో సాగాయి.

"చెప్పు– ఎవరు నువ్వు?"

సమాధానంగా గుంజు కోవాలని విశ్వప్రయత్నం చేయసాగాడు దొప్ప చెవులవాడు.

పట్టుకారుతో నొక్కినట్టు మెడనరాల మీద నొక్కుతూ "పది సెకన్లలో నిజం చెప్పకపోతే జీవితాంతం మూగవాడి వయిపోతావు. స్వరపేటిక నరాలను నొక్కి వేస్తున్నానని గ్రహించు" అన్నాడతని ప్రత్యర్థి.

చెబుతా అన్నట్టు తలూపాడు దొప్ప చెవులతను. అతని కంఠం మీద వత్తిడి తగ్గిపోయి మామూలుగా వూపిరి పీల్చుకో గలిగాడు.

7

నా పేరు టైగర్ సాంబ. వీడు జాకాల్ కిషన్. అమ్మాయిగార్ని కనిపెట్టి కాపాడుతూ వుండమని సురేష్‌బాబు గారి పిఏ మాధవగారు పంపారు. ఆ రవితేజగాడి ఆచూకీ కూడా తెలుసుకో మన్నారాయన."

"మరి రవితేజ ఆచూకీ దొరికిందా?"

"ఊహు– ఇంతలో అమ్మాయిగారీ పాడుబడిన మేడ లోకి రావడంతో ...."

"సాంబ– నేనూ మీ అమ్మాయిగార్ని రక్షించటానికే పంపబడ్డాను."

"అరే! మరా సంగతి నాకు తెలవదే. అనవసరంగా"

"నీకు కిషన్‌కూ ఎముకలు విరిగాయి. కట్టు కట్టించుకుని మాధవ దగ్గరకు వెళ్ళండి. అమ్మాయిగారు క్షేమమని ఇంటికి వస్తున్నారనీ చెప్పండి."

అంగీకార సూచకంగా తలూపుతూ "మీరెవరు?" అన్నాడు.

"సాంబా– అవసరం లేని విషయాలు తెలుసుకోక పోవడం మంచిది" అంటూ ముందుకు నడిచాడు. అతని వెంటే రేఖ వెళ్ళింది.

గేటు బయట టోపీ వాలాను లేవదీస్తున్నాడో యువకుడు.

"చంద్రా– రహీం కేదెబ్బలు తగల్లేదు గదా"


"ఊహు!" కాని టోపీ లేకుంటే కపాల మోక్ష సిద్ధి కలిగేది. అన్నా ఏమిటా నెత్తురు?! దొప్ప చెవులవాడు నిన్నుగాయపరచ గలిగాడా?"

"రేఖను రక్షించాలన్న ప్రయత్నంలో చిన్నగాయం అయింది. కాని అతను వచ్చిందీ రేఖను రక్షించటానికే!అనవసరంగా దెబ్బలు తిన్నారు సాంబా కిషన్."

"చిన్న గాయం ఏమిటన్నా–" అంటూ వచ్చి రవితేజ చొక్కా తీసివేసాడు చంద్ర.

"అయ్యయ్యో ఎంత ప్రమాదం జరిగింది." అప్రయత్నంగా రవితేజ కుడి చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నది రేఖ.

"డోంట్ వర్రీ రేఖా– డాక్టరుగారి



దగ్గరకు వెళితే కట్లు కడతారు.''

"ఇంత గాయం తగిలి రక్తం కారిపోతుంటే నిశ్చింతగా వుండి యిద్దరుభయంకర రౌడీల నెదుర్కొన్నావు రవితేజా''

"వాళ్ళిద్దరూ భయంకర రౌడీలా'' పక్కున నవ్వాడు రవితేజ.

"కాదా? మిమ్మల్ని గాయపరచిన వాళ్ళు ప్రమాదకారులు కారా?''

"రేఖా నిన్ను ప్రత్యక్షంగా చూచిన క్షణంలో ఏమరుపాటుగా వున్నాను. అప్పుడు కత్తి విసిరి గాయపరిచాడు. కత్తి నీ మీదకు విసిరాడన్న ఆలోచనతో నిన్ను రక్షించటానికి ప్రయత్నించాను. లేకపోతే నన్ను గాయపరచటం సామాన్యులకు సాధ్యంగాదు.''

"ఈ మూర్ఖులను నన్ను రక్షించటానికి పంపాడు మాధవ!'' తల వంచుకుంటూ అంది రేఖ. రవితేజ చేతిని పట్టుకుని వున్నానన్న విషయం జ్ఞప్తికి వచ్చి చప్పున చేయివదిలేసింది. నునుసిగ్గు ముసుగులా కప్పుకున్న ఆమె మనసులో

మోహినీతాండవం

యిదివరకెన్నడూ ప్రవేశించని భావాలు మొదలై వివేకం సన్నగిల్ల సాగింది.

"అన్నా- కాలయాపన ఎందుకు పద వెళ్దాం- డాక్టరుగారు కట్టుకడతారు.'' చంద్ర మాటలకు కదిలాడు రవితేజ.

"రహీం నువ్వు తప్పుకో నేను డ్రైవ్ చేస్తాను'' అన్నాడు రవితేజ.

"అక్కర్లేదు భాయ్- నీ చేతికీ గాయం వుంది'' అని మరలా రేఖ వంక చూచి మాట్లాడకుండా వెళ్ళి వెనుక సీట్లో కూర్చున్నాడు రహీం.

ఏదో చెప్పబోయిన చంద్ర మనసు మార్చుకుని వెళ్ళి రహీం ప్రక్కన కూర్చున్నాడు.

"రేఖా కమాన్'' డ్రైవింగ్ వీల్ ముందు కూర్చుంటూ పిలిచాడు రవితేజ.

చంద్ర రహీం అతని కెదురు చెప్పరనీ భుజానికి తగిలిన గాయాన్ని రవితేజ లెక్కచేయడనీ గ్రహించిన రేఖ మాట్లాడకుండా వెళ్ళి ముందు సీటులో రవితేజ ప్రక్కన కూర్చుంది.

రవితేజ కారును అవలీలగా రివర్సు చేసుకుని గతుకుల నేల మీద చాకచక్యంగా నడుపుకు వెళ్ళటం గమనించింది రేఖ.

కారు హోటల్ ముందాగింది.

"వస్తా రేఖా''

"రవితేజా- జాగ్రత్తగా వైద్యం చేయించుకోండి.''

"నాకేం పర్వాలేదు. అయినా కండ లూడేట్టు కొరికే అందమైన యువతి రక్షణ దొరికాక నాకిక భయం ఏముంటుంది.''

సిగ్గుతో తల వంచుకుని "మీతో మాట్లాడాలి అని యింత దూరం వచ్చాను. మూర్ఖులిద్దరూ అడ్డు వచ్చారు.''

"త్వరలో వచ్చి కలుసుకుంటాను రేఖా.''

"నేను రూం నంబర్''

"202లో వున్నావు'' చిన్నగా నవ్వుతూ అన్నాడు రవితేజ.

చోప్రా

"మొఘల్"



టీ.వి. ప్రేక్షకులకు రామాయణ్, మహాభారత్‌లు కనువిందు చేశాయి. కృష్ణ, బైబిల్, బుద్ధ ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నాయి. కాగా చోప్రా తదుపరి ఇతిహాసిక సీరియల్ ఏమై వుంటుందా అని ప్రేక్షకులు ఎదురు తెన్నులు చూస్తున్నారు. 87–88 లో చోప్రా– అశోక్‌కుమార్‌తో బహదుర్‌షా జఫర్ సీరియల్ నిర్మించిన విషయం విదితమే. ఇప్పుడు చోప్రా 'మొఘల్' చరిత్రను టి. వి. తెరపై కెక్కించనున్నారట. ఈ సీరియల్ కోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారు కూడా. ఇది 1991 లో ప్రేక్షకులకు దూరదర్శన్ అందించే - వరంగా పేర్కొనబడుతోంది. మరి ఈ సీరియల్ ఎలా వుంటుందో వేచి చూడాలి!

"అయితే నా విషయాలన్నీ తెలుసన్నమాట!" సిగ్గు వదలి కోపం అభినయిస్తూ అంది రేఖ. గంట వున్నాక రూం నంబరు 202 తలుపు మీద సన్నగా ట్యాప్ చేసారెవరో.

రేఖ తలుపు వోరగా తెరచింది.

గడ్డం మీసం హిప్పీ జుట్టు, సూట్‌లో వున్న లావాటి ఎత్తు వ్యక్తి నల్లకళ్ళద్దాల నుంచి చూస్తూ కనపడ్డాడు.

"ఎవరు మీరు?" ఎంత గుర్తు తెచ్చుకుందామన్నా గుర్తు రాలేదతను.

"అతిథులను మర్యాద చేసే విధం యిదేనా?" కీచుగొంతుతో బదులిస్తూ రేఖను తోసుకుని లోపలకు వచ్చి గడ తలుపు గడి వేసాడు.

"ఏయ్! ఎవరునువ్వు?" గద్దిస్తూ మంచం మీద హేండ్‌బాగ్ లోని పిస్టల్ అందుకోవాలనిపరుగెత్తింది.

"రేఖా నువ్వెంత తెలిగ్గా బోల్తా పడతావనుకో లేదు!"

"నువ్వు- నువ్వు- మీరు-" అతని దగ్గరగా వెళ్ళి కళ్ళలోకి చూస్తూ "కనుపాపలు ఆకుపచ్చగా వున్నాయి- కౌబాయ్ బూట్లు- కోటు యింత లావుగా వుందేమి?"

"ఆ- మీరు రవితేజ- కాంటాక్ట్ లెన్స్ వలన కనుపాపల రంగు మారింది. కౌబాయ్ బూట్లు వలన రెండున్నర అంగుళాల ఎత్తు పెరిగింది. దూది స్టఫ్ చేసిన కోటు వలన లావుగా కన్పడుతున్నారు. గడ్డం మీసం ముఖాన్ని కప్పి వేసాయి. గొంతు మార్చేసారు."

"పర్ఫెక్ట్ రేఖా- యు ఆర్ నాట్ బాడ్- వైయు ఆర్ ఎక్సెప్షనల్లీ గుడ్!"

"క్షణం క్రితం ఎగతాళి చేసారు?" బుంగమూతి పెట్టి అన్నది రేఖ.

"అందమైన యువతులకు ముక్కుమీద కోపం వుంటుంది!"

"అందమైన యువకులలో మోస ప్రవృత్తి వుంటుంది!"

పక పకా నవ్వాడు రవితేజ. అతని నవ్వులో శ్రుతికల్పింది రేఖ.

"అందమైన ఆడపిల్ల, కోటీశ్వరుడు పెద్ద పారిశ్రామిక వేత్త సురేష్‌బాబు ఏకైక పుత్రిక వొంటరిగా వేల మైళ్ళు ప్రయాణించి ఉదయపూర్ వచ్చిందంటే తగినంత కారణం వుండే వుంటుంది!"

"అవును రవితేజా- మా నాన్నగారు చాలా చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆయనకు మీ సహాయం కావాలి"

"సురేష్‌బాబు గారికి ఏ విధమైనచిక్కులు ఎదురవుతున్నాయి?"

"మామూలుగా అయితే ఆయన స్థాపించిన పరిశ్రమలు వ్యాపారాలు ఏ విధమైన వొడిదుడుకులు లావాదేవీలు లేకుండా సాగిపోవాలి కాని కొంతకాలంగా ఆయనకు ప్రతి చిన్న విషయంలోను ప్రతికూల పరిస్థితి ఎదురై చికాకు లెక్కువవుతున్నాయి.

ఆయనకు డబ్బులివ్వాల్సిన వ్యక్తులు సకాలంలో యివ్వటం లేదు. ఆయన నుండి డబ్బు పొందవలసిన వ్యక్తులు త్వరగా యివ్వమని వత్తిడి చేస్తున్నారు.

ఎన్నో ఏళ్ళుగా సాఫీగా నడుస్తున్న ఫాక్టరీలు అకస్మికంగా ఏ కారణం లేకుండా ఆగిపోతున్నాయి."

"మీ నాన్నగారికి శత్రువు లెవరైనా వున్నారా?"

"లేరు. ఆయనకు అజాత శత్రువని పేరున్నది!"

"పారిశ్రామిక వేత్తలతో ఆయనంటే అసూయపడే వాళ్ళెవరైనా వున్నారా?"

"పచ్చగా వున్న వాళ్ళను చూచి వోర్వలేక మనసులో ఎవరైనా అసూయ పడుతున్నారేమో నాకు తెలియదు. నాకు తెలిసి ఎవరూ ఆయన మీద అసూయాగ్రస్తులై వున్నట్లు లేదు."

"మీ నాన్నగారి వలన ఎవరైనా పారిశ్రామిక వేత్తలు గాని వ్యాపారస్తులు గాని నష్టపోయారా?"

"రవితేజా- వ్యాపారాలలో కొందరకు



సవ్యసాచి ఇకలేరు

మనదేశ ఉన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సవ్యసాచిముఖర్జీ లండన్‌లో ఆకస్మికంగా కన్ను మూసారు. ఆయన వయసు 63 సంవత్సరాలు. వాషింగ్టన్ వెళ్ళిన ముఖర్జీ స్వదేశం తిరిగివస్తూ లండన్ విమానాశ్రయంలో గుండెపోటుకు గురయ్యారు. అక్కడి ఆస్పత్రిలోనె ఆయన తుది శ్వాస విడిచారు.

డిసెంబరులో ఆయన ప్రధాన న్యాయమూర్తిగా పదవీ భాధ్యతలు స్వీకరించారు.

భారతీయ న్యాయవ్యవస్థ క్రమశిక్షణకు దృఢమైన చర్యలు తీసుకున్న శ్రీ ముఖర్జీ కలకత్తాలోను, సుప్రీం కోర్టులోను న్యాయమూర్తిగా పనిచేసి అందరి ఆదరాభిమానాలను, ప్రశంసలను పొందారు. అందుకే ఈయన మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటుగా ప్రముఖులు పేర్కొనటం అతిశయోక్తి కాదు!

మోహినీతాండవం

లాభిస్తుంటుంది కొందరకు నష్టం వస్తుంది. ప్రత్యేకించి మా నాన్నగారి వలన ఎవరికో నష్టం వచ్చిందనుకోను."

"రేఖా నన్ను అజ్ఞాతవాసం నుండి బయటకు వచ్చి మీ నాన్నగారికి సాయం చేయమంటావు!"

"మీరు అజ్ఞాతవాసం నుండి బయల్పడ నక్కర్లేదు మా నాన్నగారిని వేధిస్తుందెవరో కనుగొని పరిష్కారం చెప్పండి చాలు."

"అందుకు గురూజీ అనుమతి కావాలి."

"ఆయన తప్పక మీ కనుమతి యిస్తారన్న నమ్మకం నాకుంది."

"గురూజీ గురించి త్వరగా నిర్ణయానికి రావటం పొరపాటు. నిశ్చల సరోవరం లో తెక్కువ అన్నట్టు ఆయన మనసులోని మర్మం గురించి వూహించటం కష్టం రేఖా."

"ఆయన వయసెంత? ప్రపంచంలో ఆయన్ను మించిన కరాటే యోధుడు లేడని విన్నాను."

"అవును! ప్రతాప్ హవేలీలో గురూజీ నా స్థానంలో వుంటే సాంబ కత్తి వేటు తినివుండేవాడే కాదు!"

"అంత వృద్ధాప్యంలో ఆయనకు కంటి చూపు అంత బాగా వుందన్నమాట!"

"గురూజీ వయసు ఎనభై సంవత్సరాలు– ఆయన కంటి చూపు అమోఘం– చత్వారం వదలి యిరవై ఏళ్ళయింది అయినా కంటి చూపును మించిన శబ్దగ్రహణ శక్తి ఆయనకు సొంతం.

గాలిలో ఎగిరి వెళ్ళే పక్షిని అలవోకగా పట్టుకోగలడు. పట్టుకారుతో ఎగురుతున్న దోమ రెక్కను పట్టుకోగలడు.

చిరుగాలి అలల కదలిక విని ప్రశాంత మనస్వితుడై అత్యద్భుత శబ్దగ్రహణ శక్తిని వినియోగించుకోగలడు."

"ఆయన ప్రియ శిష్యులైన మీకు ఆ శక్తి వుందని విన్నాను!"

"వుంటేనేం? అందమైన అమ్మాయి ఎదుట ఆ శక్తి నిరుపయోగమై పరమ మూర్ఖుడైన సాంబ కత్తివేటు తిన్నాను."

నునుసిగ్గు దొంతరలు మనసుమ ముంచివేయగా తలవంచుకుంది రేఖ.

* * * * * *

ఉదయపూర్‌లోని మరో మూలన వున్న చిన్న భవంతి ముందు కారాపాడు చంద్ర. విశాలమైన ఆవరణ మధ్య చంద్రరేఖ ఆకారంలో వుందా భవంతి.

"అన్నా కారు షెడ్‌లో పెట్టేస్తాను– ఇంకేం పనిలేదుగా?"

"లేదు చంద్రా."

భవనం వెనుక వైపున వున్న షెడ్‌లో కారుని పెట్టి వచ్చాడు చంద్ర.

"బౌ బౌ" మంటూ పరుగెత్తుకు వచ్చాయి రెండు పెద్ద అల్సేషియన్ కుక్కలు. రవితేజ చుట్టూ తిరిగి ముందుకాళ్ళెత్తి అతని భుజాల మీదుంచుతూ గారాబంగా మొరగ సాగాయవి.

"అన్నా నువ్వే వేషం వేసినా గుర్తు పట్టగలవు కుశలవులు" చంద్ర మాటలకు చిన్నగానవ్వి.

"కమాన్ బోయిస్– బిహేవ్ యువర్ సెల్ఫ్– జేబులోని హాట్ డాగ్స్ చెరొకటి అందిస్తూ అన్నాడు రవితేజ.

"అన్నా కొంచెం పనివుంది. వస్తా."
అంటూ వెళ్ళిపోయాడు చంద్ర.

భవంతి ముందున్న ఇనుప ఆర్చీ మీద తీగ గులాబీ మొక్కలు పాకి గుత్తులు గుత్తులుగా పూలు పూసాయి.

పంచవర్ణాలలో వున్న గులాబీ గుత్తుల నుండి వీస్తున్న పరిమళాన్ని ఆస్వాదిస్తూ లోపల కడుగెట్టాడు రవి.

"వచ్చావా అన్నా" అంటూ ఎదురైంది పదిహేనేళ్ల అమ్మాయి.

"బిందూ– నా కోసం ఇప్పటిదాకా మేలుకొని వున్నావా?" తాతగా రొచ్చారా?"

"లేదన్నా– ఈ రోజు ఆలస్యంగా వస్తానన్నారు."

"ఇదిగో లిల్లీపూల పొట్లం."
రవి చేతిలోంచి పొట్లం అందుకుంది.

"అన్నా ఎన్ని పనులున్నా లిల్లీపూలు తేవటం మర్చిపోవు" అంటూ ఆప్యాయంగా రవితేజ భుజంమ్మీద చెయ్యి వేసి "ఏమిటన్నా– ఈ కట్టు ఏమిటి– నీకు గాయం ఎందుకయింది?" అని ఆదుర్దాగా అడిగింది.

" కరాటే ప్రాక్టీసులో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి రాయి గుచ్చుకుని చిన్న గాయం అయిందమ్మా!"

"అన్నా– కంటి చూపులేని చెల్లికి మోసం మాటలు చెప్పకు! కరాటే ప్రాక్టీసులో నీకు గాయం అవుతుందా? ఈ ప్రపంచంలో నీతో కరాటేలో పోటీ

చేయగలవా రున్నారా?!"

"హిమబిందూ- ఆప్యాయానికి, అనురాగానికి కంటిచూపు అవసరం లేదమ్మా! నాకీ గాయం ఒక రౌడీ కత్తి పోటు వలన అయింది!"

"అన్నా అయితే శత్రువులు నిన్ను వెంటాడడం మానలేదన్న మాట!"

"లేదమ్మా తెలివి గల శత్రువుకన్నా తెలివి తక్కువ మిత్రుడి వలన ఎక్కువ కీడు అని సామెత ఉంది. నా విషయంలో అలానే జరిగిందీ రోజు."

"అన్నా డాక్టరుగారిచే కట్టు కట్టించుకొని మందులు తీసుకున్నావా? రేఖ ఎలా వుందన్నా?!"

కట్టు కట్టించుకున్నానమ్మా"

"రేఖ?!"

"లావుగా ఎత్తుగా వాతం చేసిన జడల బర్రెలా..."

"నేను నమ్మను. రేఖ చాలా అందంగా వుందని చిన్నన్న చెప్పాడు!"

"మరి తెలిసీ నన్నెందు కడిగావు?!"

"అన్నా నువ్వా అమ్మాయి వలలో పడిపోలేదు గదా?! రేఖ చాలా తెలివి గలదని విన్నాను."

"ఇంకేం విన్నావు!"

"ఏం వింటే ఏంలే. ఇప్పుడు అసలు విషయం గ్రహించాను!"

"ఏమిటి?"

"నువ్వు రేఖను ప్రేమిస్తున్నావు!"

"కండ లూడేట్టు కొరికే కుక్కను ప్రేమించ మంటావా?"

"నన్ను మభ్య పెట్టాలని చూడకన్నా!"

బదులుగా పకపక నవ్వాడు రవితేజ.

"అన్నా తెలివిలో అందంలో, చురుకు తనంలో నీకు రేఖ దీటైనది!"

"ఆగు గుర్రాన్ని కట్టేయి బిందూ.."

"అన్నా- ఇన్నాళ్ళూ నువ్విక్కడ క్షేమంగా వున్నావు. రేఖ తండ్రికి సహాయం చెయ్యాలనే మిషతో ఇక్కడ నుండి బయల్దేరి వెళ్ళబోతున్నావు- పులి నోట్లో తల పెట్టినట్టు ఆపదల వలయంలో చిక్కుకో బోతున్నావు."

"బిందూ నీ అనురాగం నన్ను కవచంలా కాపాడు తుందమ్మా."

"అన్నా మాటలలో పడి నీ భోజనం సంగతి మరచి పోయాను. స్నానం చేసిరా."

రవితేజ స్నానం చెసి వచ్చేసరికి ఆవిర్లు కక్కే చికెన్ బిర్యానీ, సూప్, ఫిష్ ఫ్రై ప్లేట్లలో వుంచి డైనింగ్ టేబిల్‌మీద అమర్చింది.

కంటిచూపు లేదన్న లోపం లేకుండా అన్ని పనులు చేసుకు పోతున్న బిందు వంక ఆప్యాయంగా చూసాడు రవితేజ.

భోజనానికి కూర్చుంటుండగా కుశ లవులు మొరగడం వినపడింది.

"తాతయ్య వచ్చారు" అంది బిందు.

కొద్ది క్షణాల తర్వాత వచ్చిన నానా సాహెబ్, "ఏమ్మా బిందూ వండినదంతా అన్నకె వడ్డించావా? తాతకేమైనా మిగిల్చావా?" అన్నాడు నవ్వుతూ.

"రండి తాతగారూ కూర్చోండి' అంటూ ఆయనకూ భోజనం వడ్డించింది.

"ఉ! అనుకున్నట్టే జరిగింది!" అన్నాడు నానాసాహెబ్.

"గురూజీ మీకు చంద్ర కనపడ్డాడా!"

"ఉహు! నీ కళ్ళల్లో కనపడే మెరుపు చూస్తే రేఖ ప్రపోజల్‌ను వొప్పుకున్నావని తెలుస్తుంది."

"గురూజీ యీ విషయంలో మీ సలహా కావాలి."

"సలహా ఏమిటీ నా అనుమతి యిస్తున్నాను. అయితే నువ్వు బహు జాగ్రత్తగా మసలుకోవాలి."

అభిమన్యుడు వొంటరిగా పద్మవ్యూహం లోకి వెళ్ళినట్టుండకూడదు.

"గురూజీ రణధీర్ అని గూఢచారి విభాగంలో నాతో పని చేసిన స్నేహితుడు, సహచరుడు వున్నాడు. అతని సాయం తీసుకుంటే?"


నమ్మదగిన వాడేనా?

"ఆ... చాలా తెలివిగలవాడు."

ఎక్కువ తెలివిగల వాళ్ళను నమ్మరాదు"

"ఆ విషయం గుర్తుంచుకుంటాను గుర్జూ జీ"

"నీకే ఆపద వచ్చినా కబురంపు. చంద్ర వచ్చి నీ సరసన నిలబడి నీ ఆపదను



పంచుకుంటాడు."

"అలాగే గురూజీ."

"బిందు నీ కోసం బెంగ పెట్టుకుంటుంది. వెళ్ళిన పని అవగానే తిరిగిరా."

తలూపాడు రవితేజ.

* * * * * *

రవితేజ మంచంమీద పడుకున్నాడే గాని నిద్ర రాలేదు. హాలులోని ఫోటో గుర్తొచ్చింది.

ఉదయపూర్‌కు ఉత్తరంగా పద్నాలుగు మైళ్ళ దూరంలో వున్న పురాతన ఏకలింగ్‌జీ ఆలయం ఫోటో అది. కొండ కనుమ పక్క ప్రకృతి రమణీయత కనుల

మోహినీతాండవం

విందు చేసే పరిసరాలలోని ఆ పురాతన శివాలయం ఎంతో మంది శివ భక్తులను ఆకర్షిస్తూ వుంటుంది

కాని ఆ ఫోటో -

శివాలయంపై నల్లని మేఘాలు కప్పుకొని వున్నాయి. అకాల వర్ష సూచకాల్లా కన్పిస్తున్న ఆ నల్లని మేఘాలలో నీరు మచ్చుకైనా లేదు!

అవి పొగ మేఘాలు! దుమ్ము, ధూళి, పొగ, నుసి, విష వాయువులతో నిండి వుంటాయా మేఘాలు.

పాతిక సంవత్సరాలనాడు శివాలయానికి అర కిలో మీటర్ దూరంలో అల్యూమినియం ప్లాంటు స్థాపించినప్పుడు అలజడి చేసారా పల్లె ప్రజలు.

"దేవాలయంమీదకు పొగ వస్తుందేమో?"

"పురాతన పవిత్రాలయం. అపవిత్ర ధూపంతో నిండిపోతుంది.

"శివలింగంమీద పొగ కమ్మితే ప్రళయం వస్తుంది."

"కళ్ళు పోతాయ్."

అంటున్న ప్రజల మధ్యకు వచ్చిన యువకుడు "అరేయి గొర్రెల మందలా ప్రవర్తించకండి. ఫాక్టరీ వద్దంటారెందుకు?

ఫాక్టరీలో పని చేయటానికి బోలెడంత మంది వర్కర్లు కావాలి. మీ పల్లెలో ప్రజలందరికీ పని దొరుకుతుంది. కడుపునిండా తినవచ్చు. నిశ్చింతగా నిద్ర పోవచ్చు.

తొండలు గుడ్లు పెట్టే యీ నేలలో ఏం పండుతుంది? మీరేం తింటున్నారు! ఇన్నాళ్ళకు మీరు నిత్యం సేవించే ఏకలింగ్‌జీ మీమీద కరుణించి సేట్‌జీ కలలోకి వచ్చి "నా ఆలయానికి దగ్గర్లో అల్యూమినియం ఫాక్టరీ స్థాపించు. తిండిలేక అలమటిస్తున్న ప్రజలకు అన్నం పెట్టు.

నీ ఫాక్టరీ నుండి వచ్చే పొగ ధూపంగా. ధూళి విభూదిగా నన్ను పూజిస్తుంటాయి" అని చెప్పి అంతర్థానమై పోయారు. లేకపోతే ఫాక్టరీలు స్థాపించటానికి యీ విశాల భారత దేశంలో సేట్‌జీకి స్థలం దొరకదనుకున్నారా?

మీరు యిలా అలజడి చేస్తున్నారని తెలిస్తే సేట్‌జీ యిక్కడ ఫాక్టరీ పెట్టరు."

ముఖా ముఖాలు చూచుకున్నారు ప్రజలు. పొరపాటయిందని తల లాడించి "సేట్‌జీతో చెప్పి ఫాక్టరీ పెట్టించండి" అన్నారు

తలాడించాడు యువకుడు.

"సేట్‌జీ జిందాబాద్" అంటూ కదిలారు ప్రజలు.

(ఇంకా వుంది)



శంకర్‌నాగ్ స్మృతి

ప్రముఖ కన్నడ నటుడు, దర్శకుడు శంకర్‌నాగ్ ఒక కారు ప్రమాదంలో మరణించారు తన స్వంత చిత్రం ముహూర్త ప్రారంభానికి కారులో సతీ సమేతంగా వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. అనేక రాష్ట్ర, జాతీయ అవార్డులు అందుకున్న శంకర్‌నాగ్ ప్రముఖ నటుడు అనంతనాగ్ సోదరుడే 36 సంవత్సరాళ శంకర్‌నాగ్‌కు "బంద నొందు కలదల్లి" చిత్రం మంచి గుర్తింపును తీసుకు రావటమే కాకుండా జాతీయ అవార్డును కూడా సంపాదించి పెట్టింది. టి.వి.లో ప్రసారమై అందరి ప్రశంసలు పొందిన "మాల్గుడి డేస్" సీరియల్ శంకర్‌నాగ్ దర్శకత్వంలోంచి వెలువడినదే తన స్వంత చిత్రం "ఆక్సిడెంట్" సహా శంకర్‌నాగ్ నటించిన సీతారామ,మూగనసేడు,ఆరాదగయ,గీత, వజ్రముష్టి చిత్రాలు కూడా జాతీయ అవార్డును గెలుచు కున్నాయి 70 పైగా కన్నడ సినిమాల్లో నటించిన శంకర్‌నాగ్ 1985 ఎన్నికల్లో జనతాపార్టీ తరఫున తన సోదరుడితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. శంకర్ మరణంతో కన్నడ చిత్ర రంగం ఒక మంచి నటుడు, దర్శకుడ్ని కోల్పోయింది

"బీనాదేవి" లేని లోటు తీరదు

ప్రముఖ రచయిత 'బీనాదేవి' (భాగవతుల నరసింగరావు) (65) సెప్టెంబర్ 5వ తారీఖున హైదరాబాద్‌లో మృతి చెందారు. వీరి సంతాప సభ ఉజ్వల కళాసమితి, వనస్థలిపురం హైదరాబాదు వారు సెప్టెంబరు 9వ తేదీన చిక్కడపల్లిలో నున్న నగర "కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేయగా విశాఖపట్నం నుంచి శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి సహా పలువురు సాహితీ వేత్తలు పాల్గొన్నారు

శ్రీ ఆర్. వి. ఆర్ చంద్రశేఖరరావు (వి సి ఓపన్ యూనివర్సిటీ) కుమారి వాసిరెడ్డి సీతాదేవి. శ్రీ అబ్బూరి వరద రాజేశ్వరరావు, శ్రీ వాకాటి పాండురంగారావు, శ్రీమతి వోల్గా, శ్రీ శ్రీపతి, శ్రీ అజంతా, శ్రీమతి లీలావతి రాఘవయ్య మొదలైన ప్రముఖులంతా బీనాదేవి రచనల గురించి విపులంగా మాట్లాడి వారు లేనిలోటు తీరనిది అన్నారు.

శ్రీ రాచకొండ 1957లో బీనాదేవిని కలుసుకొన్నారు జిల్లా మునసబుగా ట్రైనింగ్ కోసం భాగవతుల నరసింగరావు (బీనాదేవి) విశాఖపట్నం వెళ్ళారు.

ఆ రోజుల్లో చోడవరం 'బార్ అసోసియేషన్' మంచి పేరు- తెచ్చుకుంది చోడవరం వకీళ్ళు అంటే గట్టి నమ్మకం ఆ చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలకు వుండేదని, 'బీనాదేవి' మంచి' వకీలని, చాలా చమత్కారంగా మాట్లాడేవారని, ఎప్పుడు చూసినా నవ్వుతూ వుండేవారని, మంచి మంచి హాస్య కథలు ఎప్పుడూ చెపుతూవుండే' వారని రాచకొండ కొనియాడారు.

బీనాదేవి చెప్పిన కొన్ని హాస్య కథలను శ్రీ రాచకొండ సంతాప సభలో మళ్ళీ చెప్పారు

అది ఒక చిన్న ద్వీపం ఆ ద్వీపానికి ఒకరాజు, ఆ రాజుకు ఒక అందమైన కూతురు ఆ రాకుమార్తె యుక్త వయస్సుకు వచ్చింది. మంచి రాజకుమారున్ని వేటాడి పట్టుకొని, ఒక శుభ ముహూర్తాన వివాహం నిశ్చయింప బడింది. రాజులు కదా! వివాహాలు అతి వైభవంగా చేస్తారు. రాచ మర్యాదలు అధికంగా వుంటాయి పెళ్ళి రోజు రానే వచ్చింది మగ పెళ్ళివారు చిన్న చిన్న పడవలలో దిగారు వారికి అతి మర్యాదలు చేసి రాకుమార్తె తండ్రి తన ద్వీపానికి ఆహ్వానించి, ఖరీదైన భవనాలలో విడిది ఏర్పాటు చేసారు



భోజన సమయం సమీపించింది. రాజులు కదా! వచ్చిన రెండు వందల మంది మగ పెళ్ళి వారికి, ప్రతి ఒక్కరికి పేరు పేరున మొదటి సారిగా భోజనానికి రమ్మని రాజు తన పరివారంచే కబురు పంపాడు రెండవసారి, మూడవసారి కబురు పంపినా మగపెళ్ళి వారు భోజనాలకి రాలేదు

కారణం ఏమై వుంటుందోనని మరోసారి వాకబు చేయించాడు రాజు నిద్ర పోతున్న నాలుగేళ్ళ బాలుడ్ని పిలవలేదని మగ పెళ్ళివారు అలిగారట ఆ అబ్బాయి నిద్రపోతుంటే ఎలా పిలిచేది అని ఆడ పెళ్ళి వారి తరపున వారు అన్నారు మాకు అవమానం జరిగింది. మేము ఈ వివాహాన్ని రద్దు చేసుకుంటున్నాం అని సామాన్లు సర్దేసుకొని ద్వీపం విడిచి పెట్టి పోవడానికి పడవల దగ్గరకు పోతున్నారు

వెంటనే రాజు తన రాజ్యం కదా! పడవ నడిపే వారికి గట్టిగా హెచ్చరిక పంపించాడు ఎవరైనా సరే వారిని పడవలో ' ఎక్కించుకుంటే తల తీసేస్తానని శాసించాడు రాజు శాసనానికి పడవ నడిపే వారు భయపడి మేము మిమ్మల్ని పడవ ఎక్కించుకోమని మగపెళ్ళి వారితో గట్టిగా చెప్పేసారట.

చుట్టు సముద్రం మధ్యన ఈ ద్వీపం పడవ నడిపే వారు రానంటున్నారు. మగపెళ్ళి వారికి బాగా కడుపులు మాడుతున్నాయి. ఆకలిని భరించలేక పోయి తిరిగి విడిది చేసిన గృహాలకు వచ్చి తప్పై పోయిందని క్షమించండని రాజుని వేడుకొని భోజనాలకి వచ్చారు. వివాహం వైభవంగా జరిగింది. ఈ కథ 'బీనాదేవి' చక్కగా చెప్పారని, ఇలా చక్కని కథలు బీనాదేవి చెప్పేవారని బీనాదేవి లేని లోటు తీరనిదని రాచకొండ విశ్వనాథ శాస్త్రి చెప్పారు.

శ్రీమతి ఓల్గా 'బీనాదేవి' వ్రాసిన నవలల్లోని చమత్కార మాటలు సేకరించి 'సంతాప సభ'లో చదివి వినిపించారు

–"పత్రికా విలేఖరి వార్తలను సేకరించువాడు
ప్రత్యేక విలేఖరి వార్తలను సృష్టించు వాడు "

"కర్ఫ్యూలలో కూడా స్వేచ్ఛగా తిరుగుతాయి కుక్కలు"

"నిజం– పట్టు చీర కట్టుకున్నంత నిజం"


ఇలా ఆయన నవలల్లో హాస్య మాటలు చోటు చేసుకున్నాయి

బీనాదేవి మరణంతో ఒక గొప్ప రచయితను తెలుగుదేశం కోల్పోయింది!

బీనాదేవికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు

–న్యాయపతి రమేష్‌బాబు,

తల్లి మనసు



మధ్య తరగతి వాళ్ళకి పిల్లలకు బడులు తెరవడం పెద్ద గండమనే చెప్పాలి. ఫీజులు కట్టాలి. పుస్తకాలు కొనాలి. పాడైతే బూట్లు కొనాలి. యూనిఫాంలు కుట్టించాలి.

తప్పని ఖర్చులు....

పిల్లల పట్ల పెద్దల బాధ్యతలు....

ఎలా ఈ గండం నుండి బయట పడాలోనని అందరిలాగే ప్రభాకరమూ ఆలోచిస్తున్నాడు. పైగా క్రితం నెల భార్య అనారోగ్యం వల్ల లోటు బడ్జెట్. జీతమొచ్చిన మర్నాడే జేబులు ఖాళీ అయ్యే సగటు జీవితానికి పిల్లల చదువు పెద్ద సమస్యే మరి.

"ఏమిటి ఆలోచిస్తున్నారు? పిల్లల ఫీజుల

మసునూరి పేరయ్యశాస్త్రి

గురించేనా?" భర్తకి టీ కప్పు అందించి ఎదురుగా కూర్చుంటు అడిగింది ప్రభాకరం భార్య పద్మ.

అవు నన్నట్లు తలాడించా డతను. పద్మ భర్త వైపు జాలిగా చూసింది. అప్పుడప్పుడు భర్తకు తెలియకుండా తీసి దాచుకున్న డబ్బులు సైతం ఇంటి పులుసులోనే పడిపోతుంది. తనేమివ్వ గలదు?

ఒక మాట చెప్పనా! "ఏదో స్ఫురించినట్లు హఠాత్తుగా అంది పద్మ.

"ఏమిటి?"

"మొన్నా మధ్య మీ అమ్మగారిని అయిదొందలు అడిగి తీసుకొని– మళ్ళీ యిచ్చేశారుగా. మళ్ళీ అడగండి" అంది.

"పాపం, ఆవిడకున్న ఆస్తే ఆ అయిదు వందలు. అస్తమానూ...."

"ఊరికే అడగటం లేదు కదండీ! రెండు నెలల్లో యిచ్చేద్దురు గానీ!"

ప్రభాకరం ఆలోచించాడు. ఈ పరిస్థితుల్లో బయట అప్పు దొరకడం కూడా కష్టమే? భార్య చెప్పినట్లు చేసేస్తే. ప్రస్తుతం ఈ గండం నుండి బయట పడవచ్చునని పించింది.

"అమ్మా!" పిలిచాడు.

తల్లి కామాక్షి వచ్చింది. "ఏమిట్రా" అంటూ.

"అమ్మ, ప్రస్తుతం పిల్లలకి ఫీజులు కట్టాలి. ఆ మధ్య అయిదొందలు సర్దావుగా! ఆ డబ్బు మళ్ళీ యిచ్చావంటే– రెండు నెలల్లో తిరిగి యిచ్చేస్తాను" అని



కొడుకు అన్నాడో లేదో– ఆమె కంగారు పడి పోయింది.

"నా దగ్గరా.... ఒక్క పైసా లేదు. అప్పుడేదో వుంది కాబట్టి సర్దాను గానీ–ఇప్పుడు నా దగ్గర పైసా లేదు నాయనా!" అంది.

ప్రభాకరం ముఖం చిన్న బోయింది. పద్మ అత్తగారి వైపు గుర్రుగా చూసింది.

ఆ తర్వాత పద్మ, "**అది** కాదండత్తయ్య గారూ! **ఖర్చులో** వున్నారు కాబట్టి అడిగారు. రెండు నెలల్లో తప్పక ఇచ్చేస్తారు." మీ దగ్గర మాత్రం పెట్టిలో పడుండాల్సిందేగా!" అంది.

అంతే. వెంటనే కామాక్షి లేచి తన గదిలోంచి పెట్టె తీసుకు వచ్చింది కోడలు ముందు పెట్టింది. అందులో బట్టలన్నీ తీసి దులిపింది. దాంట్లో డబ్బులు లేవు.

ప్రభాకరం తెల్ల బోయాడు. పద్మ ముఖం తిప్పుకొంది. కామాక్షి బట్టలు సర్దుకొని పెట్టెతో తన గదిలోకి వెళ్ళి పోయింది.

ఆఁ... అయినా ఆవిడ ఇది వరకటి మనిషిగాదు. చాలా మారిపోయారు. బహుశ ఆ డబ్బు మీ చెల్లెలికిచ్చి వుంటారు అయినా ఆ డబ్బులు మాత్రం అప్పుడప్పుడూ మీరుంచుకోమని యిచ్చిన డబ్బులేగా!" నిష్ఠూరంగా అంది.

"పద్మా, ఆవిడ నేమీ అనకు!" అని భార్య మీద చిరాకు పడ్డాడేగానీ, తల్లి ప్రవర్తన అతనికెక్కడా నచ్చలేదు. ఒకరు యివ్వనంత మాత్రాన పనులు ఆగిపోవు గదా! వేరే ప్రయత్నం చేశాడు. పిల్లల ఫీజులు కట్టాడు.

రోజులు గడుస్తున్నాయి.

అనుకోకుండా ఒక రోజు కామాక్షికి అనారోగ్యం చేసింది. వెంటనే హాస్పటల్లో చేర్పవలసి వచ్చింది. డాక్టర్ ఫీజులు.... మందులు జేబులో వున్న డబ్బు ఖర్చు పెట్టాడు. ఆమె పరిస్థితి మరింత క్షీణించిం దన్నారు డాక్టర్లు. ఖరీదైన మందులు వ్రాసిచ్చాడు అప్పుకోసం నానా తంటాలు పడ్డాడు గానీ– ఎక్కడా.

తల్లి మనసు

ఒక్క పైసా దొరకలేదు. ఒకే ఒక ఆశ. తల్లి దగ్గరకు వచ్చాడు.

"అమ్మా!" పిలిచాడు.

ఆమె కొడుకును చూసింది కళ్ళు తెరచి తల్లి నడగాలంటే గుండె కోస్తున్నంత బాధ.... అయినా తప్పని పరిస్థితి...

"నీ దగ్గరున్న అయిదు వందలూ ఎక్కడ పెట్టావమ్మా?" చాలా అవసరం. మళ్ళీ యిచ్చేస్తాను" అన్నాడు కంట తడితో.

అంత అనారోగ్యం లోనూ, ఆ మాటలు విని ఆమె కంగారు పడింది. తల తిప్పేసుకొని, "నా దగ్గర లేవని చెప్పాను కదరా!" అంది నెమ్మదిగా.

లాభం లేదనుకున్నాడు బయట కొచ్చాడు. మందుల షాపు వాడి కాళ్ళా వేళ్ళా పడి మంధులు తీసుకున్నాడు. హాస్పటల్‌కు వచ్చాడు.

కానీ,

డాక్టర్ ఎదురై "సారీ ప్రభాకరం, ఆమెకు ఇవే చివరి ఘడియలు. ఇంటికి తీసుకు వెళ్ళండి" అన్నాడు.

ప్రభాకరం నిర్ఘాంత పోయాడు. తల్లి దగ్గరకు వచ్చాడు. ఆమె డొక్కలు ఎగరేస్తోంది. ఆమె పిలిచినా పలకడం లేదు. కనీసం చూడటం లేదు. పద్మ, పిల్లలు మంచం అంచున కూర్చుని ఏడుస్తున్నారు.

ప్రభాకరం కొడుకును పిలచి, "బాబూ! ఈ మందులు షాప్‌లో ఇచ్చేసిరా" అని పంపాడు, తన స్నేహితులకు కబురు పంపాడు. వారు రాగానే తల్లిని ఇంటికి చేర్చాడు. బంధువులకి తెలియ పరచాడు. చెల్లిలి దగ్గరకు మనిషిని పంపించాడు తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో కామాక్షి తుది శ్వాస విడిచింది.

తెలవారింది. కామాక్షి మరణ వార్త ఊరంతా వ్యాపించింది.

ప్రభాకరం ఒక మూల ఏడుస్తూ కూర్చున్నాడు.

"ఎందుకు అలశ్యం! అంతిమ యాత్రకు సిద్ధం చెయ్యండి" ఎవరో పెద్ద మనిషి అరిచాడు.

ప్రభాకరం జేబులు తడుము కున్నాడు.పైసా లేదు. ఈ పరిస్థితిలో కూడా అప్పు చేయవలసి వచ్చిన తన దౌర్భాగ్యపు పరిస్థితికి తనపై తనకే కోపం.

ఇంతలో –

"ప్రభాకరం మీ అమ్మగారు పోయారటగదా! ధైర్యంగా వుండు. నిన్న ఏదో పనుండి విజయవాద వెళ్ళి– ఉదయం వచ్చేసరికి ఈ వార్త." బాధగా అన్నాడు ప్రక్కింటి రమణయ్యగారు.

రమణయ్య గారంటే కామాక్షికి ఎంతో అభిమానం. అన్నయ్యా! అన్నయ్యా! అని పిలిచేది. అదే చెప్పి ఆయన బాధపడ్డాడు.

ఆయనే మళ్ళీ అన్నాడు.

చూడు నాయనా! ఇంకా ఆలస్యం దేనికీ. ఇదిగో ఈ అయిదు వందలు తీసుకో! ఈ అయిదు వందలు నేనిస్తున్నవి గాదు. ఎప్పుడో మీ అమ్మే వుంచమని ఇచ్చింది. నా అంత్య క్రియల సమయంలో అయ్యో, తల్లి పోయిందనే వాడు బాధ పడాలి గానీ– ఎలా ఈ గండం నుంది బయట పడాలని నా కొడుకు బెంగ పడకూడదని ఈ డబ్బు ఇచ్చింది. పైగా– ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని ప్రమాణం కూడా వేయించుకొంది నాయనా!" అని అయిదు వందల కాగితాన్ని అతని చేతిలో పెట్టారు రమణయ్య.

ఆ కాగితాన్ని చూసి బావురు మన్నాడు ప్రభాకరం. తల్లి శవంపై పడి చిన్న పిల్లాడిలా ఏడుస్తూ "అమ్మా! నన్ను క్షమించు– నన్ను క్షమించమ్మా" అని అంటున్నాడు. అతని కడుపులోని బాధ కన్నీటిగా కరగి బయటకు రావడమే మంచిదన్నట్టుగా అందరూ చూస్తూ నిలబడ్డారు. అంతిమ యాత్రకు ఏర్పాట్లు జరుగుతూనే వున్నాయి. కాలం కరుగుతూనే వుంది. అతనేడుస్తూనే వున్నాడు.

○

ఓజోన్ పొర వల్ల మొక్కలకి నష్టం

గంధక ద్విఆమ్ల జనితము (సల్ఫర్ డై అక్సైడ్), నత్రజని, ఓజోన్‌లు కలిసి మొక్కల పెరుగుదలపై (మనిషిపై కూడా) అననుకూల ప్రభావాన్ని నెరపుతాయని మాస్కో ప్రకృతి పరిసర– జలవాతావరణ పరిశోధనాలయ శాస్త్ర వేత్తలు కంప్యూటర్ సాయంతో కనుగొన్నారు. నత్రజని ద్విఆమ్ల జనితము అతి తక్కువ హానికరంకాగా. గంధక ద్విఆమ్ల జనితము అంతకంటె ఎక్కువ హానికరమని ఓజోన్, అన్నిటికన్నా పెద్దదని యూ అధ్యయనాలలో వెల్లడయింది అల్ట్రావైలెట్ సూర్య వికిరణ పాటువల్ల గాలిలో ఓజోన్ శాతం పెరగడంతో కిరణజన్య సంయోగక్రియ తీవ్రత బాగా తగ్గి పోతుందని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు సూర్య వికిరణాన్ని కవచంలా అడ్డుకుని భూతలాన్ని కాపాడే కర్తవ్యాన్ని ఓజోన్ పొర నిర్వర్తిస్తున్నది. అయితే వాతావరణ మందలి ఓజోన్ పొర మరీ మందమై కిరణజన్య సంయోగ ప్రక్రియకు అత్యావశ్యకమైన సూర్యకిరణ ప్రసారాన్ని అతిగా అడ్డుకొనడం వల్ల జరిగే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది

వెండి తెర బుల్లి తెర


సవాల్ మీద సవాల్

అమీర్‌ఖాన్, సల్మాన్ ఖాన్‌లు యువతరం తారలలో ప్రముఖంగా ఇప్పుడు నిలుస్తున్నారు. గుణాల విషయంలో ఏమో గాని, పోలికలలో ఇద్దరికి సమానత్వం ఉంది. అమీర్ తండ్రి తాహిర్ హుస్సేన్ ఎన్నో హిట్ సంగీత చిత్రా లందించిన నిర్మాత. అలాగే సల్మాన్ తండ్రి సలీమ్ రచయిత. ఇద్దరూ ఒకే తరహా చిత్రాలలో నటించటం, పారితోషికం కూడా ఒకే విధంగా తీసుకోవటం జరుగుతూ వుంది. కాని ఈ ఇద్దరు నటులతో చిత్రాలు తీయాలని అనేక మంది నిర్మాతలు ఆశించినా, వీరిద్దరూ ససేమిరా అంగీకరించుట లేదు. ఎవరికి వారు తామే నంబర్ వన్ అనే అహంతో ఉన్నారని, అందువల్లనే వీరిద్దరితో – కలిపి చిత్రం తీసే అవకాశం కలుగుట లేదని బొంబాయి సినీ జనం వాఖ్యానిస్తున్నారు

"కాయర్" టైము

భారతీయ దర్శ కులలో ప్రముఖంగా చెప్పుకో దగ్గ వ్యక్తి యం యస్ సత్యు. జ్ఞాన్ పీఠ్ అవార్డ్ రచయిత తక్కళి శివశంకర్ పిళ్ళై నవల ఆధారంగా "కాయర్" సీరియల్ నిర్మాణమైంది. ఈ సీరియల్ మంగళవారం రాత్రి 9 గంటల కార్యక్రమాలలో ప్రసారం కావల్సి ఉండగా, దూరదర్శన్ వారు ఆ సమయాన్ని 9-50కి మార్చటం పట్ల అసంతృప్తిని వెలిబుస్తున్నారు యం. యస్. సత్యు. స్క్రిప్ట్‌ను పరిశీలించిన కమిటీ 9 గంటల ప్రసారానికి అనుమతించి, ఇప్పుడు ఏవో కారణాలు చూపుతూ అభ్యంతరం తెలుపటం వల్ల, ఈ సీరియల్ ఆశించిన ప్రజా ప్రయోజనం పొందదని భావిస్తున్నారు దర్శకుడు.





సల్మాన్‌ఖాన్ సరసన కరిష్మా నటిస్తోంది ఇస్మాయిల్ ష్రాఫ్ ఈ చిత్ర దర్శకుడు

చిత్రాలలో రాజ్ మనుమరాలు

రాజ్‌కపూర్ తన కుమారులను మాత్రమే సినీ రంగంలో ప్రవేశ పెట్టాడు తన కుటుంబ సభ్యులలో స్త్రీలను ఈ రంగంలోకి ప్రవేశ పెట్టడం విషయంలో అంత ఆసక్తి ప్రదర్శించే వాడు కాదని కొంతమంది అనుకుంటుంటారు. కాని రాజ్‌కపూర్ మనుమరాలు కరిష్మా కపూర్ ఓ హిందీ చిత్రంలో కథా నాయికగా నటిస్తోంది. రణ్‌ధీర్ కపూర్, బబితల కుమార్తె కరిష్మా. బప్పీసోని నిర్మిస్తున్న "నిశ్చయ్" చిత్రంతో యువ నటుడు

సంగీత మాధురీ

ఇప్పటి వరకు గ్లామర్ పాత్రలను పోషించిన మాధురీ దీక్షిత్, ఇక నుండి పాత్రకు ప్రాముఖ్యం గల చిత్రాల లోనే నటిస్తానంటోంది పారితోషికం ఎంత? హీరో ఎవరు? వంటి ప్రశ్నలతో నిర్మాతలను వేధించ కుండా ఓ కొత్త నిర్ణయం తీసుకుంది మాధురి "సంగీత్" చిత్రంలో మాధురి పాత్రను ఏ ప్రేక్షకుడూ మరువలేడని భావిస్తున్నారు ఈ చిత్రంలో గుడ్డిదానిగా, ఆ పాత్రలో వాస్తవికత కోసం మాధురీ ప్రత్యేకంగా తయారు చేయబడిన కాంటాక్ట్ లెన్స్‌ను వాడిందని తెలిసింది ఈ లెన్స్ వాడటం వల్ల కళ్ళు మంటలు పుట్టినా ఏమాత్రం చెదరకుండా షూటింగ్ కొనసాగించిందట మాధురీ దీక్షిత్! అభిమానులు చిరకాలం గుర్తుంచుకో గలిగే పాత్రలు చేయటంలో ఉన్న ఆనందం మరెందులోను ఉండదని విశ్వసిస్తోందీ నటి!

–జాహ్నవిమిత్ర



సీరియల్

ప్రణయవల్లరి

యర్రసంట్ల వరలక్ష్మీదేవి

<u>ఇంతవరకూ సాగిన కథ-4 :</u> నాటకాలకు పెట్టుబడి పెట్టే రామకృష్ణ, నాటకాల డైరెక్టరు-యాక్టరు అయిన గణపతి స్నేహితులు. నాటకాల్లో హీరోయిన్‌గా వేసే రజనికి సినిమా పిచ్చివుండటంతో రామకృష్ణ ప్రేమించటం మానేస్తాడు. నవనీత అనే టీచరు రామకృష్ణ ప్రేమను తిరస్కరిస్తుంది. అలహాబాద్‌లో లా చదివేందుకు వెళ్లిన రామకృష్ణకు- సిన్హా, రబిన్ స్నేహితులవుతారు. సిన్హా తన చెల్లెల్ని పెళ్లి చేసుకోమని రామకృష్ణను అడుగుతాడు.

నవనీత కిటికీప్రక్కనే కూర్చుంది. రామకృష్ణ ఆమె ప్రక్కన కూర్చున్నాడు. నవనీత మర్యాదకివాళ్లిద్దరి మధ్యన ఓ సంచి పెట్టింది. బండి కదలిపోతూంటే ఏదో ఆలోచిస్తూ కిటికీలోంచి బయటకు చూస్తూంది.

"నవనీతగారు! నేను మీతో రావడంవల్ల మీకేమి ఇబ్బంది లేదుకదా? ఉంటే చెప్పండి. మరో పెట్టెలోకి పోతాను. ఏమీ అనుకోనులెండి" అన్నాడు రామకృష్ణ ఆమెఆలోచనను గమనించి.

నవనీత మొదట చాల ఆశ్చర్యపోయింది - ఇతడికి ఇంత సభ్యత తెల్సునా అని. తరువాత తమాయించుకుని చిరునవ్వుతో -

"మంచివారే! నే నొక్కర్తినే ఇంత దూరం, అందులో రాత్రి ప్రయాణం ఎలా చేయడమా అని జంకుతుంటే మీ సహాయం లభించింది. నేనెంతో సంతోషిస్తున్నానంటే నమ్మండి" అని జవాబిచ్చింది.

నవనీత సంతోషించింది అన్న దాంట్లో సందేహం లేదు. ముఖ్యంగా

/గత సంచిక తరువాయి/

సంవత్సరం గడిచినా రామకృష్ణ తన పేరును జ్ఞాపకముంచుకున్నందుకు, ఎంతో హాయిగా ఉంది మనస్సుకు. అయినా స్త్రీసహజమైన ఉబలాటంతో అడిగింది.

"మీకు నా పేరు ఎలా తెల్సు?"

"అదేమిటండి - ఆనాడు విశాఖ బీచ్‌లో నేను అడిగినప్పుడు మీరేకదా చెప్పేరు - మీ పేరు నందివాడ నవనీత అని, బి.ఎస్.సి. పాసయేరని."

"సంవత్సరం పైన గడచినా ఇంకా నా పేరు జ్ఞాపకం ఉంచుకున్నారే!"

"మీరు ఇన్నాళ్లు నాపేరు మరువలేనిది, నేను మిమ్మల్ని ఎలా మరచిపోగలను చెప్పండి?" ఆమె కండ్లలోకి ప్రేమగా చూస్తు రామకృష్ణ అడిగేడు.

నవనీత సిగ్గు ఆవరించగ రెప్పలు వాల్చి చిరునవ్వుతో ఊరుకుంది. రామకృష్ణకు ఫస్టుక్లాసు బోగీలో, ట్రెయిన్ ప్రయాణం అయితే, లేకుంటే ఎయిర్ ప్లేన్‌లో ప్రయాణం చేయడం అలవాటు. అంతేగాని ఎప్పుడు ఇరుకైన ఈ బల్లల పెట్టెలో ప్రయాణం చేయలేదు. అట్లాంటి రామకృష్ణకు ఈ రెండవ తరగతి బల్లల కంపార్టుమెంట్, అందమైన నవనీత ప్రక్కన ఉండడంచేత, ఎయిర్ కండిషన్డు కోచ్‌లా ఉంది. రామకృష్ణ ఏ ఇబ్బంది పడడంలేదు. పైగా అతడి మనస్సు ఉల్లాసంగా ఉంది.

అలా ఓపావుగంట మరేమాటలు లేక ప్రయాణం సాగింది. రామకృష్ణ చేయి మాటి మాటికి జేబులోకి పోయి తిరిగి వచ్చేస్తుండడం కనిపెట్టిన నవనీత "రామకృష్ణగారు! మీకు సిగిరెట్టు కాల్చుకోవాలనుంటే కాల్చుకోండి. నాకేమి ఇబ్బంది కల్గదు"అంది చిరునవ్వుతో.

"చాలా థ్యాంక్సండి - నా బాధను ఇట్టే కనిపెట్టేసేరు. అయితే మీ అనుమతితో ఇది కాలుస్తాను" అని జేబులోని సిగిరెట్టు ప్యాకెట్టుతీసి ఓ సిగిరెట్టు ముట్టించేడు. అప్పుడు అతడికి మరీ హాయిగా ఉంది.

అది రెండవ తరగతి పెట్టె జనతా తైపుది. ఒక వరుసలో నవనీత, రామకృష్ణ, ఓ ముసలాయన కూర్చున్నారు. ఎదుటి వరుసలో ఓ నలుగురు యాత్రికులు కూర్చున్నారు. బీహారి వాళ్లలా ఉన్నారు. సింహాచలం పోతున్నారు. వాళ్ల యాత్ర కబుర్లలో వాళ్లున్నారు.

"ఇందాక స్టేషన్‌కు వచ్చిన మీ అన్నయ్య స్టీలు ప్లాంటులో పనిచేస్తున్నారా? మీ కెంతమంది అన్నదమ్ములండి?" అని రామకృష్ణ సంభాషణకు ఉపక్రమించేడు.

"అతనే నాకన్న పెద్దవాడు. స్టీలు ప్లాంటులో స్టోరుకీపరుగా పనిచేస్తున్నాడు. అతడికి ముగ్గురు పిల్లలు. నా తరువాత ఇద్దరు తమ్ముళ్లు, ఒక చెల్లెలు న్నారు. ఒక తమ్ముడు ఇంటర్ చదువుతున్నాడు. మిగతా ఇద్దరు హైస్కూల్లో చదువుతున్నారు. మా నాన్నగారు సెకండరీ గ్రేడు టీచరుగా పనిచేసి రిటైరయేరు. మహారాణీ పేటలో మా తాతగారు కట్టించి, మా నాన్నగార్కి వదిలి పెట్టిన ఓ పెంకుటింట్లో మేము ఉంటున్నాము. నేను విశాఖలో బి.ఎస్.సి. చదివి, విజయనగరంలో బి.ఇడి. చేసి ఇప్పుడు విశాఖలో పంతులమ్మగా పని చేస్తున్నాను. నా స్కూలు ఏదో మీకు బాగా తెల్సు. ఇదీ నా జీవిత సంగ్రహం. మరి మీ సంగతి మీ కిష్టముంటేనే చెప్పండి. కాలక్షేపంగా వింటాను"అని నవ్వుతూ అంది.

రామకృష్ణ కాస్త తికమక పడ్డాడు. కాస్త ఆలోచించి చెప్పేడు.

"మా నాన్నగారు నాకు పదిహేనేళ్ల వయస్సప్పుడు పోయేరు. నే నొక్కణ్ణే సంతానం. మా నాన్నగారు ప్లీడరు. ప్రస్తుతం నాకు, మా అమ్మకు గార్డియన్ నా మేనమామ నరసింహంగారు.



అతడు గత జన్మలో హిరణ్యకశిపుడు రెండి [illegible]లో ప్రహ్లాదుగా [illegible] [illegible] పెట్టు[illegible] నా శ్రీహరి జపం రుచించక. అతడు బహిష్కరించబట్టే, ఇంత దూరం పోయి చదువుకోవల్సి వచ్చింది ”

“మీది శ్రీహరి జపం అయ్యుం డదు, శ్రీమతి కోసం జపం కాబోలు.”

“అంత నిందవెయ్యకండి నా శ్రద్ధా భక్తులను గ్రహించండి.”

నవనీత ఓరగా చూసి, సంగతి గ్రహించి ఓ చిరునవ్వును ప్రసాదించింది.

“మరి మీ మేనమామగారు విశాఖ లోనే ఉంటున్నారా?”

“విశాఖ ఏమిటండి - మా ఇంట్లోనే, ద్వారకానగర్‌లో ఉంటు న్నాడు మా నాన్నగారు పోయేక మా మంచిచెడ్డలు చూసే వాళ్లెవరు లేరని విశాఖకు వచ్చి. మా ఇంట్లోనే ఉంటున్నాడు. పేరు నరసింహం - వృత్తి క్రిమినల్ ఎడ్వకేట్. నన్నెప్పుడు దోషిగ పరిగణించి క్రాస్ ఎగ్జామిన్ చేస్తుం టాడు అతని కాఠిన్యాన్ని భరించలేక, అతని కూతుళ్లిద్దరు పెండ్లిండ్లు చేసు కుని దూరంగా పోయేరు. అతని ఒక్కగానొక్క కొడుకు ఇంజినీరై, ఇండి యాలో ఉండడానికే భయపడిపోయి, కెనడా పారిపోయేడు. ఆఖరికి నా మేన మామకు దొరికిపోయింది నేనే” అని నిట్టూర్చేడు.

నవనీత ఇతని మాటల్లోని వెంకిత నాన్ని గ్రహించి,

“మీరు బుద్ధిగ చదువుకుని పరీక్ష పాసయితే మీ మేనమామగారు మీకు పెండ్లిచేసి, మంచి ఉద్యోగం కోసం మీరు దూరంగా వెళ్లిపోయినా ఏమీ అనరు.”

“జ్ఞానులు మీలాంటి వారు చెప్ప బట్టే, ఆ ఆశతోనే ఈ అరణ్యావాసం అలహాబాదులో చేస్తున్నాను ”

“పాపం!”

ఇద్దరు సన్నగా నవ్వుకున్నారు. కాస్సేపు గడిచింది రాత్రి ఎనిమిది గంటలు కావస్తాంది రామకృష్ణకు, ఆకలి వేసింది కాని ఆ ప్రస్తావన తేవ డానికి మొగమాటపడజొచ్చేడు. ఆఖరికి మొగమాటం కన్నా ఆకలే జయించింది.

“నవనీతగారు! మీరు మరోలాగను

కుళ్ళుమోతు పండ్లు

గ్రీకు కవయిత్రి శాఫో ఒక విషాద గీతంలో వ్రాసినట్లు, మూడే మూడు ఎర్రని, పక్వమైన, అందరి చేత విస్మరిం చబడిన ఆపిల్ పండ్లు ఒక చెట్టు మీద మిగిలాయి

ఉన్నట్లుండి విసురుగా వీచిన గాలి వేగానికి మూడు పళ్లూ రాలి పోయాయి. ఖర్మం చాలక అవి ఒకే చోట పడ్డాయి ఒక దాన్నొకటి తోసుకోడం, తన్నుకోడం, తిట్టుకోడం, కొట్టుకోడం సాగించాయి. దాన్ని ఇదీ, దీన్ని అదీ నెట్టుకుంటూ, చివరికొక పిట్ట దగ్గరికి వెళ్లి తీర్పు చెప్ప మని అడిగాయి.

“నేనెలా తీర్పు చెపుతానూ? మీరు ముగ్గురూ ఒక చోటికెలా వచ్చారో, మీరు దేని కోసం దెబ్బలాడుతున్నారో నాకేం తెలుసు? నాకు తెలిసిందల్లా మీరు కుళ్లిపోయిన కుళ్లుమోతు పండ్లనీ మీరు తగవులాడిన కొద్దీ కుళ్లిపోతారనీ, పొండి, పొండి - తీర్పు చెప్పాలట తీర్పు!.....

అని పిట్ట ఎగిరి పోయింది.

ప్రణయవల్లరి

కో కపోతే నాదో చిన్న రిక్వెస్టు”

“దానికేం - చెప్పండి.”

“మరేం లేదు - నా బాస్కెట్‌లో ఓ డజను పూరీలు, అరకేజి బంగాళ దుంపకూర, అరడజను అరటి పండ్లు, నాలుగు ఏపిలు పండ్లు, ఫ్లాస్కు నిండా పాలు మా పినతల్లిచ్చింది. మీరు కాస్త సహాయంచేస్తే ఆ తినడం అనే పని పూర్తి చేద్దామనుంది ”

“మీ మాట సరే కాని, నామాట కాస్త వినండి మావాళ్లు నాకో పెద్ద మిన పరొట్టి, కొబ్బరి పచ్చడి, ఉల్లి పచ్చడి, ముగ్గురు మనుష్యులకు సరిపడేంత ఇచ్చేరు. మీరు నాకు సహాయంచేస్తే, నేను మీకు సహాయపడగలను.”

“సరే అలాగే కానీండి,” అని రామ కృష్ణ తన బాస్కెట్‌ను నవనీతకు అందిం చేడు. బాస్కెట్ నుండి రెండు ప్లేట్లను తీసి ఇద్దరి మధ్యన పెట్టి, వారిరువురు తెచ్చుకున్న పదార్థాలను రెండు ప్లేట్ల లోను సర్దింది నాకెక్కువ అయిపో [illegible]ందంలో [illegible] అయిపోయిం దంటు, ఒకం ప్లేటులోని పదార్థాలను వేరొకరి ప్లేటులోకి వేసుకుంటు, ఎలాగో ఇద్దరు కాస్త ఎక్కువే తిన్నారు. ఫ్లాస్కు లోని పాలను ఇద్దరు రెండు గాజు గ్లాసు లను బుట్టలోనుండి తీసి, అందులో పోసుకుని త్రాగేసేరు.

“మీ బాస్కెట్ బాగుందండి. అందులో ప్లేట్లు, గ్లాసులు, మంచి నీళ్లు, పాలు అన్ని పెట్టుకున్నారు ఏ ఇబ్బంది లేకుండ. ఇట్లాంటి బుట్ట ఉంటే యాత్రలు చేసి రావచ్చు” అని మెచ్చు కుంది నవనీత.

“మీరు డేటు చెప్పండి, నేను ఇట్లాంటి రెండు బాస్కెట్లను తెస్తాను. దక్షిణ భారతదేశం యాత్రలే కాక ఉత్త రదేశ యాత్రలకు పోదాం?” అని గడు సుగా రామకృష్ణ అడిగేడు.

“మరో ఇరవై ఏళ్ల తరువాత ఈ ప్రశ్న వేయండి - అప్పుడు చెప్తా ”

“సరే జ్ఞాపకముంచుకోండి తప్పక మిమ్మల్ని అప్పుడడుగుతా.”

“మీరు పట్టిన పట్టు విడవని విక్ర మార్కుడిలా ఉన్నారే!” అని నవ్వే సింది.

7

నవనీత ఆ ప్లేట్లను, గ్లాసులను కడిగి తీసుకుని వచ్చి ఆ బుట్టను సర్దు తుంటే, రామకృష్ణ హాయిగా సిగిరెట్టు కాల్చుకుంటు కూర్చున్నాడు

తరువాత కొంతసేపు ఇరువురు అల హాబాదు గురించి, భిలాయినగర్ గురించి మాట్లాడుకున్నారు.

“అయితే అలహాబాదు చాల చక్కని నగరమంటారు?”

“నిస్సందేహంగా- కాని అక్కడ భవ నాలు తీరు, భాష , సంస్కృతి మన హైదరాబాద్ నగరాన్ని జ్ఞప్తికి తెస్తాయి చాలమట్టుకు మహమ్మదీయుల సాంప్ర దాయమే కనిపిస్తుంది.”

“మరి కాశీ క్షేత్రాన్ని సందర్శిం చేరా?”

“నాలుగు నెలల క్రితం నేను నా స్నేహితులతో కలసి వెళ్లేను. ఊరేమి

బాగులేదు. అక్కడ ఉన్నన్ని సందులు మరెక్కడా నేను చూడలేదు. ఓ రిక్షా మాత్రమే వెళ్లగలదు. ఎదురుగా మరో రిక్షా వస్తే ఇబ్బందే, ఆ సందులలో."

"నేను విన్నాను - అది పవిత్రమైన యాత్రాస్థలమే గాని, ఊరు చాల పురాతనమైందని, చూడడానికి మరేమి గొప్పగా ఉండదని."

"ఒక్కటి మాత్రం చాల బాగుంటుంది. ఆ గంగా తీరం, అక్కడున్న ఘాట్‌లు చూడావల్సినవే. చాల పెద్ద కట్టడాలు, అక్కడ నుండి నది లోనికి ఎన్నో తీరైన, చాల పొడవైన మెట్లు. ఆ ఘాట్‌ల పేర్లు గమ్మత్తుగా ఉంటాయి. మణికర్ణిక ఘాట్, హరిశ్చంద్ర ఘాట్ లాంటివి. ఆ ఘాట్‌ల వద్ద ఓ ప్రక్కగ శవాలను కాలుస్తుంటారు. మరో ప్రక్కన దశాహముల వంటి శ్రాద్ధకర్మలు చేస్తుంటారు. ఎక్కడ చూసిన శివాలయాలే. జనసందోహం ఇంతా అంతా కాదు."

"రాత్రి పగలు ఆ తీరాన్న శవాలు అలా కాలుతుంటాయిట - చాల భయానకంగా ఉంటుంది కదండి!"

"మా నాన్నగారు చనిపోయిన నాటి నుండి నాకు శవాన్ని చూడడమన్నా, శ్మశానమన్న చాల భయంగ ఉండేది. అట్లాంటిది నాకు కాశీ క్షేత్రం చూసిం తరువాత ఆ భయం పూర్తిగా పోయింది. కొన్ని వందల శవాలు అలా ఘాట్‌ల వద్ద కాలుతుంటే చూసేను. మొదట్లో చాల భయోత్పాతంగా ఉన్నా క్రమేపి ఆ భయం సడలి, పుట్టుట, కాలక్రమాన గిట్టుట కొరకే అన్న వేదాంత సత్యం తట్టి, ఆ దృశ్యాలన్నీ మామూలుగానే గోచరించేవి నాకు, నా స్నేహితులకు"

"ఏమో బాబు! నేను మాత్రం చూడలేను."

"ఆ పట్టణానికి వారణాసి అన్న పేరు ఎలా వచ్చిందంటారు? మీరు టీచరు కద చెప్పండి?"

"చంపేసేరు - నాకు సైన్సు, లెక్కలు తప్ప హిస్టరీ బొత్తిగా రాదు."

"సరే - నేను చెప్తాను వినండి. ఆ పట్టణం గంగానది యొక్క రెండు పాయలు మధ్యన వుంది. ఉత్తరాన వరుణ నది, దక్షిణాన అసి నది. ఆ రెండు పేర్ల కలయికే వారణాసి. మెచ్చుకోండి మరి."

"గుడ్ - నాకు తెలియని విషయాన్ని చెప్పేరు."

"థ్యాంక్యూ ఫర్ యువర్ ఎప్రీసియేషన్" అని నవ్వుతూ అన్నాడు రామకృష్ణ.

నవనీత హాయిగా నవ్వేసింది. అతని దృక్పథం విశాలమౌతున్నందుకు నవనీతకు మనస్సులో సంతోషంగ ఉంది. అతను తనకు ఏమీ కాకపోయినా, ఈ సంతోషం ఆమెకు ఆశ్చర్యకరంగానే ఉంది.

ఇలా మాట్లాడుకుంటుండగ ఇద్దరు క్రమేపి నిద్రవచ్చి కునుకుపాట్లు పడ

జొచ్చేరు. ఆఖరికి కన్నులు మూతపడ్డాయి. కాస్సేపటికి టిక్కెట్టు కలెక్టరు వచ్చి టిక్కెట్టు అడిగేవరకు నవనీతకు తెలివిరాలేదు. తెలివొచ్చి చూసేసరికి తన భుజం మీద తలవాల్చి రామకృష్ణ నిద్రపోతున్నాడు. అతడి మీద కాస్త జాలి కలిగి, తనకు తాను, సిగ్గుపొంది, అతడ్ని కదిపి లేపింది. తెలివి రాగానే రామకృష్ణ ఆమెమీద వాలి నిద్రపోయినందుకు కాస్త సిగ్గుపడ్డాడు.

"ఐయామ్ సారి!" అని నవనీతకు చెప్పుకున్నాడు.

ఆమె బ్యాగునుండి టిక్కెట్టు తీసి టి సి కి అందిస్తూ, రామకృష్ణను తలతో టి. సి.ని గమనించమని తెలియజేసింది.

గతుక్కుమని రామకృష్ణ చేతిని జేబులోనికి పోనిచ్చి, మళ్లీ ఏమనుకున్నాడో, టిక్కెట్టును తియ్యకుండానే చేతిని బయటకు తీసేసేడు. ఆమె టిక్కెట్టును చెక్‌చేసి, ఆమెకు తిరిగిచ్చివేసి రామకృష్ణ వైపు తిరిగి -

"మిస్టర్! మీ టిక్కెట్టు ఇవ్వండి" అన్నాడు టి.సి.

రామకృష్ణ మెల్లగ 'టిక్కెట్టు ఉన్నదండి' అనేసేడు.

టి సి.కి కాస్త సందేహం కల్గింది. మనిషిని చూస్తే ఖరీదైన బట్టల్లో పెద్ద మనిషిలా ఉన్నాడు - మరి టిక్కెట్టు అడుగుతే ఉన్నదంటాడు గాని, చూపించడేం?

"మిస్టర్! దయచేసి ఆ టిక్కెట్టు చూపిస్తారా?" కాస్త కటువుగానే అడిగేడు నవనీత ఆశ్చర్యంతో రామకృష్ణనే చూస్తూంది.

మరి చేసేదేమి లేక రామకృష్ణ మెల్లగ జేబులోనికి చేతినిపోనిచ్చి తాపీగా జేబులోని ఫస్టుక్లాసు టిక్కెట్టుని తీసి టి సి కి అందించేడు. ఆ టిక్కెట్టుని చూసి టి.సి. ఆశ్చర్యపోయేడు. రామకృష్ణ పిచ్చివాడేమోనని సందేహం కల్గి అతడిని తేరిపార చూసేడు టి.సి.

"అదేంటిసార్ - ఫస్టుక్లాస్ టిక్కెట్టు తీసుకుని ఈ సెకండ్ క్లాసు ఇరుకు పెట్టెలో ఎక్కేరు?" అన్నాడు టి.సి.

నవనీత మరింత ఆశ్చర్యపోయి, చాల శ్రద్ధగా రామకృష్ణను గమనించింది. అప్పుడు ఆమెకు సంగతి అర్థమై, హృదయం వెచ్చనై, చిరునవ్వు కల్గింది.

"మరేం లేదండి - ఫస్టుక్లాస్‌లో బెర్తు దొరక్క, మా బంధువులు ఇక్కడ కనబడితే పెట్టె ఎక్కేసేను" అన్నాడు రామకృష్ణ నింపాదిగా.

"మంచివారే నండి - ఫస్టుక్లాస్ పెట్టంతా ఖాళీగా నుంటే అలా అంటారేమిటి?" అని అప్పుడు అందమైన నవనీతను గమనించి, "ఊ - ఇంతకీ మీ ఇష్టం" అని సన్నగ నవ్వుకుంటూ అక్కడ నుండి కదలిపోయేడు.

రామకృష్ణ కాస్త ఇరుకునపడ్డాడు. సిగ్గుతో కూడిన చిరునవ్వుతో నవనీత వైపు తిరిగేడు. నవనీత ఇతడి ముఖంలోకి చూస్తూ -

"అదేమిటండి - అంత డబ్బుపోసి ఫస్ట్‌క్లాస్ టిక్కెట్టుకొని, ఎందుకండి ఈ ఇరుకు సెకండు క్లాసు పెట్టెలో ఇబ్బంది పడటం?" అని నిలదీసి అడిగింది.

"ఈ పాటిదానికే? ఆనాడు మహా ఋషులు కష్టమని తెలిసినా కూడా ఒంటికాలిమీద నించుని తపస్సెందుకు చేసేవారో మీరు చెప్పండి?" అని ఎదురు ప్రశ్న వేసేడు.

"అయితే ఇది కూడ ఓ తపస్సేనన్న మాట?" ఓ ప్రక్క నవ్వు వస్తూన్నా, తీక్షణంగా చూస్తూ అడిగింది.

రామకృష్ణ ఆమె కళ్లల్లోకి సూటిగా చూసి, నవ్వేసి ఊరుకున్నాడు.

"చూడండి రామకృష్ణగారు! మనం మానవులం. అందున ఈ యుగంలోన్ని సామాన్యులం. మనకి అంతటి మోక్షం యింత త్వరగా లభించదు. ఎందు కనవసరంగా ఈ ఇరుకుపెట్టెలో బాధ పడతారు. అందుకే నా మాట విని, మంచివారు కాబట్టి, వచ్చే స్టేషన్‌లో ట్రెయిన్ ఆగగానే ఫస్టుక్లాస్‌లోకి మారి పోయి, హాయిగ నిద్రపొండి" అని నవనీత బోధించింది.

రామకృష్ణ చాల జాలిగా ఆమెవైపు చూసేడు, తనని అండమాన్సుకి బహి ష్కరిస్తున్నట్లు బాధపడిపోయి. నవనీత అతడి ముఖాన్ని చూచి, అతడి చిలి పితనాన్ని గ్రహించి, వస్తూన్న నవ్వును

ప్రణయవల్లరి

అణచిపెట్టి అంది

"ఈ సలహాలో నా స్వార్థం కూడా ఉంది సుమండి. మీరు వెళ్లిపోతే మీ జాగా నాకు కలిసొస్తే నేను నడుంవా ల్చొచ్చని. ఏం రామకృష్ణగారు?"

"అంతేనంటారా? నేను వెళ్లిపోవ ల్సిందేనంటారా?"

"మీరు నన్ను అపార్థం చేసుకోవద్దు మనిద్దరి సౌఖ్యం కోరే నేనీ రిక్వెస్టు చేసేను" అని చిరునవ్వుతో అంది.

"సరే - మీ మాటే వింటాను. కాని నాదో చిన్న రిక్వెస్టు. మీరూ ఇక్కడ ఇబ్బంది పడే బదులు, మరోలా అనుకోకపోతే, నామీద నమ్మకముంచి నాతో రాకూడదు?" కాస్త మొహ మాట పడ్తూనే అడిగేడు.

నవనీత గంభీరంగా రామకృష్ణ ముఖంలోకి చూసింది.

"రామకృష్ణగారు! మీరంటే నాకు చాలా నమ్మకముంది. అంతే కాదు గౌర వము ఉంది. కాని మీతో ఫస్టుక్లాసులో ప్రయాణం చేసేటంత అదృష్టవంతురా లను కాలేదింక. ఇంతకి ఈ రెండవ తరగతి పెట్టెలో ప్రయాణం చేయడం నాకు అలవాటే. మీకు ఇబ్బంది కల్గి నంతగా నాకుండదు. అందుకే మీరు నామాట మన్నించితే, నేను సంతో షిస్తాను."

"సరే మీ ఇష్టమే కానీండి నేను వచ్చే స్టేషన్‌లో ఫస్టుక్లాసు పెట్టెలోకి మారతాను లెండి. కాని నాదో చిన్న కోరిక - తెల్లవారగానే మీ కంపెనీ కోసం, మళ్లీ నేనిక్కడకు వచ్చేస్తాను. అప్పుడు మీరు అభ్యంతరం పెట్టకుండ, నా స్థలం నాకిచ్చెయ్యాలి. ఏం ప్రామిస్ చేస్తారా?" అని చెయ్యి చాపేడు.

రామకృష్ణ తనకోసం ప్రాకులాడు తున్నాడని, తన కంపెనీ అతనికి ఆనం దాన్ని కల్గిస్తున్నదని తెల్సిన నవనీత హృదయం స్పందించింది.

"ఐ ప్రామిస్", అని మెల్లగా రామ కృష్ణ చేతిమీద తన చేతిని వేసింది. రామకృష్ణ చిలిపిగ తన చేతిని ఆమె చేతిమీదుగ మూయబోయేడు. నవనీత సన్నగా నవ్వుతూ - "రాముడు మంచి బాలుడు" అని మెల్లగ తన చేతిని తీసే సుకుంది.


రాత్రి తొమ్మిదయింది. దుర్గ్, వాల్తేరు ట్రెయిన్ మహాసముండ్ స్టేష న్‌లో ఆగింది. వెంటనే రామకృష్ణ నిల్చుని నవనీత వినేట్లుగా గాఢంగా నిట్టూర్చి, తన సూట్‌కేస్‌ని బాస్కె ట్‌ని తీసుకుని విచారంగా "మరి వెళ్లొస్తానండి" అని కదిలేడు.

"శుభం!" అని మరి నవ్వు ఆపుకో లేక నవనీత గలగల సెలయేర్లులా నవ్వే సింది.

రామకృష్ణ వదలిపెట్టిన స్థలంలోనే తన జాగాలోని, తన చిన్న హోల్డాలుని పరచుకుని సర్దుకుని పడుకుంది. రామ కృష్ణ చిలిపితనాన్ని, మమతని తలచు కొంటూ నిద్రపోయింది.

రామకృష్ణ ఫస్టుక్లాస్ పెట్టె ఎక్కి విశాలమైన బెర్తుమీద తన సూట్‌కేస్ నుండి దుప్పటి తీసి పరచి, ఎయిర్ పిల్లోని పెట్టుకుని పడుకున్నాడు. నవనీత సౌందర్యాన్ని ఆమె చక్కని స్వరాన్ని, అందమైన నవ్వుని తలచుకొంటూ నిద్ర పోయేడు.

రామకృష్ణ తెలివి వచ్చేసరికి భళ్లున తెల్లవారింది. రిస్టువాచి ఆరు గంటల సమయం తెలుపుతూంది. ప్రొద్దున్న కార్యక్రమం ముగించుకుని తన పెట్టెను





ఒకసారి హైద్రాబాదుకు కొంచెం దూరంలో వున్న ఒక ఊళ్లో సన్మాన సభలో డైరెక్టర్ దాసరి- యాక్టర్ జమున కలిసి- రెండు కార్లమీద- బయలుదేరారు మొదటి కారులో జమున, సన్మాన కార్యకర్తలు వుండగా- రెండో కారులో దాసరి, అతని శిష్యబృందం ప్రయాణం చేస్తున్నారు, రెండు కార్లు జమున ఇంటి నుండి బయలుదేరి- గేటు దాటాయో లేదో దాసరిగారి కారుకు "ఎండు పుల్లల కట్టెలతో" ఒక ముసలావిడ ఎదురుగా రావడం కన్పించింది! అప్పుడు సాయంత్రం 5-30 అయింది పైగా వేసవి కాలం వెంటనే దాసరి "ఈవేళ సన్మానం సక్రమంగా జరగదు ఏదో అవాంతరం వస్తుంది చూడండి!" అన్నారు అంతే ! కార్లు సిటీ బార్డర్ దాటాయో లేదో ఆకాశం మేఘావృతమైంది ఫెళ ఫెళార్భాటాలతో ఉరుములు మెరుపులు ప్రారంభమై- కుండపోత వర్షం మొదలైంది ఏకబిగిన చేసిన గాలివాన ధాటికి- దాడికి- కరెంట్ ఫెయిల్ అయింది

అంతే!

కార్యకర్తలు కారుల్లో

కార్లు బురదల్లో !!

సాధన

సర్దుకుని, పార్వతీపురం టౌను స్టేషన్‌లో బండి ఆగగానే రామకృష్ణ మళ్లీ నవనీతున్న పెట్టెలోకి వచ్చేడు.

నవనీత అంతకుముందే లేచి వీలైనంత మట్టుగ ఆ పెట్టెలోనే ముస్తాబై కూర్చుంది, ప్రక్కన స్థలంలో ఓ బ్యాగును పెట్టి. ఆమెకు తెల్సు రామకృష్ణ మళ్లీ అన్నట్లు వస్తాడని, తన జాగా అడుగుతాడని. అలాగే రామకృష్ణ వచ్చేడు - "గుడ్ మార్నింగ్!" చెప్తూ.

సర్దుకుని, ప్రక్కనున్న బ్యాగును తీసి చోటిచ్చింది చిరునవ్వుతో. ఆ ప్రక్క స్టేషన్‌లో ఇడ్లీ, కాఫీ తెప్పించేడు రామకృష్ణ. ఇద్దరు తీసుకున్నారు.

నవనీతకి రామకృష్ణను ఎన్నో ప్రశ్నలు వేయాలనిపించింది. అతడి తల్లిదండ్రుల గురించి ఎన్నో వివరాలు తెల్సుకోవాలని కుతూహలం కల్గింది. కాని వ్యక్తిగతమైన ప్రశ్నలు వేస్తే, అతడు తనని అపార్థం చేసుకోవచ్చని ఊరుకుంది.

అలాగే రామకృష్ణకు నవనీత గురించి ఎన్నో విషయాలు తెల్సుకోవాలనుంది. కాని ఆమె తను ప్రశ్నిస్తే మళ్లీ ఫార్‌వర్డ్ అయిపోతున్నాడనుకుంటుందని జంకి, ఆ ప్రస్తావన ఎత్తలేదు. ఇరువురు తమకు తాముగా ఇంటి విషయాలు వెల్లడించలేదు. నవనీత ఒక విషయ్యం మాత్రం తెల్సుకోగల్గింది - అదీ రామకృష్ణ చాలా ధనవంతుడని.

అతడు తనను స్కూలు వద్ద వెంబడించినప్పుడు, కొత్త ఫియట్ కారులో వచ్చేవాడు డ్రైవ్ చేసుకుంటూ. వేసుకున్నవి ఖరీదైన దుస్తులు. అతడి వద్దున్నది అరిస్టోక్రేట్ ప్లాస్టిక్ మోల్డెడ్ సూటుకేస్, అతడి వద్దనున్న బుట్ట కాశ్మీరు బెత్తుతో అల్లిన అందమైన ఓవల్ ఆకారంలోని బుట్ట మనిషి రూపురేఖలు కూడా మంచి ధనిక వర్గ కుటుంబంలోని వాడికి మల్లేవున్నాయి.

అలాగే రామకృష్ణకూడా నవనీత గురించి కాస్త గ్రహించగల్గేడు. ఆమె కట్టుకున్న హాఫ్ వాయిల్ చీర, చేతికున్న ఒక జత సన్నటి బంగారుగాజులు, మరో రెండు మట్టి గాజులు, వాలుగ వేసుకున్న జడ, సామాన్యమైన చెప్పులు, ఆమె దిగువ మధ్యతరగతి స్టాటస్‌ని తెలియ జేస్తున్నాయి. కాని ఆమె అందం, పలుకు, నవ్వు, భాష, ఆమె ఉన్నత సంస్కారాన్ని, మనోవిశాలతను ఎరుక పరుస్తున్నాయి. ఆమె చదువుకున్నదని ఆమె చూపే తెలియపరుస్తుంది. ఆమెపై ఇంటి భారం యుండుంటుందనుకున్నాడు. ఆమె అందమొక్కటే కాదు, ఆమె మాట్లాడే తీరు ఆమె ప్రతి కదలిక ఎంతో ఆకర్షణీయంగా రామకృష్ణకు తోచేయి. అలా ప్రక్క ప్రక్కల కూర్చుని మాట్లాడుకోవడంలో ఏదో అనిర్వచనీయమైన ఆనందానుభూతిని పొందేరు ఇరువురు.

"మీరు ఎన్ని సంవత్సరాలుంటారు అలహాబాదులో?"

"నేను చదువుతున్నది మూడేళ్ల కోర్సు. ఇప్పుడు ఒక సంవత్సరమే గడిచింది. మరో రెండేళ్లు కష్టపడితే ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి. పట్టాలు లభిస్తాయి."

ప్రణయవల్లరి

"ఎలా చదువుతున్నారు? క్లాసు వస్తుందా?"

"సరిగ్గా పంతులమ్మలా అడిగేరు?"

"అయ్యో! నేనేమి తప్పుగా అడగ లేదు కద?" కొస్త నొచ్చుకుంది.

"ఛ ఛ! ఏం తప్పులేదు. నా చదువులో కుతూహలం తెలియజేస్తున్నారు, టీచరులా అనుకున్నానంతే. నా కాలేజి లెక్చరర్లు ఎవరేనా మాట్లాడుతే ఇలాగే అడుగుతారు, క్లాసు వస్తుందా అమ్మాయి అని - అంతే!" అని నవ్వేసేడు.

"అలాగా" కుదుటపడ్డది.

"ఫస్టుక్లాసు తెచ్చుకోవాలి - లేకపోతే ఆ డిగ్రీలకు విలువ వుండదు" అన్నాడు.

"చదువయేక ఏదైనా ఉద్యోగంలో చేరుతారా?",

"నాకు స్వేచ్ఛగాబ్రతకాలనిఉంటుంది ఎటువంటి కట్టుబాట్లను సహించలేను. ధనార్జన నా ఆశయం కాదు. గౌరవంగా జీవించడమే నా ధ్యేయం. అందుకే మానాన్నగారికి మల్లే విశాఖలో మా ఇంట్లోనే ఉండి లా ప్రాక్టీసు చేస్తాను, జిల్లా కోర్టులో నమోదయి."

నవనీత ఏదో ఆలోచిస్తూ కాస్సేపు మౌనం వహించింది.

"ఏమిటలా ఉండిపోయేరు?"

"ఏమి లేదు - ఒకరిమీద ఆధారపడకుండా స్వేచ్ఛగ బ్రతుకగల్గడం ఎంత అదృష్టం అనుకుంటున్నా."

"అనుకుంటాం గాని ఏ జీవిత విధానంలోను పూర్తి స్వేచ్ఛ ఉండదు. లాయరు క్లయింట్లపై ఆధారపడవలసుంటుంది. కోర్టుల అధికార పరిధిలో వ్యవహరించవల్సి ఉంటుంది."

"అది వేరు. ఆర్థిక, మానసిక స్వేచ్ఛ గురించి ఆలోచిస్తున్నా."

"ఆర్థిక స్వేచ్ఛ, మన తృప్తి హద్దులపై ఆధారపడుతుంది." అన్నాడు రామకృష్ణ.

"అఫ్‌కోర్స్!" అని నవనీత నిట్టూర్చింది.

"మరి మీ జీవిత ధ్యేయమేమిటి?"

నవనీత ఆశ్చర్యపోయి అతడి ముఖంలోకి చూచింది.

"నాదా ? వెరీ సింపుల్. మా నాన్నగారి ధర్మమా అని బి.ఎస్.సి., బి.యి.డి. పట్టాలను పుచ్చుకున్నాను. సెకండరీ స్కూల్లో టీచరుగా చేరేను. ఆడదాన్ని గనుక సామాజిక రక్షణ కోసం తప్పని సరిగా వివాహం చేసుకోవాలి. తరువాత ఉద్యోగం చేస్తూ, సంసారం చేయాలి - అంతే!"

"మరి మీ భావాలు?"

"ఈ విధమైన జీవిత సరళిని అంటిపెట్టుకొనే ఉంటాయి."

ఈసారి నిట్టూర్పు విడవడం రామకృష్ణ వంతయింది.

తరువాత ఇరువురు సినీమాల గురించి, తెలుగు సాహిత్యం గురించి కాస్సేపు చర్చించుకున్నారు. సమయం తెలియడంలేదు. వాల్తేరు స్టేషన్ దగ్గరపడుతోంది.

"నవనీతగారు! ఈ బండి ఇంత త్వరగా విశాఖపట్నం చేరకపోతే ఎంత బాగుణ్ణు."

"మీకేం - ఫస్టుక్లాసులో హాయిగా పడుకుని ప్రయాణం చేసేరు, కాబట్టి ఎన్ని రోజులైన ఇబ్బంది లేదు. మరి నా సంగతో? ఈ ఇరుకుపెట్టెలో కాళ్లు, చేతులు ముడుచుకుని పడుకోవడంలో మజా మీకేం తెల్సు? ఎప్పుడు యింటికి చేరుదామా, ఎప్పుడు వేడి నీళ్ల స్నానం చేసి ఈ ఒళ్లు నొప్పులు పోగొట్టుకుందామా, అని నేననుకుంటుంటే - మీరేమో ఇంకా ప్రయాణం చేస్తే బాగుండును అనుకొంటున్నారు - బాగుంది!" అని చిరునవ్వుతో అంది.

"నిన్న రాత్రి నేను చెప్పినట్లు వింటే మీకీ బాధ ఉండకపోనుగ. కావాలని మీరీ బాధ తెచ్చుకున్నారు."

"చూడండి రామకృష్ణగారు! దేనికైన అర్హత, యోగం అన్నవి ఉండాలి ఆ రెండు నాకింక కలగలేదు."

"మీ కిష్టమైతే ఆ రెండు మీకు కల్గకపోవు."

"నేనుముందుగఅనవసరంగకలలు కననండీ" అంది ఏదో ఆలోచిస్తూ.


ట్రెయిన్ వాల్తేరు స్టేషన్ చేరింది. అందరు వారి వారి సామాన్లను ఎత్తించేరు.

"నవనీతగారు! మళ్లీ ఎప్పుడు కలుద్దాం?" నేనీ ఊరులో నెల పదిహేనురోజులే ఉంటాను. వచ్చే నెల 22వ తారీఖున తిరుగు ప్రయాణం కలకత్తా మెయిల్లో."

"రామకృష్ణగారు! నన్ను క్షమించాలి. మనం కావాలని ముందుగ ఏర్పాటు చేసుకుని కలిసే కన్న, దైవికంగా ఇలా కలసిన కలయికలోనే ఆనందముంది. అట్లాంటి కలయిక కోసం యెదుర్చు చూస్తాను. వస్తా మరి." అని నవనీత చకచక నడుచుకుంటూ వెళ్లిపోయింది.


రామకృష్ణకు ఆమె జవాబు చాల అసంతృప్తిని, అశాంతిని కల్గించింది. ఆమెయందు చిరుకోపం కల్గకపోలేదు. నిట్టూర్చి టాక్సీలో ఇంటికి బయులుదేరేడు.

[ఇంకా వుంది]



ఉద్ధారకులు!

ప్పాడాల్సింది కొడుకేగాని - కూతుళ్ళకేం బాధ్యతుంటుందమ్మా? అసలు మేం కూతుళ్లకు మాత్రం ఏమంత యిచ్చాం. పెద్దాళ్లిద్దరికీ తలో లక్షే గదా? మూడో పిల్లకి అక్షింతలైనా వెయ్యలేదూ. ఒక్కగానొక్క వంశోద్ధారకుడని - నాలుగైదు లక్షలుండే ఈ డాబా మీకే యిస్తిమి; రెండు లక్షల ప్రావిడెంట్ ఫండ్ దఖలు పరిచాం;



పోలవరపు శ్రీహరిరావు

"ఇది చాలా అక్రమం, అన్యాయం."

"ఏమైనా అనండి - నా యింట్లో ఇంకో క్షణమైనా మీరుంటానికి వీల్లేదు - అంతే."

"అట్లాగంటే ఎట్లాగమ్మా! అటు మీ అత్తయ్యేమో మంచం బట్టి లేవటంలేదు; నేను బక్కెట్ నీళ్లు మోసే ఓపికలేని బక్కవాణ్ణి - గుండె జబ్బు - ఆయాసం."

"అందుకే - మీరు బతికినంతకాలం ఈ ఘూల్సులూ ఖర్చులు భరిస్తూ, గాడిద చాకిరీ చేసేందుకు కుదరదంటున్నా - ఖచ్చితంగా! ఎంతకాలం మానెత్తెక్కి కూచ్చుంటారూ? లక్షలు కట్నాలు తవ్వుకెళ్లిన కూతుళ్లున్నారుగా - కొడుకే చూడాలా కలకాలం??"

"ఎంత కాలమైనా తల్లిదండ్రుల్ని ఆఖరికి పెన్షన్ సమ్మరీగా సరెండర్ జేయించి వచ్చిందంతా వ్యాపారానికంటూ నీ భర్తే తీసుకునే!! అన్నీ పొందిన కొడుకూ కోడలూ ఈ అవసానదశలో గెంటేస్తే ఆ దేవుడు కూడా క్షమించడమ్మాయ్ - ఆఁ!"

"ఆ దేవుడే దిగొచ్చి చెప్పినాసరే

మిమ్మల్ని కలకాలం భరించడం మా వల్లగాదు. నే తెచ్చుకున్న కట్నం మీ అబ్బాయి వ్యాపారానికి తీసుకుని ఈ, డాబా నా పేర రాయించి యిచ్చా రనేది మర్చిపోకండి. ఇది నా యిల్లు. మీరిక్కణ్నుంచి తెల్లారేసరికి వెళ్లిపో యారో సరే - లేకపోతే పనిమనిషితో పేడనీళ్ళు జల్లించి గెంటేస్తా- ఊ - నా కెవడడ్డొస్తాడో చూస్తా"నని ఉరిమింది, గర్జించింది.

ఏరి కోరి మేనకోడల్ని తెచ్చి ఒక్క గానొక్క సుపుత్రుడికి కట్టబెట్టి - సర్వా ధారాలూ అప్పగించినందుకా రాజమ్మ 'సుప్రీం కోర్టు తీర్పు'' లాగా ప్రకటించి తలుపులు వేసుకుంది. డాబాముందరి వసారాలో - కుక్కి మంచంలో మూలుగు తున్న భార్య కాంతమ్మకు చిరుగుల శాలు వాను మరోసారి సవరించాడు సూర్యా రావు. కన్నీటిని కందువాతో తుడు చుకుంటూ చింకి చాపమీద పడుకున్న సూర్యారావుకు ఆ రాత్రి శివరాత్రే అయింది.

తనకు తండ్రి తాతల ఆస్తిపాస్తుల

ఉద్ధారకులు!

నేవి ఏమీ సంక్రమించకున్నా - తన్ను పెద్ద ఉద్యోగం చేస్తూ సంపాదించినవన్నీ పిల్లల పెంపకాలకూ, విద్యలకూ, పెళ్లి ళ్లకూ 'దర్జాగా' ఖర్చు చేశాడు. వంశో ద్ధారకుడూ, తలగొరివి పెట్టేవాడూ ఈ గోపాలం ఒక్కడే గదా అని మొత్తం పది లక్షల వరకూ ముట్టజెశాడే గాని - తమకంటూ ఏమీ మిగుల్చుకోలేదు.

నిజానికి కూతుళ్లకి సంక్రమింపజే సింది - కొడుక్కు దక్కిందాంట్లో అయి దోవంతు కూడా వుండదు. పెద్ద వాళ్లి ద్దరికీ తలో లక్షా కట్నం గాక, పది పది హేను వేల వరకే కానుకలకూ, లాంఛనా లకూ ఖర్చు చేశారు. కోడలు రాజమ్మ కాపరానికి రావడంతో - "పెళ్లిళ్లు చేసి, తొలి పురుళ్లు పోశాక కూతుళ్లింక పిలిస్తే తప్ప పుట్టింటికి రారాదు.'' అనే కొత్త శాసనం అమల్లోకి వచ్చింది. ఆడపిల్లల రాకపోకలకూ, పూజా పున స్కారాలకూ, ఆనవాయితీలకూ మా తర్వాత వాడే బాధ్యుడు గదా అని - చేతనైందంతా సంక్రమింపజేసినందుకు గోపాలం "ఇలా అంటాడేం?!" అని విస్తుపోటం తప్ప ఏం చెయ్యగలరా వృద్ధులూ??

మూడో ఆడపిల్ల రజని విషయం మరో కథ. కాలేజీలో చదివేప్పుడే ఓ కుర్రాడితో ప్రేమ నిచ్చిపుచ్చుకుం దట. అతనికి ఉద్యోగం రాగానే "పెళ్లా డతాము" అని కన్నవారి ఆగ్రహానికి గురైంది. "కులాంతర వివాహంతో మా తలలు నరక్కు" అని అన్నావదినెలు ఖండించారు. ఆ బిడ్డ అంతకంటె పౌరు షంతో అలిగి - అప్పటికప్పుడు కట్టుబట్ట లతో బయటికి వెళ్లిపోయింది. మర్నాడే ప్రేమించుకున్న వాళ్ల పెళ్లి జరిగిందని అంతా చెప్పుకుంటుంటే తెలిసింది.

****

అర్ధరాత్రివేళ ఈదురుగాలితో వాన జల్లు.

సూర్యారావు చాలాకాలంగా మడ

వీక్లీ పోస్ట్

"ఓ హెన్రీ" కథ

ఫిబ్రవరి 22, 1956 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నుండి 28-9-90 సంచికలో ప్రచురించిన "ఓ హెన్రీ" గురించి విపులంగా వ్రాసినందుకు నాకెంతో ఆనందంగా ఉంది.

పాత రోత అని తెలుగులో అంటే ఓల్డ్ - గోల్డ్‌గా భావించే నాకు ఆంధ్ర సచిత్ర వారపత్రిక గోల్డ్‌గా భావిస్తున్నాను. ఇలాటి మంచివి ప్రచురించి పఠనాసక్తి కలిగిస్తున్నందులకు మీకు హృదయ పూర్వక ధన్యవాదాలు.

తురగా సీతారామయ్య
హానవాయిపేట-533103

దసరా
సంపుటి: 83, సంచిక: 6, 28-9-1990

ఆం.స.వా. పత్రిక (దసరా సంచిక) సాంతం చదివాను! చెప్పొచ్చే దేమిటంటే- కొండ నాలిక్కి మందేస్తే వున్ననాలిక కూడా వూడినట్లు "సాహితీ పజిల్- టిట్‌ఫర్ టాట్" శీర్షికలు పూర్తిగా తీసివేశారే అని బాధ! మీకిది న్యాయమా!ధర్మమా! కథలెక్కువగా వేస్తున్నారు!వో.కే! సీరియల్స్ విషయం!మోహినీ తాండవం, సాగరమథనం" మటుక్కి కుతూహలం+ విశిష్టత సంతరించుకున్నాయి (కుంటున్నాయి). ఫిరబి (అయినప్పటికి) మా (నా)బోటి నిరుద్యోగుల కుపయుక్తమైన 'పజిల్స్' వారంవారం విధ్యకుండా ప్రచురించండి! ప్రచురించగలరు! అని విశ్వసిస్తున్నాను!

'డెంటల్ హెల్త్‌క్విజ్' వెరీఫైన్!, 'వెండితెరపై కుటుంబ సభ్యులు'', 'ఓ హెన్రీ కథ' పత్రికకే హైలైట్!

గొడవర్తి సూర్యమోహనరావు, ముంగండ

తలుపెట్టి తలదిండుగా వాడుకుంటున్న పాత జంబుకానాను తీసి - భార్య మంచంమీద జల్లుపడకుండా వసారా కమ్మీకి వ్రేలగట్టాడు. తన చింకి దుప్ప ట్నికూడా ఆమెకు కప్పి - మంచాన్ని పూర్తిగా వెనక్కి, గోడకంటా జరిపాడు. కోళ్లు కూసే వేళగ్గాని వాన తగ్గిపోలేదు.

డాబాలో పిల్లలతో సహా అందరికీ తలో గదీ కేటాయించినా - యింకా రెండు గదులు ఖాళీగానే వుంటయ్. అయినా - గత వేసవి నుంచీ తలిదం డ్రులీ వసారాలోనే తలదాచుకుంటూ, భోజన భాజనాలకైనా లోపలికి వచ్చే అనుమతి లేక అవస్థలు పడుతున్నా రని తెలిసినా వంశోద్ధారకుడు భార్యను మందలించలేదు; కనీసం తల్లిదండ్రులను పలకరించడం కూడా యిష్టం లేనట్టు సంచరిస్తున్నాడు.

అలాంటివాడు - ఇప్పుడు భార్యను గద్దించి తమకు కనీస సౌకర్యాలు కల్పి స్తాడనే ఆశలడుగంటాయి. అసలు - గోపాలం సంప్రదింపులేకుండా రాజమ్మ ఇలాంటి "తుది నిర్ణయం" ప్రకటించి వుండదు!!

తెల్లవారాక ఏమి చెయ్యాలి? తర్వాత కొడుకు మీద మనోవర్తంటూ పాపర్ దావా వేసినా - అత్తేలే దాకా ఎలా ఎక్కడ బతకాలి? సమస్య విష మించిన సుడిగుండంలా సూర్యారావును ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

యధా ప్రకారం పని మనిషి పాల పేకెట్లతో సహా వచ్చి గంట పైనే గడి చింది. కాఫీ వాసనా, పిల్లల గారాల కబుర్లూ తెలుస్తూనే వున్నయ్. కాని - ఈ ముసలాళ్లకు రోజూలాగా కాఫీ అయినా అందించే సూచనల్లేవు!

గత్యంతరం లేకపోయినా - యింత కంటె "హీనం"గా - "దేహీ" అంటూ - ఈ పంచలో బదకడానికి సూర్యారావు లోని "రిటైర్డ్ ఆఫీసర్" ఆత్మాభిమానం అంగీకరించలేదు. ఓ నిర్ణయానికి వచ్చి - దంత ధావనాలూ, మొహాలు కడ గడం వంటి నిత్యకృత్యాలు పూర్తి చేశాడు. భార్య మోమును కూడా తుడిచి, నుదుట కుంకుమబొట్టు పెట్టి - గబగబా బయటికి నడిచాడు.

మళ్ళీ సినిమాల్లో భాగ్యశ్రీ



భాగ్యశ్రీ మళ్ళీ సినిమాల్లోకి వస్తోంది కొంతమంది ఒత్తిడిపై మళ్ళీ ఆమె ఈ నిర్ణయం తీసుకుందట. కాని సినిమాల్లో తమ కోడలు నటించటం యిష్టం లేదు అత్తమామలకు అయినా భర్త వాళ్ళకు నచ్చచెప్తున్నాడు తన భార్య మీద ఈగ కూడా వాలనివ్వనని వాగ్దానాలు చేస్తున్నాడు భర్త ప్రోత్సాహంతోనే భాగ్యశ్రీ మళ్ళీ సినిమాల్లోకి వస్తోందేమో అనిపిస్తోంది, అతని హడావుడి చూస్తుంటే తను ఎవరికైనా చేదా! కాదు కోస్తుంటే ఎవరు మాత్రం నటించవద్దని అంటారు చెప్పండి!

రోడ్డు కవతల "నాయర్ టి బంక్" ఉండడం తమకు చాలా సందర్భాలలో వరప్రసాదమే అయింది. సూర్యారావు స్ట్రాంగ్ కాఫీ తాగి, ఓ గ్లాసుతో స్పెషల్ మిల్క్ తీసుకువచ్చి భార్యకు తాగించాడు. ఖాళీ గ్లాసు తిరిగి ఇచ్చి వస్తూనే ఓ ఆటో బేరమాడితె చ్చాడు. ఆ డ్రయివర్ సాయంతో భార్య నెక్కించి, కుక్కి మంచం కింద వున్న పాతసూట్ కేస్‌తో తనూ ఎక్కి రైలు స్టేషన్‌కు ప్రయాణం సాగించాడు.

****

"ఇంత కాలానికి ఈ కూతురిల్లు గుర్తు వచ్చిందా" అంటూ సకల మర్యా దలూ చేసిన పెద్ద కూతురూ, "ఎంత కాలానికి మామీద దయకలిగిందీ!" అని గౌరవించిన పెద్దల్లుడూ - రెండో రోజుకే మొహాలు మాడ్చుకున్నారు.

"అమ్మమ్మా, తాతయ్యా" అంటూ చేరువైన పిల్లల్ని శాపనార్థాలు పెడుతూ అవతలికి లాక్కెళ్లారు.

ఆ మర్నాటి రాత్రే "ఏదో దయతో వచ్చారనుకున్నాం - తొందరగా దయ చెయ్యమనడం మంచిదోయ్! నాల్రోజు లుంటే - డాక్టర్లూ మందులూ అన గలు!!" అని అల్లుడు అమ్మాయితో అనడం వినిపిస్తూనే వుంది.

తర్వాత రెండో కూతురింటి కెళితే - అలా మూన్నాళ్ల ముచ్చటైనా దక్క లేదు. రెండో జాములోనే ఆ కూతురు కుండబద్దలు గొట్టింది. "బాగున్నంత కాలం కొడుక్కీ, కోడలికీ చాకిరీ చేసి, పెన్షన్‌తో సహా దోచబెట్టి - ఇప్పుడు మాతో చాకిరీ చేయించుకో డాని కొచ్చారా అన్నారు మా ఆయన" అంది. మళ్లీ "మా వారిప్పుడే ఆఫీసు నుంచి ఫోన్ చేశారు. వారి చెల్లెలి మరిది పెళ్లి కిప్పూటే బయల్దేరాలి - పెట్టెలు సర్ది రెడీగా వుండమన్నారు" అనేసింది

****

అప్పటికే రిస్టువాచీ, ఉంగరాలు, నగలూ, దారి ఖర్చులకూ మందులకూ పళ్లూ, బిస్కెట్లకూ ఖర్చయిపోయాయి.

రెండో కూతురింటినుంచి బైట పడేసరికి సూర్యారావుకు శూన్యమే గమ్యంగా తోచింది.

కాటికాపరిగా వున్న హరిశ్చంద్రు డికి చంద్రమతి పయ్యెద చాటునున్న మాంగల్యం తోచినట్టుగా - కాంతమ్మ కంఠ సీమలో పసుపుతాడుకు మిగిలివున్న మాంగల్యం అగుపించింది. కృష్ణవేణీ పరీవాహక ప్రదేశాల్లో పుట్టి, పెరిగి,

మీకు తెలుసా!

అన్నీ ఇన్‌స్పెక్టర్ పాత్రలే!

ఇంతేజార్‌లో హీరోగా నటించిన జగదీష్‌రాజ్ 1952లో సి.ఐ.డి.లో ఇన్‌స్పెక్టరు పాత్ర ధరించాడు. అప్పటి నుంచి 144 చిత్రాల్లో ఇన్‌స్పెక్టర్ పాత్రే వేశాడు . ఇలా ఒకే పాత్రను యిన్ని చిత్రాల్లో నటించిన ఘనత జగదీష్‌కే దక్కిందట.

తొలి ప్లేబ్యాక్ చిత్రం

1935లో న్యూథియేటర్స్ వారు తొలి సారిగా ప్లేబ్యాక్ పాటను ప్రవేశపెట్టారు. ఆ చిత్రం పేరు "ధూప్‌చాన్" (భాగ్య చక్ర). ఆ పాట బృందగానమట.

పౌరాణిక చిత్రాల్లో ఎక్కువ పాత్రలు

ఎన్.టి. రామారావు అనేక పౌరా



ణిక చిత్రాల్లో నటించడమే కాకుండా అనేక పాత్రలు పోషించారు. తెలుగు, తమిళ భాషలకు చెందిన 42-పౌరాణిక చిత్రాల్లో రామారావు నటించారు.

ప్రథమ సంగీత దర్శకురాలు

జద్దన్‌బాయ్ (నర్గీస్ తల్లి) సంగీత దర్శకత్వం వహించిన తొలి మహిళట. ఆమె "తలాష్-ఎహాన్" చిత్రానికి సంగీతమే కాకుండా, నిర్మాణ బాధ్యతలను కూడా చేపట్టింది.

ఒకే చిత్రంలో అనేక పాత్రలు

ఒకే చిత్రంలో అనేక పాత్రలు ధరించిన ఘనత సంజీవ్‌కుమార్‌కు దక్కుతుంది. 1974లో విడుదలైన "నయాదిన్ నయీరాత్" చిత్రంలో సంజీవ్‌కుమార్ తొమ్మిది రకాల పాత్రలు పోషించారు.

ఎక్కువ పాటలున్న చిత్రం

ఎక్కువ పాటలున్న చిత్రం "ఇంద్ర సభ"ట. మదన్ థియేటర్స్ వారు 1932లో ఈ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో 71 పాటలున్నాయి. ఇంతవరకు ఏ చిత్రమూ ఈ రికార్డును అధిగమించలేదు.

ఎక్స్‌ట్రాలు

సినిమాల్లో ఎక్స్‌ట్రా నటీనటులను తీసుకుంటుంటారు. ఎక్కువ మంది ఎక్స్‌ట్రాలను సర్ రిచర్డ్ అటెన్‌బరో నిర్మించిన "గాంధీ" చిత్రంలో తీసుకున్నారు. ఈ చిత్రంలో గాంధీ అంతిమయాత్రలో 3 లక్షల మంది ఎక్స్‌ట్రాలున్నారట.

ఎక్కువ చెల్లించే యాక్టర్లు

నటీనటుల్లో అమితాబ్ బచ్చన్‌కు ఎక్కువ డబ్బు చెల్లింపబడుతుందట. కోటి రూపాయలు బచ్చన్‌కు యిస్తుండగా, 25 లక్షలు శ్రీదేవికి యివ్వబడుతోంది.

మొదటి సినిమాపాట

మొట్టమొదటి సినిమా పాట "ఆలం ఆర"లో డబ్ల్యు ఎం. జాన్ పాడాడట. ఈ చిత్రం 1931లో విడుదలైంది.

బట్టతల యాక్టరు

నటుడు మన్‌మౌజి 200 చిత్రాల్లో నటించాడు. విశేషమేమంటే ఈ అన్ని చిత్రాల్లోను అతను బట్టతలతోనే నటించాడట్ట.

వివిధ భాషల్లో నటించిన నటుడు

చోటు దాదాగా పిలువబడే ఇంద్రవదన్ పురోహిత్ ఆరు భాషల్లో 200 చిత్రాలకు పైగా నటించాడు.

-తిలక్

బ్రతుకు గడిపిన ఆ దంపతులు - యిక కృష్ణలోనే చిర నిద్రపోదామని నిర్ణయించుకున్నారు. ఆ నదీమ తల్లిని చేరడానికి కావలసిన రైలు టిక్కెట్ల కోసం మిగిలిన ఆ మాంగల్యమే తోడ్పడింది.

****

స్లీపర్ కోచ్‌లో పడుకున్న కాంతమ్మను చూస్తూ - సూర్యారావు కూర్చునేవున్నాడు. ట్రావెలింగ్ టిక్కెట్ ఎగ్జామినర్ వచ్చి తన డ్యూటీ చేసి - ఆ పెట్టెలో ఓ మూలనున్న తన సీట్లో కూర్చుని రిజర్వేషన్ ఛార్ట్ సరిచేసుకుని - లైట్లు తీసేసాడు. అక్కడక్కడా బ్లూలైట్లు మాత్రమే వెలుగుతున్నాయ్. ప్రయాణీకులు హాయిగా జోగుతున్నారు.

తెల్లవారుఝామునకాంతమ్మఏడుస్తూ తుళ్లిపడబోగా సూర్యారావు పొదివి పట్టుకుని "పీడకల గన్నావా!" నేనిక్కడే నీ పక్కనే వున్నా కాంతం - పడుకో" అంటూ సముదాయిస్తున్నాడు. ఈ కళ్ళింతలకు కొందరు మేలుకున్నట్టున్నారు. ఒకరిద్దరు అటూ ఇటూ వెళ్లినట్టు కూడా తోచింది.

కాంతమ్మశోకాన్నాపుకుంటూభర్తను తన ప్రక్కే కూర్చోమని సైగ చేసింది. తర్వాత ఆయన్ని ఆసరాగా చేసుకుని తనూ కూచుంది. వణికే గొంతుతో "చేసిన పాపం చెబితే పోతుందంటారు. మీకు తెలియకుండా ఒకే ఒక్క విషయం దాచానండీ!" అంది.

సూర్యారావు "ఫర్వాలేదు కాంతం. గంటకో జాముకో దేవుడికే సంజాయిషీ చెప్పకుంటాం గదా... నువ్వూరికే హైరానపడక, కాస్సేపు పడుకో" అన్నా, ఆమె వినలేదు.

"చిన్న పిల్ల రజని తన పెళ్లికి ముందు అర్ధరాత్రి మళ్లీ మనింటికి వచ్చిందండీ. నా పాదాలు పట్టుకుని - తన కన్నీళ్లతో కడిగింది - అయినా నా మనసు కరగలేదు...'నాకు ఎవళ్లూ ఏమీ యివ్వకండి; కన్నతల్లిగా నువ్వొచ్చి నా పెళ్లి చూచి నాలుగక్షింతలు వెయ్యమ్మా' అని అడిగింది. నేను మనసులో ఏమనుకున్నా - పైకి 'నా భర్తే నా దేవుడు. ఆయన అంగీకరించని పెళ్లి నీకు నువ్వే చేసుకుంటున్నావుగా.

నేనాయన ఆజ్ఞ లేకుండా గడపదాటనని నీకు తెలవదా?! 'ఫో ఫో' అని తన్ని నట్టు తోసేశానండీ" అని చెప్పి గోడు గోడున విలపిస్తోంది.

సూర్యారావు ఆమె వీపును సవ రిస్తూ "ఇప్పుడా సంగతి గుర్తు చేసుకుని ప్రయోజనం ఏమిటి పిచ్చిదానా! మనం ఆత్మజ్ఞానం లేక అలాంటి తప్పు లింకెన్ని చేశామో - చివరికిన్ని అవమానాల్నూ, కష్టాలూ పడ్డాం! అంతే అని సరిపె ట్టుకుందాం ఈ జన్మకి" అన్నాడు.

ఆమె చాలావరకు తెప్పరిల్లినా - తన మాటల్ని ఆపట్లేదు. "ఆ పిల్లే కల్లోకొచ్చి శపించిందండీ... ఆనాడట్లా కాళ్లతో మట్టగించిన కూతురు - ఇప్పుడు నీకూ, నీ దేవుడికీ సేవలు చేసి, పల్లకీలో ఎక్కించి ఊరేగిస్తుందని వచ్చారా? సంతోషం" అంటూ. నా చెంప మీద ఛెళ్లున కొట్టిందండీ. అందుకే కల్లిం తలై లేచిపొయ్యాను" అంది. భర్త లాలనతో మళ్లీ మేను వాల్చిన ఆమె కింక నిద్రపట్టలేదు.

తెల తెలవారుతుండగా టి.టి.ఇ. మళ్లీ వచ్చి సూర్యారావును కుదుపుతూ "లెండి లెండి - స్టేషన్ వచ్చేసింది. దిగండి మరీ!" అని తొందరించాడు.

కొద్దిసేపటి క్రితం మాత్రమే కును కుపట్టిన ఆయన గాభరాగా కళ్లు నులు ముకుంటూ లేచి, కిటికీ లోంచి బైటికి చూచాడు. "ఇది తెనాలి గదా - మేం వెళ్లాల్సింది విజయవాడండీ" అన్నాడు. టి.టి.ఇ. టోపీని సవరించుకుంటూ "అవున్లెండి! ఈ పెట్టె గుంటూరుది - దిగండి చెబుతా" నంటూ చేయిపట్టి పెద్దావిణ్ణి దింపడంలో సాయం చేశాడు.

ఒక పోర్టర్‌ను "మంగపతీ! ఈ బాబుగారి సామానేముందో త్వరగా దించు" అంటూ ఆయనే పురమా యించాడు. పాత సూట్‌కేస్‌ను అందిం చిన సూర్యారావు "ఇంకేం లేవులెండి" అంటూ పెట్టె నుంచి దిగేసరికి ఆ అధి కారి "మంగపతీ, ఈ యిద్దర్నీ మనింటికి తీసుకెళ్లి అమ్మగారికి చెప్పు నే నెనిమి దింటికల్లా వచ్చేస్తానని!! వీరు తర్వాత రైల్లో వెళ్తారులే" అని - కదులుతున్న రైలు పెట్టెలో ఎక్కేశాడు.

అంతా ఓ విచిత్రమైన కలలాగా శర

ఉద్ధారకులు!

వేగంతో జరిగినట్టయింది. ఈ మాట లకూ, చేతలకూ లంగరందటం లేదు. పెట్టె నెత్తుకుని "అమ్మగారూ, మెల్లగా - ఆ .... ఎదురుగానే అయ్యగారిల్లు - మెల్లగా పదండి" అంటూ బిడ్డలా, చేయి పట్టుకుని నడుపుతున్న మంగపతి కిరవై ఏళ్లుంటాయి. సూర్యారావు విచికి త్సతో "అబ్బాయ్ - ఇంతకీ మమ్మ ల్నిట్లా అర్ధాంతరంగా దింపి వెళ్లినాయ నెవరో?" అని అడిగాడు.

మంగపతి: "ఆ బాబుగోరి కిది మామూలే నండి! సేయితులైనా, సుట్టాలయినా అగుపిత్తే వొదల్రుండి - మా సెడ్డ బెమల్లెండి ఆరికీ అమ్మగో రికీని!! అద్దదుగో - ఇదే ఆరి కోట్రు" అంటూనే తలుపు తట్టాడు.

ఆ క్వార్టర్ తలుపు తెరిచింది ఎవరో తటిల్లత అనిపించింది. తక్షణం ఈ వృద్ధదంపతుల గ్గుర్తు తగిలింది - చిన్న కూతురు రజని. మరుక్షణంలో ఆ బిడ్డ తల్లిని కావులించుకుని డగ్గుత్తికతో "ఇంత నీరసంగా యిట్లా అయిపోయావెం అమ్మా! కళే మాసిపోయినట్టు మీరు తగ్గిపోయారేం నాన్నగారూ!!" అంటూ లోపలికి తీసుకెళ్లింది.

****

ఆ తర్వాత నెల రోజులకు చూస్తే - సూర్యారావు, కాంతమ్మలను ఆత్మ హత్యకు తలపడిన దంపతులని ఎవరూ అనుమానించలేరనిపించింది.

ఇద్దరూ ఆరోగ్యాలు బాగుపడి, మంచి మంచి దుస్తులతో కళ కళలా డుతూ - రజనికి గల మగబిడ్డతో ఆడుకుంటున్నారు.


"మా తల్లిదండ్రులూ, బంధు వులూ వస్తే రజని సకల సేవలూ చెయ్యడంలేదా? మీరూ మాకు పూజ నియులేనండీ.... పెద్దల్ని సేవించడం మా ధర్మంగా భావించాలి గాని - మగ బిడ్డలదే బాధ్యత అనీ, కట్న కానుక లిచ్చిన వాళ్లే బంధువులనీ భావించడం మరీ మూర్ఖత్వం సుమండీ" అన్నాడు చిన్నల్లుడు.

"మనోవర్తికి దావా వగైరా, ప్రతీ కారాలూ, పగలూ తలపెట్టకండి నాన్న గారూ. నేను మిమ్మల్ని సుఖపెట్టలేనంత ఎలహీనురాల్ని కాదు. నే ట్యూషన్లు చెప్పి సంపాదిస్తున్నది మీ అల్లుడు గారు తాకడంలేదు. మీరేం సంకోచించక - మాకో అండగా వుండండి చాలు" అంది రజని.

మనుమడు చైతన్య - తాతగారు చెప్పిన అక్షరాలే దిద్దుతూ, ఆయన నేర్పిన శతక పద్యాలే వల్లిస్తున్నాడు. అంతే గాని - ఇప్పుడు తల్లి దగ్గర పడుకోడమే లేదు.

కాంతమ్మగారు మళ్లీ కొత్త సత్తువ చేకూరి కొద్ది కొద్దిగా యింటి పనుల్లో సాయం చెయ్యగలుగుతోంది.

"పది లక్షలకు పైగా పొందిన సుపు త్రినికంటె - పది పైసల ఆకూ వక్క లైనా ఎరుగని చిన్నల్లుడే తమ కేదు గడ అయినా"డని తమ బంధుకోటికి చాటుకున్న వృద్ధదంపతుల ఆనందానికి హద్దులు లేవు!





జపాన్ వారి అభిమాన క్రీడ సుమో మల్ల పోటీలో 1000వ విజయం క్షియనోఫుజి (సుమో) మల్లయోధుని చిత్రం.

సహస్రాధిక విజయవీరుడు జపాన్ దేశంలో ఆరాధ్య క్రీడాయోధుడు!

క్రీడా రంగం విచిత్ర రంగం. ఇతర రంగాలకి క్రీడారంగంకు ఎంతో వ్యత్యాసము యున్నది.


కళలవలే, చిత్ర లేఖనవలే, కావ్యములవలే క్రీడా రంగంలో ప్రతిభావంతుల ప్రావీణ్యత సుస్థిరంగా యుండదు. ప్రతి పోటీలో నూతన రికార్డులు నెలకొల్పబడుట, ప్రతిభావంతులైన క్రొత్త ఆటగాళ్ళు వెలుగులో వచ్చుట దీనికి కారణం. నేటి ప్రతిభ రేపటికి గుర్తింపు యుండదు. క్రీడావైభవం, వికాసం శాశ్వతము కావు. క్రీడాకారుడు అగ్రస్థానములో కొద్ది కాలము యుండి కొన్ని పోటీలలో మాత్రము విజయాలు సాధించకలడు.

కాని జపాన్‌కు చెందిన క్షియనోఫుజి అఖండ విజయాలు సాధించి జపాన్ వారి అభిమాన వ్యక్తి అయాడు. జపాన్‌వారి ప్రాచీన క్రీడ 'సుమోకుస్తీ'లో అగ్రగామి పోటీలలో వెయ్యికి పైగా మేటి సుమో మల్లయోధులను ఓడించిన ఘనత యున్నది. క్షియనోఫుజీ భారీ మనిషి. సుమో మల్లయోధునికి కావలసిన లక్షణాలు అన్ని యున్నవి. 34 ఏళ్ళ యితని బరువు 122 కిలోగ్రాములు (అనగా 268 పౌనులు)! కొన్ని వందల సంవత్సరాల చరిత్ర యున్న సుమోకుస్తీలో 1000 పోటీలలో విజయాలు సాధించిన ఏకైక వ్యక్తి యితను. ఈ ఏడు ప్రారంభంలో టోక్యోలో జరిగిన జాతీయ పోటీలో యితను 1000 గెలు పొందాడు. మానవ పర్వతము వలె యుండే క్షియనోఫుజీ 1.83 మీటర్ల ఆకారం (ఆరు అడుగులు) కలిగి అభిమానంగా 'ది వుల్ఫ్' (తో)లుగా పిలవబడుచున్నాడు. జపాన్‌వారు యితని ఆకారం టి.వి.లో చూచి ఆనందిస్తారు. అంతకు ముందు యిదే క్రీడలో 'గ్రేట్‌టాహియో' 32 పోటీలలో గెల్చి 1971లో 30వ ఏట 'రిటైరు' అయాడు. క్షియనోఫుజీ 30 పోటీలు విజయం పొందియున్నాడు. టాహియో రికార్డు త్వరలో మించకలడని జపాన్‌లో గల లక్షలమంది అతని అభిమానులు ఆశిస్తున్నారు.

1955లో అతి సామాన్య కుటుంబంలో సుమోయోధుల పుట్టినిల్లు అయిన

ఉత్తర హొక్కాయిడో ద్వీపములో పుట్టాడు. అసలు పేరు మిట్సుగో అకిమోటో. 1970లో 15వ ఏట సుమోకుస్తీ రంగంలో ప్రవేశించాడు. జపాన్‌లో గల 30 'హెయా' సుమో మల్లయోధుల శిక్షణశాలలో ఒక దానిలో తర్ఫీదు పొందాడు. ఎంతో శ్రమించి పట్టుదలతో కృషి చేసాడు. సుమో మల్లయోధునికి కనీసం 1.73 మీటర్ల ఆకారం (5'- 8") కలిగి 75 కిలోలు (165 పౌనులు) బరువు కలిగి యుండాలి. తన ఆకారం, బరువు పెరుగుటకు దీక్షగా సాధన చేసాడు. పోషక ఆహారం, చేపలు, మాంసం, అన్నం, నూడిల్స్, బీరు తీసుకునేవాడు.

సుమో మల్లయోధులలో 200 కిలోలు (440 పౌనులు) మించిన వారు కూడా యున్నారు. హోవాలియన్ యోధుడు కొనొషికి బరువు 233 కిలోలు (512 పౌనుల్లు) క్యోయనో ఫుజీపై అనేకసార్లు గెల్పులు పొందాడు. ఈ ఏడు నూతన సంవత్సర వేడుక పోటీలో కూడా



గెల్పుపొందాడు.

సుమో కుస్తీ జపాన్‌వారి పౌరాణిక కావ్యాలలో కనిపిస్తుంది. రాజాదరణ మొదటినున్నది పొందినది. జపాన్ ప్రాచీన పాలిధైసటిక్ మత సాంప్రదాయముగా ఆచరించబడు చున్నది. పవిత్రముగా జపాన్ వాసులు భావిస్తారు. ఈ పోటీలలో పాల్గొను యోధులు ప్రత్యేక దుస్తులు ధరిస్తారు. పోటీలకు ముందు శుభ్రమైన నీటితో స్నానం చేస్తారు. నోటిని ఉప్పునీటితో శుభ్రపరుస్తారు. పోటీ సమయములో ఎంతో బరువు కలిగిన వీరి కదలిక, బలం, నైపుణ్యం ఆశ్చర్యము కలిగిస్తాయి. పోటీలలో సాధారణముగా భుజము గాయపడుట, ఎముక జారుట, ఎముకలు విరుగుట జరుగుతాయి. 1979లో క్యోయనో ఫుజీ భుజం ఎముక జారుడు జరిగినది. రోజుకు

500 వరకు 'పుష్- అప్స్' చేసి సరి చేసుకున్నాడు.

సుమో మల్లయోధులు సాధారణముగా 30-32 మధ్య వయసులో విరమించుకుంటారు. కాని 34వ ఏట 'చియో' యింకా తన రిటైర్‌మెంటు గురించి ఆలోచించు కోలేదు. ఇతనికి భార్య, యిద్దరు పిల్లలు యున్నారు. గత ఏడు మూడు నెలల కూతురును కోల్పోయాడు.

1000 సుమో మల్ల పోటీలలో గెల్పు సాధించిన 'చియో' జపాన్‌వారి ఆరాధవీరుడు.

–ముకరమ్

పేవసేహాంత్ర

సీరియల్

వాడవల్లి విజయలక్ష్మి

సాయంత్రం ఇంటికి వస్తూనే వంట సామాగ్రి తెచ్చుకున్నాడు.

శ్రీధర్ ప్రయత్నం కని పెట్టిన ప్రసూన తల్లితో చెప్పి విరమింప చేసింది.

"నీ కోసం ప్రత్యేకముగా ఏమి చెయ్యముగా! మాతో పాటి తిందువు గాని" ప్రేమతో నచ్చచెప్పింది శారదమ్మ.

చేసేదేమిలేకఒప్పుకున్నాడు శ్రీధర్.

గలగలపారె సెలఏరు లాంటి ప్రసూనతో కబుర్లు శ్రీధర్ కోరుకునేది.

వాళ్ల ఆదరాభిమానాలు ఆ యింట్లో సభ్యుడిగా చేశాయి. సాయంత్రపువేళ కిటికీలో నుండి చెట్లమీదుగా కన్పించే చక్కని ప్రకృతి దృశ్యాల పులకరింతతో, పచ్చని చేల మధ్య నెమ్మదిగా నడచి వెళ్తుంటే చిరుగాలికి తలలూపె ఆ ముచ్చటైన దృశ్యంలో నది ఒడ్డున ఇసుక తిన్నెలలో చతికిలబడి ఆ నదీ ప్రవాహంలోని సోయగాన్ని వర్ణించేవేళ ప్రసూన గుర్తుకు వస్తోంది శ్రీధర్‌కు.

అందమైన ప్రకృతి దృశ్యాలన్ని ప్రసూన రూపు రేఖలతో మిళితమై శ్రీధర్‌కు వింత ఆనందాన్ని కల్గించేవి.

(గత సంచిక తరువాయి)

అంతవరకు ఏ స్త్రీని చూసినా చలించని మనస్సు ప్రసూన ఆరాధనలో చిక్కుకుపోయింది శ్రీధర్‌కు.

పుస్తకాలు చదివి ఇస్తూ అందులోని కవితలను, సాహిత్యపు విలువలను ఎంతో వివరంగా మాట్లాడే ప్రసూన విజ్ఞానాన్ని అంచనా వెయ్యడం శ్రీధర్‌కు కష్టంగానే వుంది.

తిలక్ వ్రాసిన "అమృతం కురిసిన రాత్రి" గురించి ప్రసూన భావాలు నిజంగా అమృతం పంచి ఇచ్చినట్లే వున్నాయి. తిలక్ మహా గొప్ప భావుకుడు చెప్పేది సూటిగా స్పష్టంగా చెప్పగలిగిన మహా మేధావి. చిరకాలం వుండిపోయే రచనలు అమృతం పంచి ఇవ్వక పోతాయా?

సమకాలీన జీవనంలో పాశ్చాత్య ప్రభావం ఎంతగా వుందో విడమర్చి చెప్పిన విశ్వనాథవారి వేయి పడగలు, కిన్నెరసాని సోయగాలు ప్రసూన చదివిన పుస్తకాలలో భావాల్ని తనదైన ఆలోచనలలో సూటిగా చెప్తుంది.

తన వంటరితనానికి సమాధి కట్టి స్నేహ మాధుర్యాన్ని అందించే ఆ పుస్తకాల సహచర్యము ప్రసూనతో పంచుకోవడానికి శ్రీధర్ ప్రయత్ని స్తున్నాడు.

తీరిక సమయాల్లో ప్రసూనతో సాహిత్య చర్చలు జరుపడం ఆనవాయితీగా వస్తోంది.

ఉద్యోగ విధుల్లో పెద్దగా బాధ్యతలు లేకపోవడంతో తీరిక ఎక్కువగానే వుంది.

ఎక్కువగా మాట్లాడేతత్వం కాకపోవ డంతో శ్రీధర్ ఆమె చెప్పిన మాటలు వినడం ఎక్కువ.

పెద్ద కళ్ళను తాటిస్తూ తీరైన ముఖంతో మనస్సులో భావాలు స్పష్టంగా చెప్తున్న ప్రసూనపట్ల ఆరాధన పెరుగుతూంది శ్రీధర్‌కు.

ఏ విషయమైనా ముక్కుకు సూటిగా చెప్పడం ప్రసూన అలవాటు.

"ప్రసూనకు చిన్నతనం పోలేదు. కాస్తంత అణకువ నేర్చుకో తల్లీ" అంటూన్న తల్లి మాటలకు నవ్వి వూరుకొనేది.

ఆ వూరి మధ్యలో శివాలయం ఆవరణలో పొన్నచెట్ల నీడన కొబ్బరి ముక్క ప్రసాదం తింటూ జీవితంపట్ల తన అవగాహన చెప్పిన ప్రసూన ఆలోచనల కర్థం చెప్పుకోలేకపోయాడు శ్రీధర్.

ఊహల్లో బ్రతికే వయస్సది. అందమైన ప్రకృతిని చూసినా, కనిపించని ఊహా లోకాల్లో దర్శించినా చిత్రమైన ప్రతిస్పందన కలగకమానదు. అందమైన

అమ్మాయిని ఆరాధించడం కూడా తప్పుకాదు అనిపించింది శ్రీధర్‌కు.

కాస్త ఇంటి పనుల్లో ప్రసూన కనిపిస్తే చాలనిపించేది

తెల్లవారి లేస్తూనే ఆ అమ్మాయి దర్శనం కలుగుతే బాగుండునను అనిపించేది.

పూర్తిగా కాఫీ, భోజనాలకు వాళ్ళపైనే ఆధారపడక తప్పలేదు శ్రీధర్‌కు.

శారదమ్మ ఆపేక్షతో వడ్డించే ఆ భోజనం అమ్మను స్ఫురణకు తెచ్చేది.

ఇపుడు శ్రీధర్ ఉద్యోగస్తుడు. అద్దెతో పాటు కొంత డబ్బు ఎక్కువగా యివ్వడానికి ప్రయత్నించినపుడు శారదమ్మ వారించింది.

"నన్ను రుణగ్రస్తుణ్ణి చేయకండి"

అయినా శారదమ్మ ఒప్పుకోలేదు.

కొందరు వ్యక్తుల్ని చూసిన వేళా విశేషమునుబట్టి, వారికి అనుబంధం ఏర్పడుతుంది. కొందరికి కొంతమందిని చూడగానే అకారణమైన అసహ్యము ఏర్పడుతుంది. మరికొందరికి అభిమానం కలుగవచ్చు. మానవనైజం పలు రీతులుగా మార్పు పొందుతుంది.

శారదమ్మ కుటుంబానికి శ్రీధర్‌మీద అటువంటి అభిమానమే కలిగింది.

జీవిత పోరాటంలో తొలి దశకు చేరుకొన్న శ్రీధర్‌కు ప్రసూన పరిచయం తెలియని ఆకర్షణ కలిగించింది. గాలిపటంలాంటి తన జీవితానికి ఆమె చుక్కాని కావాలని కోరుకోవడం సహజమే. శ్రీధర్ వ్రాసే కవితల్లో వ్రాసే కథల్లో నాయిక ప్రసూన ప్రతిబింబమే.

యవ్వనపు తొలి దశలో పరిచయాలు జీవితపు చరమ దశ దాకా మిగులుతాయి వింత ఆకర్షణలతో రెక్కలు విప్పుకున్న కోరికలకు అందాల విందు, ఆరాధన అవసరం అనిపిస్తుంది. పరస్పర అవగాహనకంటే ఆకర్షణే చాలా పాత్ర వహిస్తుంది. ఆ దశలోనే తప్పటడుగు వెయ్యకుండా మంచి దారిన వెళ్లాలన్న యోచన అవసరం.


ప్రేమ వేరు, ఆరాధన వేరు. ప్రేమకంటే ఒక్కింత గొప్ప దశ ఆరాధన. భగవంతునికి భక్తునికి మధ్య దశ ఆరాధన. అది ప్రేమకంటే అతీతమైనది. హృదయ జనితమైన ప్రేమైకభావం ఆరాధనకు దారి తీస్తుంది. ప్రేమించడానికి, ఆరాధించడానికి ఎవ్వరికైనా సహజసిద్ధమైన స్వేచ్ఛ వుంది. అవతల వ్యక్తి యిష్టా యిష్టాలమీద దాని పెరుగుదల, పరిపక్వత ఆధారపడి వుంటాయి.

ప్రసూన పట్ల అటువంటి ఆరాధన పెంచుకున్నాడు శ్రీధర్.

ఆమె నవ్వు హృదయంలో పదిలంగా దాచుకునే మంచుపువ్వులా భావించాడు

తెల్ల కాగితాలమీద పెన్నుతో తన మదిలోని భావాల్ని అందమైన అక్షరాల మల్లికలు అల్లుకున్నాడు

సంవత్సర కాలంలో ప్రసూన వ్యక్తిత్వం కొన్ని సందర్భాలలో శ్రీధర్‌కు విచిత్రంగా తోచేది. ఆడంబరత్వానికి అధిక ప్రాధాన్యం ఇస్తూండేది. ఎదుటి



మనిషిని చులకనచేసి మాట్లాడడం ఆమె స్వభావం.

ఆమె ఆశలు ఎంతో ఎత్తుకు వున్నట్లు కన్పడుతూండేవి.

కన్నెపిల్లగా ఉన్నతమైన శిఖరాలు దాటి, అంచులు తాకి సంతోషించాలని కోరడం సహజమే.

మరి కొంత సేపటిలో నే వర్తమానంతో రాజీపడేందుకు ఉద్యుక్తురాలవుతుంది. ద్వంద్వ ప్రకృతిలో ఆమెకు తన పట్ల అనురాగాన్ని అంచనా వెయ్యడం శ్రీధర్‌కు కష్టంగానే వుంది.

ఆశల పల్లకి అక్షరాలనే రంగుల పూలమాలలతో తెల్లకాగితంమీద వ్రాసి ప్రసూన కందించాలని నిర్ణయానికి వచ్చాడు శ్రీధర్.

ప్రసూన కళ్ళలోకి సూటిగా చూడాలన్న వింత స్పందన. కొన్ని రోజుల కృషితో అందమైన భాషతో తన ఆరాధనకు అక్షర రూపం మలిచి ప్రసూన చేతి కందించాడు.

"శ్రీధర్‌గారు! ఎంత బాగా వ్రాశారండి. మీ కవితల్లో లలితమైన భావం ఎంతో హృద్యంగా వుంది. మీ కలలరాణి నిజంగా ప్రత్యక్షమైనట్లే వుంది. చదివిన ఎవ్వరైనా పులకరించక మానరు" మనస్ఫూర్తిగా అభినందనలు తెల్పుతూంది ఎంతో మామూలుగా.

"బాబు! శ్రీధర్ నీతో మాట్లాడాలి" ఎదురుగా శారదమ్మ.

జీవనహేల

"కూర్చోండి," తను లేచి ఆమెకు తన గదిలో చిన్న స్టూలు దగ్గరికి జరిపాడు.

మనస్సుతో అలజడి, ఆమె ఏం మాట్లాడుతుందో! అవి తన మనస్సుకు ఎటువంటి స్పందన కలిగిస్తాయో!

శ్రీధర్ ఆగలేకపోతున్నాడు. ఆలస్యం భరించ లేకుండా వుంది.

"మా ప్రసూన పెళ్ళి బాబూ". ఎంతో సీరియస్‌గా చెప్తూంది శారదమ్మ.

అవాక్కయ్యాడు శ్రీధర్.

మా చుట్టాల ద్వారా కుదిరిందీ సంబంధం. అమ్మాయికి చిన్నపుడు చెయ్యి చూసి చెప్పాడొకడు. దాని జీవితంలో ఐశ్వర్యవంతురాలవుతుందని, మహా యోగ్యుడు భర్తగా వస్తాడని, సరిగ్గా అలాగే జరిగింది. అబ్బాయికి కాంట్రాక్టుల పని ఎంతో రాబడి. ప్రసూన నిజంగా అదృష్టవంతురాలు. చెప్తూనే వుంది.

ప్రసూన నిజంగా అదృష్టవంతురాలు. మనస్ఫూర్తిగా అనుకొన్నాడు శ్రీధర్.

లేకపోతే తనవంటి చిరుద్యోగి ఆశించదగ్గ సాదాసీదా ఆడపిల్ల కాదు ఆమె. అపురూపమైనది, మట్టిలో నడిస్తే కందిపోతుందని చూడాల్సిన మనిషి.

ఏ తొట్రుపాటు లేకుండా స్థిరంగా చెప్పాడు శ్రీధర్.

"చాలా సంతోషమండి". వివాహము నిర్ణయం ఎప్పుడు?

ఇంకా 10 రోజులే వుంది. ఇంటి పనులు చాలా వున్నాయి. సున్నాలు వేయించడం దగ్గర నుంచి మొదలుపెట్టాలి. ఆమె లేచింది.

ఆ రోజు మొదలు పెళ్ళిదాకా అన్ని పనుల్లోను శ్రీధర్ బాధ్యత వహించాడు. స్వంత మనిషిలా మనస్ఫూర్తిగా శారదమ్మకు తోడ్పడ్డాడు శ్రీధర్.

సమాధానం కోసం ఎదురు చూడాల్సిన శ్రీధర్‌కు ప్రసూన పెళ్ళి శుభలేఖ గుండె మీద సమ్మెట పోటులాగ వుంది. కాని తన ఆరాధన తన గుండెల్లోనే దాచుకోవాలి అదిరే చేతులతో తీసుకున్నాడు శ్రీధర్.

"శ్రీధర్‌గారు! నాకు లేమి అంటే భయం. చిన్న ఉద్యోగంతో స్వంత ఇల్లులేని మిమ్మల్ని భరించే ఓపిక నాకులేదు. వ్యాపారంతో లక్షల రూపాయల్ని ఇటుకల్లాగ మార్చి ఇళ్ళు కట్టే పెళ్ళి కొడుకు నేనెన్ని జన్మల పూజాఫలితమో! ఆనందంగా పెళ్ళి కోసం ఎదురు చూస్తున్న నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి. సూటిగా సమాధానం చెప్తూ శ్రీధర్ మనస్సు ముక్కలు చేసి వెళ్ళింది.

వున్న పొలం, డబ్బు కట్నంగా ఇచ్చి ఘనంగా ఇవ్వడానికి నిర్ణయమైంది.

ప్రసూన చూపించిన చనువును అనవసరంగా వూహించుకున్నందుకు తనను తానే నిందించుకున్నాడు శ్రీధర్. ప్రసన్నమైన ఆ చూపును ప్రేమగా ఊహించుకోవడం తన తప్పిదం.


అన్నీ తెలిసి మనస్సు నిబ్బరించు కున్నాడు శ్రీధర్.

సరిగ్గా పెళ్ళి రెండు రోజులు వుండనగా ఆఫీసు పనితో ప్రక్క వూరికి వెళ్ళాల్సి వచ్చింది శ్రీధర్‌కు.

సమయానికి లేక పోతున్నందుకు శారదమ్మ చాలా బాధపడింది.

ప్రసూన సంగతి సరేసరి.

స్నేహ మాధుర్యాన్ని చవి చూపిన మీరు లేకపోవడంతో నాకు ఉత్సాహమే వుండదు. మీ చేత ఆశీర్వచనము పొందేందుకు నాకు అర్హత లేదా? కంపిస్తున్న స్వరంతో అంది ప్రసూన.



"తప్పనిసరి ప్రసూనా! లేకపోతే నాకు మాత్రం వెళ్లాలని వుంటుందా! వీలైనంత త్వరలో నీ పెళ్లి సమయానికి వస్తాను! హామీ ఇచ్చాడు.

మామిడి తోరణాలతో పందిరిలో పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆఫీసు పని ఇంకా 4 రోజులు ఎక్కువ కాలమే పట్టింది.

పెళ్లి అలంకారాలతో ప్రసూన కళ్ళెదుట కనపడుతూనే వుంది. కాని వెళ్లేందుకు శ్రీధర్‌కు వీలులేక పోయింది.

పెళ్లి జరిగిన నాలుగు రోజులకు ఇల్లు చేరాడు.

బోసిపోయిన, అలంకారాలు తీసి వేసిన సందడి లేని ఇల్లు దర్శనమిచ్చింది.

ప్రసూన పెళ్లి జరిగిపోయింది. ప్రసూన లేని ఇల్లు వెలవెలబోతున్నట్లు వుంది.

శారదమ్మగారు కళ్లనీళ్లు పెట్టు కున్నంత పని చేసింది.

"సమయానికి నీకా పని రావాలా! ప్రసూన పెళ్లి జరిగిపోయింది బాబు. నా గుండెల మీద కుంపటి దిగింది. అమ్మాయి గురించి దిగులులేదు. నువ్వు లేకపోవడం లోటుగానే అన్పించింది..."

నవ్వి ఊరుకున్నాడు.

భారంగా కదులుతున్న రోజులు ప్రసూనను నిత్యము గుర్తుకు తెస్తున్నాయి.

పెళ్లి జరిగిన తరువాత మళ్లీ రాలేదు.

అతనికి వచ్చేందుకు సమయం లేదని శారదమ్మే ప్రసూనకు సామాను, సారె పట్టుకెళ్లి ఇచ్చివచ్చింది.

పొలం అమ్మి డబ్బు కూడా తీసుకు వెళ్లింది.


అల్లుడి హోదా, సంపద గురించి మురిసిపోతూ చెప్తూంది శారదమ్మ.

అతి సామాన్యంగా మిగిలిన శారదమ్మకు ఆ యిల్లు ఆధారం మాత్రమే వుంది.

శ్రీధర్ తను ఇచ్చే అద్దె డబ్బుకు చేర్చి మరి కొంత ఇస్తున్నాడు.

ప్రసూన గురించి తలుచుకోని రోజు లేదు. కదిలే కాలం ఆమె జ్ఞాపకాలను మరుగున పెడుతున్నా శారదమ్మతో బాటు, శ్రీధర్‌కు ఆమె గుర్తులు మనస్సున

కోడి, జెర్రి



నేల మీద పాకుతున్న చిన్న జెర్రిని చూసిందొక కోడి. వెంటనే రెక్కలార్చి, వళ్లు విదిల్చి శౌర్యధైర్యాలన్నిటినీ కూడ గట్టుకొని జెర్రి మీదికి దండెత్తిపోయి, కబళించడానికి ఆయత్తమైంది.

ఆ ప్రక్కనే తిరుగాడుతున్న బాతు కోడిని, దాని సన్నాహాన్ని, యుద్ధానికి పోతున్నట్లు చేస్తున్న ఆ హంగామాని చూసి నవ్వుకుని వ్యంగ్యంగా ఇలా అంది!

"కొండలన్ని కొట్టి పిండిచేసెడు భంగి
చేసినావు హంగు, జెర్రి కొరకు!"

కోడి ఇలా సమాధానమిచ్చింది.

శత్రువన్న పిదప శత్రువేయగు గాదె, ఎంత
అల్పమైన జంతువైన.

మెదులుతూనే వున్నాయి.

పెళ్లి జరిగిన తరువాత వెళ్లడం మరి రాలేదు ప్రసూన.

పెళ్లి అనేది రెండు వేర్వేరు వ్యక్తుల కలయిక కాని పుట్టింటి నుండి పూర్తి ఎడబాటు కానక్కరలేదు. తల్లితో పూర్తిగా తెగతెంపులు చేసుకో నక్కరలేదు.

నవమాసాలు మోసి, వున్నదాంట్లో కూతురిని ముచ్చటగా చూసుకునే తల్లి ప్రేమకి నిర్వచనం ఎవరు చెప్పగలరు?

భర్త పోయాక శారదమ్మ వంటరిగా బ్రతుకు లాగుతూ ప్రసూన గురించి అహర్నిశలు బాధపడుతూండేది.

తనకంటె ఉన్నతమైన సంబంధం చేశానని తృప్తిపడింది. కూతురు సుఖ సంతోషాలు తనకు ముఖ్యం.

ఆర్నెల్లలో శారదమ్మ ఒకసారి, రెండుసార్లు వెళ్లి కూతుర్ని చూసి వచ్చింది. వెళ్తూ, వెళ్తూ రెండు మూడు డబ్బాలతో స్వీట్లు, పళ్లు ప్రసూనకి నచ్చిన రంగుల్లో బట్టలు కొని తీసుకు వెళ్లింది.

ఇంటికి వెళ్లినా నోరారా పలకరించని అల్లుడి తీరు గురించి శ్రీధర్ దగ్గర చెప్పుకొని బాధపడింది. కాని ప్రసూన ఆనందం ముందు అవన్నీ వ్యర్థ ప్రసంగాలు.

వంటి నిండా నగలతో, ఇంటి నిండా పనివాళ్లతో లక్ష్మీదేవిలా తిరిగే ప్రసూన కోసం ఆ తల్లి ఏదైనా భరించగలదు.

శ్రీధర్‌తో అదే మాటలు తరచు చెప్తూంది. శ్రీధర్‌కు స్వంత మనిషిలా ఆదరణ చూపిస్తూంది శారదమ్మ.

కాలంతో పాటు కొన్ని జ్ఞాపకాలు, మనసున రేగిన గాయాలు మరుగున పడక తప్పదు.

శ్రీధర్ విషయంలోను అంతే.

భావుకతలో బ్రతికే శ్రీధర్‌కు ప్రసూన ఆరాధనకు పనికివచ్చే కుసుమం.

తొలిసారిగా పరిచయమైన మనసున మధుర ఊహలు రేపిన ఆత్మీయురాలైన నేస్తం.

అంతకు మించి ఆలోచన లేదు.

కవితా వెల్లువ ఆమె ఛాయతోనే సాగిపోతోంది. తనలోనే మథనపడే మనస్తత్వం కలవారికి బాధైనా, సంతోషమైనా తమవరకే పరిమితం.

"బాబు శ్రీధర్ ఈ ఉత్తరం చదివి పెట్టు".

శారదమ్మగారు ఇన్‌లాండు కవరు చేత్తో పుచ్చుకొని సంతోషంతో గదిలో అడుగుపెట్టింది.

మసకబారిన కళ్లతో ఆమె స్పష్టంగా

మాస్కోలో నవభారత ఫిలిం క్లబ్

మాస్కోలో నెలకొల్పబడిన 'నవభారత ఫిలిం క్లబ్' మృణాల్‌సేన్, సత్యజిత్‌రే, గోవింద నిహలాని, శ్యాంబెనిగల్ గిరీష్ కర్నాడ్, రాజకపూర్‌ల చిత్రాల పరంపరను ప్రదర్శించాలనితలపెట్టింది. ఈ క్లబ్ కార్యదర్శి అయిన యూరి కర్పగోవ్ మాట్లాడుతూ భారతీయ సినిమాలు సోవియట్ ప్రేక్షకులకు అత్యంత ప్రియమైనవని, అయితే గతకాలపు భారతీయ సినిమాలను గురించి వారు తెలుసుకోవలసింది ఇంకా ఎంతో ఉందని అన్నారు. గత సంవత్సరం యీ క్లబ్‌వారు అనేక భారతీయ సినిమాలను ప్రదర్శింప జేయడమేగాక ప్రముఖ భారతీయ చిత్ర దర్శకుల కృషిని, భారతీయ సినిమారంగ చరిత్రను తెలిపే అనేక కరపత్రాలను పంచిపెట్టారు. జవహర్‌లాల్ నెహ్రూ భారతీయ కళా కేంద్రం వారి సహకారంతో భారతీయ కళాపర్వాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య వార్షికోత్సవాలను పురస్కరించుకుని మాస్కోలో భారతీయ ఫిలిం వారోత్సవం నిర్వహించబడింది. భారతదేశంపై అనేక డాక్యుమెంటరీలను నిర్మించిన అల్లా సలవ్యేవా, భారత-సోవియట్ సంయుక్త చిత్రం 'అటవిక న్యాయం' కళాకారులు యీ ఫిలిం వారోత్సవ నిర్వహణలో సహకరించారు.

'నవభారత ఫిలిం క్లబ్' ప్రతినిధులు తమ భారతదేశ పర్యటన సందర్భంగా సత్యజిత్‌రే, మృణాల్‌సేన్, శ్యాంబెనిగల్, మణికౌల్, అదూర్ గోపాలకృష్ణన్‌లను కలుసుకున్నారు. భారతీయ ఫిలిం క్లబ్‌లతో సంయుక్త కార్య కలాపాల నిర్వహణకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అక్టోబరులో - భారతీయ సినీ కళాకారుల, నిర్మాతల బృందం సోవియట్- భారత మైత్రీ సంఘం, నవభారత ఫిలిం క్లబ్‌ల ఆహ్వానంపై మాస్కో సందర్శించనున్నది. ఈ పర్యటన సందర్భంగా అనేక కొత్త ఒప్పందాలు కుదిరే అవకాశముంది.

భారతీయ సినిమా రంగంలో వస్తున్న పరిణామాలపైన తమ క్లబ్ కార్యకలాపాలపైన 'నవభారత ఫిలిం క్లబ్' వారు క్రమం తప్పకుండా ఒక బులెటిన్ వెలువరిస్తున్నారు.

జీవన హేల

చదవలేదు.

చదువుతున్న పుస్తకాన్ని ప్రక్కన పెట్టి ఉత్తరాన్ని మడతలు విప్పి చదవడం ప్రారంభించాడు శ్రీధర్.

"పూజ్యనీయురాలైన అమ్మకు" అంటూ సంబోధనతో ప్రసూన వ్రాసిన ఉత్తరం అది.

భర్త వ్యాపారరీత్యా తాము చాలా దూరం వెళుతున్నామని, తన యోగక్షేమాలతో తరచూ ఉత్తరాలు వ్రాస్తూ ఉంటానని వ్రాసింది.

చదవడం మొదలు పెట్టినప్పటి నుండి శ్రీధర్ గుండెల్లో తెలియని బాధ మొదలయ్యింది.

గృహిణిగా తను పొందుతున్న ఆనందం తల్లికి తెలియచెప్పింది. భర్త మంచితనం, గొప్పతనం కళ్ళకు కట్టినట్లు చూపింది. శారదమ్మ అమ్మాయి ఆనందాన్ని వూహించుకొని సంతోషంతో కళ్ళు తుడుచుకొంది. శ్రీధర్‌కు మాత్రం గుండెల్లో సన్నని మంట రేపింది.

ఉత్తరం తీసుకొని తృప్తి నిండిన మనస్సుతో వెళ్ళిపోయింది ఆమె.

అతి సామాన్యమైన తన బ్రతుకులో భాగం ఇచ్చినా ప్రసూనకు ఈ ఆనందం రాదు.

యోగ్యుడైన భర్త లభించినందుకు ఆమె ఆనందంలో తనూ పాలుపంచుకోవాలి.

స్వార్థంగా ఆలోచించడం మానుకోవాలి.

ప్రేమ నుండి స్వార్థం పుడుతుంది.

స్వార్థం మనిషిని పతనానికి తీసుకెళ్తుంది. ఆ స్వార్థంతోనే ఏ పనైనా చెయ్యడానికి వెనుకాడరు. అసూయ, స్వార్థపూరితమైన ఆవేశాలకు దూరంగా వుండేదే నిజమైన ప్రేమ.

స్వచ్ఛమైన ప్రేమ త్యాగాన్ని కోరుతుంది.

శరీరంలో అర్థ భాగాన్నైనా ఇవ్వగలిగే శక్తినిస్తుంది త్యాగం.

శ్రీధర్ ఆలోచనలకు అర్థం ఏర్పడింది.

తరచుగా శారదమ్మకు ప్రసూన దగ్గర్నుండి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి.

తల్లి పట్ల అపేక్షను కురిపిస్తూ తన ఔన్నత్యాన్ని కాపాడుకొంటూ వ్రాస్తుంది.

శ్రీధర్‌ను అడిగినట్లు చెప్పమని ప్రతి ఉత్తరంలోను ముగింపు చేస్తుంది.

సంవత్సర కాలం పైగా ప్రసూనను ఉత్తరాల ద్వారా తప్ప ప్రత్యక్షంగా చూసే పరిస్థితి రాలేదు.

కూతురి మీద బెంగతో కొంత శక్తిని కోల్పోయింది శారదమ్మ.

ఆర్థికావసరాలు కూడా ఎక్కువ కావడంతో నలిగిపోతోంది. వయస్సు పైబడుతున్న కొద్ది చిన్న చిన్న రోగ బాధలు పెద్దవై కనపడుతుంటాయి.

ప్రసూన తన కత్యవసరంగా కొంత డబ్బు సర్దుబాటు చెయ్యమని రాయడంతో శారదమ్మ బెంబేలు పడిపోయింది.

"ఏం యిబ్బందులు పడుతుందో ఏమో!ఎట్లా సర్దేది" హైరానతో మరింత బాధపడింది.

చిట్టచివరి నిర్ణయంగా ఇల్లు అమ్మకానికి పెట్టింది.

ఊళ్ళో షావుకారుతో ఆ యింటి మీద అదివరకే వున్న అప్పు మినహాయింపుతో 15 వేలకు పరిష్కారం చేసుకొంది.

శ్రీధర్ సహాయంతో నిశ్చింతగానే పనులన్నీ పూర్తిచేసింది.

ప్రసూన అడ్రస్సుకు ఆ డబ్బు పంపాడు శ్రీధర్.

ముసలితనంలో తల్లిని నిరాదరణగ్గా వదిలెయ్యడమే కాక నిరాధారము చేసినందుకు ప్రసూన మీద కోపం కూడా కలిగింది శ్రీధర్‌కు.

తల్లి పిల్లలను ప్రేమిస్తుంది. వాళ్ళ కోసమే బ్రతుకుతుంది. కాని పిల్లలు

వారికి సమస్య కాకూడదు. పెద్ద వయస్సులో అండగా నిలబడి చేయూత నివ్వాలి.

క్రమంగా ప్రసూన ఉత్తరాల రాక ఆగిపోయింది.

శ్రీధర్ ఆ యింట్లోనే వున్న రూమ్‌లోనే అద్దె యిస్తూ వున్నాడు. శారదమ్మకు తనతో పాటు ఆ యింట్లోనే స్థాన మిచ్చాడు.

క్రమంగా శారదమ్మ పరిస్థితి దిగజారింది. పెళ్ళి అయి మూడు సంవత్సరాలైనా ఇంటి ఛాయలకి రాని కూతురు కోసం పరితపిస్తూ అనారోగ్యాన్ని పెంచుకొంది.

"ఏం ఋణమో! బాబు! నీ లాంటి యోగ్యుడు నా యింట వుండడము" ఎన్నో సార్లు శ్రీధర్‌తో తన మనస్సులోని మాట బయటకు చెప్పుకొంది. తల్లిలా ఆదరిస్తూ చివరిదశలో అండగా నిలిచిన శ్రీధర్‌కు ఆమె కృతజ్ఞతలు ఎట్లా చెప్పుకోవాలో తెలియక మథనపడేది.

"ఈ చేత్తో పట్టెడన్నం పెట్టారు. అభిమానంతో ఆదరించారు అది చాలు నాకు" వినయంగానే చెప్పాడు శ్రీధర్.

చివరగా శ్రీధర్ చేతుల్లోనే శారదమ్మ చివర శ్వాస వదిలింది. రాని కూతురు కోసం ఎదురు చూస్తూనే ప్రాణం విడిచింది.

ప్రసూన ఎడ్రస్సు తెలియక ఎక్కడకు కబురు చెప్పాలో తెలియలేదు శ్రీధర్‌కు

అంత్యక్రియలు శ్రీధర్ యధావిధిగా చేశాడు. ఏ జన్మల ఋణాను బంధమో ఈ విధంగా తీర్చుకున్నాడు శ్రీధర్. తల్లినెరుగని తనకు తల్లిలా లాలించి అభిమానించిన అమ్మలాంటి అమ్మను పోగొట్టు కున్నందుకు ఎంతో బాధ పడ్డాడు శ్రీధర్.

ప్రసూన దగ్గర నుండి ఏ సమాచారం లేదు. పూర్వపు అడ్రస్సుకు ఉత్తరం వ్రాస్తే అది తిరిగొచ్చింది.

ఉద్యోగ ధర్మంలో ఒడదుడుకులతో శ్రీధర్‌కు పని మరింత కష్టమైంది.

ఊరు చిన్నదైనా రాజకీయాలు హెచ్చు. పూర్వం పల్లెలు ప్రశాంతతకు చిహ్నాలు అనేవారు

కాని నేటి సామాజికపు వ్యవస్థ దానికి పూర్తి విరుద్ధం

ఇద్దరి పెద్దల మధ్య సయోధ్య కుదర్చడం ఎవరితరమూ కాదు.

పార్టీ పద్ధతుల్లో కాకపోయినా వారి వ్యక్తిత్వ విలువల్లో ఏ మాత్రం తగ్గినా ఎవ్వరికి వారు పూరుకోరు.. అవతల వాళ్ళ పతనానికి వెనుకాడరు.

ప్రెసిడెంటు, కరణంగారి రాజకీయాల్లో ఊళ్లో జనం రెండు వర్గాలుగా చీలారు ఎవ్వరిమటుకు వాళ్ళు అవతల పార్టీని నీచలా కనిపెడుతూ అవసరం అయిన వాళ్ళకు విషయాలు చేరవేస్తూ న్నారు ఎలక్షన్ల హడావిడిలో మరీ రాజుకుంటున్నాయి.

తటస్థంగావున్నా వుండనివ్వక పార్టీల జోరులో చిన్న ఉద్యోగుల్ని సైతం ఇరికించడంతో గొడవలు మరీ పెరుగుతున్నాయి

"ఏమయ్యా! నువు వూళ్లో సరిగ్గా వుద్యోగం చేసుకోవాలంటే నాక్కాస్తంత



తలవొగ్గి వుండాలి. లేకపోతే మిగిలిన కథ ఎట్లా వుంటుందో ఆలోచించుకో. అవతలివాడు మనకంటె తక్కువె, వాడిని కాస్త వెనకేసు కొచ్చావా నీపని సరి'' అంటూ ప్రెసిడెంటు బెదిరింపులు ఒకప్రక్క. అవతలినుండి అదే బెదిరింపులతో శ్రీధర్ పని ఇరకాటంలో పడింది.

ఇక్కడ తన పంచయాలు పూర్తిగా సమసిపోయినట్లే ఆ తెరవెనుక జ్ఞాపకాలు చురకల్లా కాలుస్తున్నాయి. చివరకు ఒక నిర్ణయానికి వచ్చాడు శ్రీధర్.

ఉద్యోగానికి రాజీనామా చేశాడు.

విశాలమైన ప్రపంచంలోనికి ఉపాధి వెతుక్కుంటూ బయల్దేరడానికి సిద్ధపడ్డాడు.

"మీరు చెప్పిన కథకు నా సమస్యకు పొంతన ఏమిటి?'' కథ సాగిపోతుండగా మధ్యలో ప్రశ్నించాడు అనంత్.

అతనికి వినాలనే వుంది. ఆసక్తి దాయకంగా సాగే కథను ప్రశ్నతో ఆపాడు.

నీ ఆతృత నాకర్థమైంది. సూటిగా చెప్పక ఇంతకథ చెప్పి నీకు విసుగును

జీవన హేల

కలుగ చేస్తున్నానా? కాని కథలు ఎక్కడా వుండవు. జీవితంలోనే మనకు తారస పడుతూంటాయి. వెనక్కి తిరిగి చూస్తే కనబడే జీవితాలలో ఒక్కొక్క అంశాన్ని ఒక్కొక్క కథగా రూపొందించవచ్చు. నన్ను కాస్త చెప్పనిస్తే నీ సమస్య నీకర్థం అవుతుంది,'' ఉపోద్ఘాతంగా చెప్పాడు రావు.

శకుంతల ఎంతో శ్రద్ధగా వింటోంది.

అలసిన తండ్రికి టీ కలుపుకుని వచ్చింది. మధ్యలో టీపాయి మీద ట్రే వుంచింది. అందరూ తలో కప్పు టీ తీసుకున్నారు. ఉరుములు మెరుపులతో వాన ప్రారంభమైనట్లు వుంది. బయట నుండి సన్నని జల్లు కిటికీలో నుండి లోపలకు వచ్చి గదిని తడుపుతూంది.

అనంత్ లేచి కిటికీ కర్టెన్లు లాగి రెక్కలు వేసి వచ్చాడు.

"ఊ! తరువాత,'' మధ్యలో ఆగిపోయిన కథను త్వరగా వినాలని ఆదుర్దాతో శకుంతల అడిగింది.

కళ్ళు మూసుకుని చెప్పడం ప్రారంభించాడు రావు.

తెలిసిన వాళ్ల దగ్గర రికమండేషన్ కాగితం తీసుకొని హైదరాబాద్ బయలుదేరాడు శ్రీధర్.

అక్కడొక కంపెనీలో ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకొన్నాడు.

తను పట్టుకెళ్ళిన ఉత్తరానికి సమాధానంగా ఆ కంపెనీ వాళ్ళు ఆ వుద్యోగం శ్రీధర్‌కిచ్చారు.

మళ్ళీ నిలకడ ఏర్పడింది. భుక్తికి లోటులేని పరిస్థితి– ఆ కంపెనీ బ్రాంచి ఆఫీసులో పనికి పురమాయించారు.


ఎక్కువ ప్రయత్నం లేకుండానే ఇల్లు దొరికింది. ఒక్కగది. అయినా అద్దె ఎక్కువ.

క్రొత్త ఉద్యోగంలో దానికుండే సాధక బాధకాలు దానికున్నాయి. క్రమంగా క్రొత్త వాతావరణానికి అలవాటు పడుతున్నాడు శ్రీధర్.

(యింకావుంది)

సాహితీ పజిల్

గెల్చుకోండి రు. 200



-కూర్పు: వంగల వి. కృష్ణారావు

గళ్ళనుడి కట్టు 30

ఆధారాలు

నిలువు

1. వీడిపేరుతో రామాయణంలో అరణ్యం
3. శంతనుడి మామ
4. దరువును కొద్దిగా మార్చండి కొయ్య వస్తుంది
8. చెంచులక్ష్మి బంధువులు
9. రావణుడు చేసిన అనాధ చుప్పనాతి
0. అలిబలిలో స్త్రీ
1. తిధి నియమం లేకుండా వస్తారు
4. దనుజులకు శత్రువు విష్ణువు
5. మందర పర్వతం మోసింది
7. మేఘాలు చూస్తే చాలు నృత్యం చేస్తుంది

అడ్డం

2. దారమునకు ఒక అక్షరం ముడివేస్తే వంది
5. పాషండుడు కాదు నపుంసకుడు
6. బరువుకు దీర్ఘం ఇస్తే పుట్టి
7. మరీ అంతవరాకైతే ఎలా ఆలోచించండి
12. 9 నిలువులోనే ఉన్నది
13. భల్లూకరాజు కూతురు కృష్ణుని భార్య
16. ఆజానుబాహువులవాడు రాముడు
18. కర్మము కాదు కవచము
19. సుమతికి వ్యతిరేక పార్టీ
20. సముద్రం వారిది, పొరపాటుదిద్దండి

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్లు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి. ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు. **200/-**లు బహుమతి లభిస్తుంది-ఒకరి కన్నా ఎక్కువ మంది కరెక్టు అన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే.

-ఎడిటర్

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..

....పిన్ కోడ్........

ఆంధ్రప్రభ 20-10-'90

ఈవారంలో మీ యోగం

12-10-1990 శుక్రవారం మొదలు
18-10-1990 గురువారం వరకు

మేషానికి-లాభం, వృషభానికి- సభా మర్యాద, మిధునానికి- వస్తు సేకరణ, కర్కాటకానికి-ధనవసతి, సింహానికి- అధిక వ్యయం, కన్యకి-రావలసిన డబ్బు రాక, తులకి-బంధు తాకిడి, వృశ్చికానికి-అంతా యోగమే, ధనుస్సుకి- కానివర్గం, మకరానికి-శని విరగడ, కుంభానికి-సకల సౌకర్యాలు, మీనానికి-కొత్త మిత్రులు.

మేషం :ఇది యోగప్రదమైన వారం. ఆకాశాన 'గ్రహ' గమనాన అనేక మార్పులున్నాయి. చతుర్థరాశి యందు 'ఉచ్చ గురుని' స్థితి బహులాభ ప్రదం, సుఖదాయకం, శుభవ్యయ సూచితం. ఎంతో కాలంగా ఆశించు శుభకార్యాలోచనలు నెరవేరు అవకాశమున్నది. స్త్రీలకు : నిర్మాణ కార్యాచరణ మందలి శ్రద్ధాసక్తులు లాభప్రదం.

వృషభం : దూరప్రాంతాలకు వ్యాపార నిమిత్తమో, వ్యవహారం సానుకూలం చేసికోదలచియో, వెళ్ళవలసిన అగత్యం ఉంటుంది. సాధ్యమైనంతలో ఆపటం శ్రేయస్సు. తప్పనిసరి అయితే సాగించుటే మేలు. సభా మర్యాద యున్నది. ప్రభుత్వ సంబంధంగా రావలసిన ఫైకం గాని 'ఆర్డరు' గాని అంది రానున్నది. క్రమాభివృద్ధికి దోహదం చేసే వారం. స్త్రీలకు: ఉద్యోగవృద్ధి, లాభప్రదం.

మిధునం : వారమంతా మేలే. 'శని' వారం ఏదో మేలు చేకూరనున్నది. వస్తువాహన సేకరణ కొందరకు అనుకూలం. రాజకీయంగా మేలైన వారం. భారీ వ్యాపారం, పత్రికా వ్యాపారం లాభదాయకం. పంపిణీదారులకు, నిర్మాతలకు, క్రొత్త వ్యాపారం సాగించే వారికి యోగప్రదం. స్త్రీలకు : అభిమానించే వారున్నారు.

కర్కాటకం :'యోగప్రదం' అయిన వారంగా పరిగణన. ధనవసతి యున్నది. వాహనానుకూలత యున్నది. ఆట పాటల్లో ప్రావీణ్యత గలవారికి అనుకూలం. చలన చిత్రరంగాన మీకు సంబంధించినంత వరకు అభివృద్ధి కరమైన మార్పు రానున్నది. సభా మర్యాద యున్నది. స్త్రీలకు : శుభదాయకం, యత్న కార్యానుకూలం.

సింహం : అధికంగా ఖర్చు చేయవలసిన పరిస్థితులు రావచ్చు. గురు, కేతు' గ్రహాల వ్యయ స్థితి మిమ్ము బాగా పట్టి చూస్తుంది. అధిక వ్యయానికి బాగా తట్టుకో లేక యిబ్బంది పడుతారు. నూతన వ్యక్తుల సమాగమం, లాభ దాయకం, కృషి లోపం లేకుంటే అన్ని విధాలా, అన్నిరంగాలందు సదవకాశాలు. స్త్రీలకు : శుభప్రదం.

కన్య : వారమంతా మేలే. చాల కాలంగా తటపటాయించే 'డబ్బు' సకాలానికి అందటం గమనింపగలరు. కొందరకు నూతన వ్యాపారమో, వ్యవసాయ రంగాన శ్రమించుటకో నిశ్చయించుకొంటారు. పంపిణీదారులకు, పాత్రికేయులకు అనుకూలం. స్త్రీలకు : యోగప్రదం. వాహన సేకరణకు ఆస్కారం.

తుల : దూర ప్రాంతాల నుండి 'శుక్రవారమే' మీ సహాయం అర్థించుచు, బంధువులు రానున్నారు. ఒకవేళ పరిచితులయినా రావచ్చు. తృతీయ రాశి 'శని' మేలు చేయనున్నాడు. సభా రంగానుకూలత గలదు. విద్యావేత్తల సహాయమున్నది. గమనించండి. స్త్రీలకు : అధిక లాభ దాయకం, శ్రమకరమైనా మేలున్నది.

వృశ్చికం : వారమంతా 'యోగదాయకమే' ప్రజారంగాన అభివృద్ధి చేకూరుట నిశ్చయం. 'గురునిశ్చతి' గమనింపదగిన అంశం, ధనాదాయమున్నది. స్థితి యందు పెంపు, అప్రయత్న ధనవృద్ధి, 'లాటరీ' యందు 'యోగం' కొందరకు చెప్పదగిన అంశం. స్త్రీలకు : శుభ సమయం. అభివృద్ధికరమైన మార్పు రావచ్చు.

ధనుస్సు : దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అగత్యమున్నది. అయినా, సాధ్యమైనంతలో ఆపి వేయటం శ్రేయస్కరం. కానివర్గమున్నది. 'మూలా' నక్షత్ర జాతకులు వారమంతా జాగ్రత్తగా ఉండాలి. అతిగా వాహనంతో తిరగటం మానాలి. 'రోడ్డు' ప్రమాదం సూచిత దినం. ఆదాయ లోపం రాకుండా చూచుకోండి. స్త్రీలకు : ఉద్యోగరీత్యా శ్రద్ధ అవసరం.

మకరం : 'శని' వక్రం నివృత్తి అయింది. ఇక వారమంతా యోగ ప్రదమని, సదవకాశాలున్నాయని, పంపిణీదారులకు భారీ వ్యాపారం చేసే వారికి, పాత్రికేయులకు, ఛాయాగ్రాహకులకు, రాజకీయరంగాన శ్రమించు వారికి అనుకూలత గలదని గ్రహించాలి. స్త్రీలకు : ధనలబ్ధి, గౌరవం, బంధు మిత్ర సమాగమం.

కుంభం :ఆదాయ లోపం లేదు. 'శని' అనుకూలుడు. అతడు నీలాంజన సమాభానుడు, యమాగ్రజుడు, సకల సౌకర్యాలు, లాభం, అనుకూలత, ఆదాయవృద్ధి. సభా మర్యాద, ప్రజా రంగాన వృద్ధి, సత్కార్యాచరణ యిత్యాది అనేక శుభులు సమకూరగల వారం. స్త్రీలకు : వస్తువాహన సేకరణ, నూతన మిత్ర సమాగమనం, అతిథి అభ్యాగతుల ఆదరణ.

మీనం :ఏమన్నా, వారమంతా శ్రేయోదాయకం, యోగప్రదమైన వారం. నూతన మిత్ర సమాగమం. వ్యవహార రీత్యా అనుకూలం. సుప్రసిద్ధుల సహాయం, రాజకీయంగా మేలు, కొందరు చిత్ర నిర్మాణానికి ఉద్యుక్తులు కాగల అవకాశాలున్నాయి. స్త్రీలకు: రచయితలకు, చిత్రరంగాను కూలురకు, ఆట పాటల్లో ప్రావీణ్యత గల వారికి అనుకూలం.

-విద్వాన్‌కోటసత్యరంగయ్యశాస్త్రి

అవీ-ఇవీ-అన్నీ



చిలుమూరు శ్రీ రామా రూరల్ కాలేజిలో యిటీవల జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా ఉపసభాపతి శ్రీ ఆలపాటి ధర్మారావు ఆదర్శ చిత్ర కళోపాధ్యాయుడు శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మను సన్మానిస్తున్న చిత్రం. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.యం. మధుసూదనరావు కూడా చిత్రంలో వున్నారు.



ఇటీవల రాజమండ్రి శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఏర్పాటైన ఒక కార్యక్రమంలో డాక్టర్ సి. నారాయణరెడ్డిని బంగారుపత్రంతో చేసిన మెమెంటోతో సన్మానిస్తున్న కళాప్రపూర్ణ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, సన్మాన సంఘం కార్యదర్శి శ్రీ సాధనాల వేంకటస్వామినాయుడు కూడా చిత్రంలో వున్నారు.

పుట్టపర్తి, ఉషశ్రీలమృతికి "షార్ వాణి" సంతాపం

ప్రముఖ సాహితీస్రష్ట పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, ఆకాశవాణి వ్యాసుడు శ్రీ ఉషశ్రీ, కధారచయిత శ్రీ బీనాదేవిల మృతిపట్ల శ్రీహరికోట "షార్ వాణి" తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వెలిబుచ్చింది.

శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనా కేంద్రంలోని సాహితీప్రియులతో ఏర్పాటయినదే ఈ షార్ వాణి.

సర్వశ్రీ పి. సోమరాజు, జగన్ మిత్ర, ఇ.టి. రామారావు, రామలింగేశ్వరరావు, పి.ఎస్.ఎన్.మూర్తి, సాయి సూర్యనారాయణ, బి. వెంకటేశ్వర్, సి.వి.ఎన్. మహేశ్వర్, సుధారాంబాబు, శ్రీమతి ప్రసూన, శ్రీమతి కృష్ణవేణి తదితరులు పై ప్రముఖులకు ఘనంగా నివాళులర్పించారు.

పద్మశ్రీ పుట్టపర్తివారి జీవితం యువరచయితలకు ఆదర్శప్రాయమైనదనీ, శ్రీ బీనాదేవిని స్ఫూర్తిగా తీసుకొని, జాతికి మేలుచేసే రచనలు సాగించాలని సంతాపసభలో పిలుపునిచ్చారు.

శంకర్ అవార్డు

అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కార్టూనిస్ట్ కీ.శే. శంకర్ పిళ్లే సంస్మరణార్థం శంకర్ అవార్డును ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రాక్విల్ అకాడెమీ రాజమండ్రిశాఖ కన్వీనర్ శ్రీ శేఖర్ తెలియ జేస్తున్నారు. వీటితో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు కూడా ఇవ్వబడతాయని, కార్టూన్లను ఇండియన్ ఇంక్‌తో డ్రాయింగ్ పేపర్‌పై 14 X 22 సెం. మీ. సైజులో 5కి మించకుండా సామాజిక రాజకీయ అంశాలపై చిత్రీకరించాల్సి వుంటుందని అంటున్నారు. కార్టూన్లను నవంబర్ 15వ తేదీ లోపు శ్రీ శేఖర్, కన్వీనర్, ఆం.ప్ర. క్రాక్విల్ అకాడెమీ, శ్రీ రాంనగర్, రాజమండ్రి-5 అనే చిరునామాకి పంపాలి అంటున్నారు.

తెలియజేస్తున్నారు...

మానవత్వం మూర్తీభవించే మంచి తెలుగు కథలను వెలుగులోకి తీసుకరావడానికి గాను మదరాసులో 9-9-90న 'కథావేదిక' ఏర్పడింది. ఈ సంస్థను శ్రీ కాశీపట్నం రామారావు ప్రారంభించారు. శ్రీ విరించి, ఎన్. ఆర్. చందూర్, శ్రీమతి సరోజినీ ప్రేమ్‌చంద్, పి. ఎస్. గోపాలకృష్ణ, ఉష- ద్రష్ట సాయిలు గల సారధ్య సంఘానికి వుప్పల నరసింహం కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

దీపావళి శుభాకాంక్షలతో!



Imageads 3090 Tel